PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 281 | విజయవాడ, గురువారం 16 మే 2024 | 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 16 May 2024 | Rs

ప్లే-ఆఫ్‌కు చేరాలంటే గెలవాల్సిందే..

- నేడు గుజరాత్‌తో సన్‌రైజర్స్ కీలకపోరు

8

తమ ఓట్లు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్న రాజవొమ్మంగి మండలం కిర్రాబు గ్రామస్తులు

ఆదివాసీలకు దక్కని ఓటుహక్కు

- 40 శాతం గ్రామాలకు అందని ఓటరు స్లిప్పులు
- దూర ప్రాంతాలకు ఓట్లు బదిలీ
- పలుచోట్ల ఇవిఎంల మొరాయింపు

2

ఎన్నికల అనంతరం హింసపై
ఇసి ఆగ్రహం

నేడు ఢిల్లీకి రావాలని సిఎస్, డిజిపిలకు ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలోసార్వత్రిక ఎన్నికలు ముగిసిన అనంతరం పలుచోట్లు హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం పట్ల కేంద్ర ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. పెద్దయెత్తున హింస చోటుచేసుకోవడం పైనా, హింసాత్మక ఘటనలు పల్నాడు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో జరిగే అవకాశం ఉందని ముందస్తు సమాచారం ఉన్నా ఎందుకు నివారించలేకపోయారంటూ సిఎస్, డిజిపిని ఇసి ప్రశ్నించినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి సమగ్ర నివేదికతో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలో తమ ముందు హాజరుకావాలని సిఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి హరీష్‌కుమార్ గుప్తాను ఇసి ఆదేశించింది. ఎన్నికల సందర్భంగా పాలనా వ్యవస్థ, పోలీస్ వ్యవస్థల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా, దీపక్ మిశ్రా కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక ఇచ్చినట్లు సమాచారం.కొత్త డిజిపి హరీష్‌కుమార్ గుప్తా కేవలం సమీక్షలకే పరిమితమయ్యారని, సిఎస్ జవహర్‌రెడ్డి జిల్లాల కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయడంలో విఫలమయ్యారని పరిశీలకులు ఇసికి నివేదించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సచివాలయంలో బుధవారం సాయంత్రం సిఎస్‌తో డిజిపి, ఎడిజి కుమార్ విశ్వజిత్ భేటీ అయ్యారు. ఇసికి గురువారం వివరణ ఇచ్చేందుకు అత్యవసర భేటీ అయ్యారు. హింసాత్మక ఘటనలు జరిగేందుకు బాధ్యులెవరు? తీసుకున్న నివారణ చర్యలేమిటి? అనే విషయాలపై చర్చించినట్లు సమాచారం.

ఆ పోలీసులపై త్వరలో చర్యలు : సిఇఓ

పోలింగ్ అనంతర ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో కొందరు పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించినట్టు గుర్తించామని సిఇఓ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. బుధవారం సచివాలయంలో విలేకరులతో మాట్లాడిన పోలింగ్

అనంతర హింసపై విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబులు ఇచ్చారు. అక్కడక్కడ కొందరు పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా వ్యవహరించిన వారిని ఇప్పటికే గుర్తించామని ఒక ప్రశ్నకు ఆయన జవాబుగా చెప్పారు. వీరిని ఉపేక్షించేదిలేదని, త్వరలోనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారినికూడా గుర్తించే పనిలో ఉన్నట్లు చెప్పారు. తాడిపత్రి,మాచర్ల, చంద్రగిరి, నరసరావుపేటలో ఘటనలకు కారణమైన వారినందరినీ ఇప్పటికే గుర్తించినట్లు చెప్పారు. చంద్రగిరి ఘటనకు సంబంధించి ఇప్పటికే 30మందిని అరెస్ట్ చేశామని, మిగిలిన వారిని మరో 24 గంటల్లోగా అరెస్ట్ చేస్తామని చెప్పారు. ఘర్షణలు జరిగిన ప్రాంతాల్లో సీనియర్ అధికారులకు అదపు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. ఈ ప్రాంతాల్లో అదనపు సాయుధ బలగాలతో పాటు 144 సెక్షన్ విధించడం, స్థానికంగా రాక పోకలపై ఆంక్షలు కొనసాగుతున్నాయన్నారు. హింసాత్మక ఘటనలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదన్నారు. హింసాత్మక ఘటలనకు కారణమైన అభ్యర్థులను గృహ నిర్బంధం చేశామని, వీరిపై కేసులు పెడతామని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిఇఓ తెలిపారు.

ప్రబీర్ అరెస్టు చెల్లదు

తక్షణమే విడుదల జేయండి • సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు

- రాత్రి 9.30 గంటలకు జైలు నుంచి బయటకు వచ్చిన న్యూస్ క్లిక్ ఎడిటర్

ప్రజాశక్తి- న్యూఢిల్లీ బ్యూరో

న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, జర్నలిస్టు, రచయిత ప్రబీర్ పుర్కాయస్థ అరెస్టు చెల్లదని, ఆయనను బెయిలుపై తక్షణమే విడుదలజేయాలని సుప్రీం కోర్టు బుధవారం చారిత్రాత్మక తీర్పునిచ్చింది.కోర్టు తీర్పు నేపథ్యంలో బుధవారం రాత్రి 9.30 గంటలకు ప్రబీర్ పుర్కాయస్త జైలు నుంచి విడుదలయ్యారు.

ప్రశ్నించేవారిపై దేశ ద్రోహ నేరం వంటి తప్పుడు కేసులు బనాయించి స్వతంత్ర మీడియా పీకనులిమేస్తున్న నిరంకుశ మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి తీర్పు ఇది. 2023 ఆగస్టులో 'న్యూయార్క్ టైమ్స్' ప్రచురించిన ఓ కట్టు కథ ఆధారంగా అదే సంవత్సరం అక్టోబరు3న ఢిల్లీ పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. భారత దేశాన్ని దెబ్బ తీసేందుకు విదేశీ శక్తులతో కుమ్మక్కయ్యారని ప్రబీర్‌పైన, న్యూస్‌క్లిక్‌పైన వారు అభియోగాలు మోపారు.

న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడి అరెస్టు విషయంలో

ఢిల్లీ పోలీసులు కనీస ప్రాథమిక నియమాలు కూడా పాటించకుండా ఎందుకంత తొందరపాటుతో వ్యవహరించారని జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. ఇది సహజ న్యాయసూత్రాలను, కోర్టు మునుపటి ఆదేశాలను పూర్తిగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. 2023 అక్టోబరు4వ తేదీ సాయంత్రం 6 గంటలకు ప్రబీర్‌పై రిమాండ్ ఆర్డర్ జారీ చేసిన కొన్ని గంటల తరువాత ప్రబీర్ లాయర్‌కు రిమాండ్ దరఖాస్తు ప్రతిని ఇచ్చారని కోర్టు పేర్కొంది. అక్టోబరు3న వందలాది మంది అధికారులు న్యూఢిల్లీలోని దాదాపు 100 ప్రదేశాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించారు. అసాధారణమైన రీతిలో మూకుమ్మడి దాడులు నిర్వహించి, డజన్ల కొద్దీ వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పెద్ద సంఖ్యలో ఎలక్ట్రానిక్ పరికరాలను ఇతర వస్తువులను తీసుకెళ్లారు. న్యూస్‌క్లిక్‌లో ప్రస్తుతం, గతంలో పనిచేసిన ఉద్యోగులను గంటల తరబడి విచారించారు.

ప్రబీర్ అరెస్టు చట్ట విరుద్ధమని తీర్పు ఇచ్చిన కోర్టు ఆయనను బెయిలుపై విడుదల చేయాలని ఆదేశించింది. " మేము ఆయనను ష్యూరిటీ లేకుండా విడుదల చేయవచ్చు. కానీ, చార్జిషీట్ దాఖలైనందున ష్యూరిటీ , బెయిలు బాండ్‌తో విడుదల జేస్తున్నాం అని కోర్టు పేర్కొంది. ఈ కేసులో విచారణను ఏప్రిల్30తో ముగించిన సుప్రీం కోర్టు తన తీర్పును రిజర్వులో ఉంచి బుధవారం ప్రకటించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ట్రయల్ కోర్టు కొన్ని షరతులతో బెయిలు మంజూరు చేసింది. అనేక మిగతా 7లో

చాలా సంతోషంగా ఉంది

"నా అరెస్టును నిరసిస్తూ దేశవ్యాప్తంగా ప్రగతిశీల శక్తులు, జర్నలిస్టులు, ప్రజా సంఘాల నుంచి వ్యక్తమైన సంఘీభావం నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం చేశాను. ఇక ముందు కూడా నా పోరాటం కొనసాగుతుంది."

\- ప్రబీర్ అన్న మాటలివి

ఎగిసిన భారత వాణిజ్య లోటు

ఏప్రిల్‌లో 19.1 బిలియన్ డాలర్లుగా నమోదు

దిగుమతుల్లో 10% పెరుగుదల

బంగారం భారీగా రాక

ఎగుమతులు డీలా..

3

బెట్టింగ్‌ల బరితెగింపు

ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పందేలు

విలువ రూ.20 వేల కోట్లకుపైమాటే..

రంగంలోకి మాఫియా, బ్రోకర్లు, బుకీలు

సైకలాజికల్ గేమ్

2

జూన్ 2 తర్వాత ఎపికి కేటాయించిన భవనాలు స్వాధీనం

- ఉన్నత స్థాయి సమీక్షలో తెలంగాణ సిఎం రేవంత్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఇప్పటి వరకు ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ జూన్ 2 తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజధానిగా మారనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన భవనాలను అధీనంలోకి తీసుకోవాలని అధికారులను తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ నెల 18న జరగనున్న రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పునర్విభజనకు సంబంధించి తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల మధ్య అపరిష్కృత ంగా ఉన్న సమస్యలపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని ఉన్నత స్థాయి సమీక్షలో సిఎం అన్నారు. పునర్విభజన చట్టం ప్రకారం పెండింగ్‌లో ఉన్న అంశాలు, ఇప్పటివరకు రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రా యంతో పంపిణీ చేసుకున్న వివరాలపై సమగ్రమైన నివేదిక తయారు చేయాలని, జూన్ రెండు నాటికి రాష్ట్రం ఏర్పడి పదేళ్ల పూర్తవుతున్న నేపథ్యంలో ఉద్యోగుల కేటాయింపు మొదలుకుని ఆస్తులు, అప్పుల పంపిణీ వరకు పెండింగ్ అంశాలపై నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.

అదే ఉద్రిక్తత

144 సెక్షన్ అమలుతో మాచర్లలో దుకాణాలు మూసివేయడంతో వెలబోతున్న వీధులు

- నివురుగప్పిన నిప్పులా పలు ప్రాంతాలు
- పల్నాడులో ఆగని దాడులు
- భూమా అఖిల ప్రియ సెక్యూరిటీ గార్డుపై హత్యాయత్నం
- పలుచోట్ల అభ్యర్థుల గృహనిర్బంధం

ప్రజాశక్తి- యంత్రాంగం

పోలింగ్ ప్రక్రియ ముగిసి రోజులు గడుస్తున్నా అనేక ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. బుధవారం నాడు కూడా దాడులు అగలేదు. ఘర్షణలు కొత్త ప్రాంతాలకు వ్యాపిస్తున్నాయి. దీంతో అభ్యర్థులను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. ఘర్షణలు జరుగుతున్న అన్ని ప్రాంతాల్లోనూ 144వ సెక్షన్ విధించి, కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. అయినా, అనేక ప్రాంతాలు నివురు గప్పిన నిప్పులా ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన ప్రజానీకంలో వ్యక్తమవుతోంది. ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థి భూమా అఖిల ప్రియ సెక్యూరిటీ గార్డుపై హత్యాయత్నం జరిగింది. మంగళవారం రాత్రి పొద్దుపోయిన తరువాత స్నేహితులతో కలిసి ఇంటిముందు ఉన్న అఖిలప్రియ బాడిగార్డుపై కారులో వచ్చిన కొందరు దుండగలు దాడికి పాల్పడ్డారు. కారుతో వేగంగా వచ్చి ఆయన్ను ఢీ కొన్నారు. కింద పడిపోయిన నిఖిల్‌ను రాడ్లతో కొట్టారు. ఆయన తప్పించుకుని అఖిలప్రియ ఇంట్లోకి వెళ్లిపోయాడు. అక్కడున్నవారు గట్టిగా కేకలు వేయడంతో దుండగులు కారులో పరారయ్యారు. ఈ దాడిలో తలకు తీవ్ర గాయాలైన నిఖిల్ నంద్యాల ప్రభుత్వాస్పత్రిలో చికిత్స మిగతా 7లో

రాష్ట్రంలో 81.86 శాతం పోలింగ్

- ఇప్పటివరకు ఇదే అత్యధికం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 81.86 శాతం పోలింగ్ జరిగినట్లు సిఇఓ ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. బుధవారం సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు జరిగిన నాలుగు దశల పోలింగ్ ప్రక్రియలో ఇదే అత్యధికమని తెలిపారు.

ఇవిఎంల ద్వారా 80.66శాతం ఓట్లు నమోదు కాగా, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్, 85 ఏళ్లుదాటిన వృద్ధులు, వికలాంగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 1.2శాతం పోలింగ్ నమోదైందన్నారు. రాష్ట్రంలో మొత్తం 4,13,33,702 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో 3,33,40,560 మంది ఓటర్లు పార్లమెంటరీ ఎన్నికల్లోనూ 3,33,40,333మంది అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమ ఓటుహక్కును వినియోగించుకు న్నారని తెలిపారు. ఇవిఎంల ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న వారిలో పురుషులు 1,64,30,359మంది, మహిళలు 1,69,08,684 మంది, ఇతరులు 1517 మంది ఉన్నట్లు చెప్పారు. పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఒంగోలులో అత్యధికంగా 87.06శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా విశాఖపట్నంలో 71.11 శాతం పోలింగ్ నమోదయ్యాయన్నారు. శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించి అత్యధికంగా దర్శి నియోజకవర్గంలో 90.01శాతం పోలింగ్ నమోదు కాగా, తిరుపతిలో అత్యల్పంగా 63.32 శాతం పోలింగ్ నమోదైనట్లు సిఇఓ తెలిపారు. గత ఎన్నికల్లో తిరుపతిలో 65.90 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈ దఫా 63.32శాతానికి తగ్గడానికి ఆ నియోజకవర్గంలో బోగస్ ఓట్లను నియంత్రించడమే ప్రధాన కారణమని తెలిపారు. విశాఖలో గత ఎనికల్లో 67శాతం పోలింగ్ నమోదు కాగా, ఈ సారి ప్రత్యేకించి విశాఖ పట్టణ ప్రాంతంలో 71.11శాతం పోలింగ్ నమోదవ్వడం మంచి పరిణామమని సిఇఓ పేర్కొన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడెంచెల భద్రత ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 715 పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేశామన్నారు.

పెరిగిన పోస్టల్ బ్యాలెట్స్

2019 ఎన్నికల్లో 2.62లక్షల పోస్టల్ బ్యాలెట్స్‌ను ఉద్యోగులు వినియోగించుకోగా, ఈ సారి 4.97లక్షల పోస్టల్ బ్యాలెట్స్‌ను వినియోగించుకున్నారని సిఇఓ తెలిపారు. గత ఎన్నికల్లో 56 వేల పోస్టల్ బ్యాలెట్లను తిరస్కరించడం జరిగిందని, ఈ దఫా ఉద్యోగులు ఎంతో జాగ్రత్తగా ఓటు వేయడంతో అటువంటి పరిస్థితి తలెత్తలేదన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు 4.44లక్షల పోస్టల్ బ్యాలెట్స్‌ను , 85ఏళ్లకు పైబడిన వారిలో వృద్ధులు 13,700మంది, వికలాంగులు 12,700మంది, అత్యవసర సర్వీస్ ఓటర్లు 27,100 మంది పోస్టల్ బ్యాలెట్స్‌ను వినియోగించుకున్నారని సిఇఓ వెల్లడించారు. గత ఎన్నికలతో పోలిస్తే 2.09 శాతం పోలింగ్ పెరిగిందన్నారు.

సిఎఎ అమల్లోకి వచ్చాక 300మందికి పైగా భారత పౌరసత్వం

- 25 వేలకు పైగా దరఖాస్తులు

న్యూఢిల్లీ :వివక్షాపూరిత పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)-2019పై అభ్యంతరాలను బేఖాతరు చేస్తూఎన్నికల ముందు దీనిని అమల్లోకి తీసుకొచ్చి,న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 300మందికి పైగా పౌరసత్వ ధ్రువీకరణ పత్రాలను అందజేసింది. వీరిలో 14మందికి ఢిల్లీలో కేంద్ర హోం కార్యదర్శి అజయ్ భల్లా బుధవారం స్వయంగా ఈ సర్టిఫికెట్లను అందచేశారు.

సార్వత్రిక ఎన్నికలకు ముందుగా మార్చి 11వ తేదీన పౌరసత్వ సవరణ నిబంధనలు-2024ను కేంద్ర హోం శాఖ నోటిఫై చేసింది. 2019 డిసెంబరులో పార్లమెంట్ ఈ చట్టాన్ని ఆమోదించిన నాలుగేళ్ల తర్వాత నిబంధనలను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ దేశాలకు చెందిన ఆరు ముస్లిమేతర కమ్యూనిటీలు -హిందూ, సిక్కు, బౌద్ధ, జైన,, పార్శీ, క్రైస్తవ మతాలకు చెందిన వారికి మాత్రమే పౌరసత్వం ఇస్తామని ఈ చట్టం చెబుతోంది. వీరు ఎలాంటి పత్రాలు లేకున్నా, డిసెంబరు 31, 2014కి ముందు భారత్‌కు వలస వచ్చి ఉంటే చాలు. సిఎఎ సెక్షన్ 6బి కింద పౌరసత్వంవీరికి లభిస్తుంది. పౌరసత్వానికి ఇంతకు ముందు ఉన్న 11 సంవత్సరాల గడువును 5 సంవత్సరాలకు

పౌరసత్వం పత్రాన్ని అందజేస్తున్న అజయ్ భల్లా

కుదించారు. పైన పేర్కొన్న దేశాల నుండి వచ్చిన ముస్లింలు ఎవరైనా ఉంటే వారికి పౌరసత్వం నిరాకరించబడుతుంది. ఇలా మతం ప్రాతిపదికన పౌరసత్వం ఇవ్వడాన్ని పౌరసత్వ చట్టం, 1955 ప్రకారం నిషిద్ధం. మోడీ ప్రభుత్వం ఈ చట్టానికి సవరణ పేరుతో తూట్లు పొడిచింది.

జన గణన కార్యకలాపాల డైరెక్టర్ నేతృత్వంలోని సాధికార కమిటీకి పౌరసత్వం మంజూరు చేసే తుది అధికారాన్ని అప్పగించారు. ఇప్పటివరకు ఈ పోర్టల్‌కు 25 వేలకు పైగా దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు.

చిలకలూరిపేటలో ఘోరం

- టిప్పర్‌ను ఢీకొట్టిన ప్రయివేట్ బస్సు
- అయిల్ ట్యాంకర్ పగిలి వ్యాపించిన మంటలు
- ఆరుగురు సజీవ దహనం
- గవర్నర్, సిఎం, సిపిఎం దిగ్భ్రాంతి

ప్రజాశక్తి- చిలకలూరిపేట (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. టిప్పర్ లారీని ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టడంతో అయిల్ ట్యాంకర్ పేలి వ్యాపించిన మంటలకు ఎనిమిదేళ్ల బాలిక సహా ఆరుగురు సజీవ దహనం అయ్యారు. వారిలో ఇద్దరు డ్రైవర్లు, నలుగురు ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికుల్లో ముగ్గురు ఒకే కుటుంబానికి చెందినవారు. బస్సు, టిప్పర్ దగ్ధమయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... బాపట్ల జిల్లా పర్చూరు మండలం ఉప్పుగుండూరు, గోనసపూడి, కడవకుదురు,

దగ్ధమైన బస్సు, టిప్పర్

చినగంజం, నీలాయపాలెం తదితర గ్రామాలకు చెందిన కొందరు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరిగిన పోలింగ్‌లో ఓటేయడానికి వీరంతా సొంతూళ్లకు వచ్చారు. వేర్వేరు గ్రామాల వారైనా వీరంతా బంధువులు కావడంతో తిరిగి హైదరాబాద్ వెళ్లేందుకు ఉప్పుగుండూరుకు చెందిన అరవింద ట్రావెల్స్ బస్సును అద్దెకు మాట్లాడుకున్నారు. పోలింగ్ తర్వాతి రోజైన మంగళవారం రాత్రి తొమ్మిది గంటలకు ఉప్పుగుండూరు నుండి హైదరాబాద్‌కు బయలుదేరింది. మార్గమధ్యలోని గ్రామాల్లో వారితో కలిసి మొత్తంగా 40 మంది బస్సు ఎక్కారు. అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో మిగతా 2లో

ఎన్నికల వల్ల నిలిపేసిన పథకాల సొమ్ము లబ్ధిదారుల ఖాతాలో జమచేయాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైతులకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ), విద్యాదీవెన, చేయూత, ఆసరా, ఇబిసి నేస్తం వంటి పథకాలకు నిధులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. దీనిపై బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ప్రకటన విడుదల చేశారు. గత ఫిబ్రవరి, మార్చి మాసాల్లోనే ముఖ్యమంత్రి రైతుల పెట్టుబడి రాయితీ, విద్యాదీవెన, ఆసరా వంటి పథకాలకు బటన్ నొక్కినా ఆయా పథకాల లబ్ధిదారులకు నగదు జమ కాలేదని తెలిపారు. అయితే మే 10, 11 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో నగదు మొత్తాన్ని వేసేందుకు సిద్ధపడిందని పేర్కొన్నారు. ఎన్నికల కారణంగా పోలింగు ముగిసేంత వరకు లబ్ధిదారుల ఖాతాల్లో ఎలాంటి నగదు బదిలీ చేయకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశించిందని వివరించారు. మే 13న పోలింగు ముగిసిన నేపథ్యంలో ఆయా పథకాల లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు.

విఆర్.పురం మండలం శ్రీరామగిరికి ఓటు వేసేందుకు గోదారిలో బోటుపై వస్తున్న కల్తునూరు గ్రామస్తులు

తమ ఓట్లు జాబితాలో లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్న రాజవొమ్మంగి మండలం కిర్రాబు గ్రామస్తులు

అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో వృద్ధురాలిని ఓటు వేసేందుకు డోలీపై తీసుకొస్తున్న గ్రామస్తులు

ఆదివాసీలకు దక్కని ఓటుహక్కు

- 40 శాతం గ్రామాలకు అందని ఓటరు స్లిప్పులు
- దూర ప్రాంతాలకు ఓట్లు బదిలీ
- పలుచోట్ల ఇవిఎంల మొరాయింపు

ప్రజాశక్తి - అల్లూరి డెస్క్

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఏజెన్సీ ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్న అధికారుల మాటలు మరోసారి మాటలకే పరిమితమయ్యాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఓటర్లు పోటెత్తారని అధికారులు చెబుతున్న మాటల్లో వాస్తవం లేదు. నిజానికి ఆదివాసీలు అనేక చోట్ల ఓటుహక్కును వినియోగించుకోలేకపోయారు. అనేక ఆదివాసీ గ్రామాలు ఓటింగ్‌కు దూరంగా ఉండిపోయాయి. 40 శాతం ఆదివాసీ గ్రామాలకు ఓటర్లు స్లిప్పులు అందలేదు. అరకు, పాడేరు నియోజకవర్గాల్లో కొందరి ఓట్లను దూర ప్రాంతాలకు బదిలీ చేశారు. దీంతో కొన్ని చోట్ల గత ఎన్నికల కన్నా తక్కువ ఓట్లు పోల్‌అయ్యాయి. రంపచోడవరం నియోజకవర్గంలో 2019లో 78 శాతం ఓటింగ్ నమోదుకాగా ఈసారి మూడు శాతం మేర తగ్గింది. చింతూరు, మారేడుమిల్లి, అడ్డతీగల, ఎటపాక సహా పలు మండలాల్లో పోలింగ్ స్టేషన్ల వద్ద కనీస సౌకర్యాలు లేకపోవడంతో పాటు ఇవిఎంల మొరాయించడంతో గంటల తరబడి ఓటర్లు క్యూలైన్లలో నిల్చోవాల్సి వచ్చింది. దీంతో పెద్ద సంఖ్యలో ఓటర్లు ఓటు వేయకుండా ఇళ్లకు తిరిగి వెళ్లిపోయారు. కూనవరం మండలంలోని రేగులపాడు గ్రామానికి చెందిన పైదా పార్వతి (42) వడదెబ్బకు గురై ప్రాణాలు విడిచిన ఘటన పలువురిని కలిచివేసింది. ఇవిఎం ఎక్కువ సేపు మొరాయించడంతో పార్వతి అధిక సమయం క్యూలైన్‌లో నిల్చొందని, దీంతో వడదెబ్బకు గురై చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అరకులోయలోని 211, 237 పోలింగ్ బూత్‌ల్లోనూ, పాడేరులోని 261, 265 పోలింగ్ బూత్‌ల్లోనూ ఇవిఎంలు మొరాయించాయి.

ఓటరు స్లిప్పులు ఏవీ ?

అరకు, పాడేరు నియోజకవర్గాల్లో 40 శాతం ఆదివాసీ గ్రామాలకు ఓటరు స్లిప్పులను అధికార యంత్రాంగం అందించలేదని సమాచారం. అరకులోయ మండలం గుగ్గుడు పోలింగ్ స్టేషన్ బూత్ నెంబరు 254, బస్కి పరిధిలోని పోలింగ్ బూత్ నెంబరు 255, కొర్రగుడలోని పోలింగ్ బూత్ నెంబరు 256 పరిధిలోకి వచ్చే ఆదివాసీ ఓటర్లకు ఓటరు స్లిప్పులను అందించలేదు. పాడేరు నియోజకవర్గంలోని పాడేరు మండలం ఇరడపల్లి పోలింగ్ స్టేషన్ పరిధి 255 పోలింగ్ బూత్‌లో ఓట్లు ఉన్నవారికీ, చింతపల్లి మండలంలోని కిట్టుముల, కొత్తపాలెం, తాజంగి గ్రామాల ఓటర్లుకు ఓటరు స్లిప్పులు అందలేదు. ఈ పరిస్థితి దాదాపు ఏజెన్సీ అంతటా ఉంది.

ఇష్టానుసారంగా ఓట్లు బదిలీ

కనీస సమాచారం ఇవ్వకుండా పలువురి ఓట్లను సొంత గ్రామంలోని పోలింగ్‌స్టేషన్ నుంచి ఇతర ప్రాంతాల పోలింగ్ స్టేషన్లకు అధికారులు బదిలీ చేశారు. అరకువేలీ మండలంలోని సుంకరమెట్ట పోలింగ్ బూత్ 294లోని ఓటర్లను వారి స్వప్రాంతానికి ఆరు కిలోమీటర్లు దూరంలో ఉన్న నందిగుడ 251, మంజగుడ 252 పోలింగ్ కేంద్రానికి మార్చారు. బొండం పంచాయతీ 222 బూత్ నెంబరులోని ఓట్లును ఆరు కిలోమీటర్ల దూరంలోని రేగ పోలింగ్ స్టేషన్‌కు మార్చారు. పాడేరులోని ఇరడపల్లి ప్రాంతంవారి ఓట్లును ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని కొత్తవలస (వంజంగి)కి బదిలీ చేశారు. చింతపల్లి మండలంలోని కిట్టుముల నుంచి తాజంగికి, కొత్తపాలెం నుంచి తాజంగికి, తాజంగి నుంచి పెదబరడకు బదిలీ చేశారు. ఆయా ప్రాంతాలు ఏడు నుంచి పది కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఇలా ఓట్లు బదిలీ చేసినట్లు కొంతమందికి సమాచారం అందలేదు.

మారుమూల ప్రాంతాలకు వాహన సౌకర్యం ఏదీ ?

మారుమూల పోలింగ్ స్టేషన్లకు వాహనాలు సమకూర్చి ఓటర్లను ఓటు వేసేందుకు ప్రోత్సహించాల్సిన అధికార యంత్రాంగం కొన్ని మండలాల్లో ఆ విషయాన్ని విస్మరించింది. అనంతగిరి మండలంలోని పెద్దకోట పంచాయతీ వేలమామిడి, సీడివలస, పాటిపల్లితో పాటు అనేక గ్రామాల్లో ఇదే స్థితి. దీంతో వృద్ధులు, మహిళలు పలుచోట్ల ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. ఏజెన్సీలో పోలింగ్ సమయం సాయంత్రం నాలుగు గంటల వరకే ఉంటుందన్న సమాచారాన్ని కూడా ప్రచారం చేయలేదు. ఆదివాసీలందరూ ఓటు వేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఎన్నికల అధికార యంత్రాంగానికి తొలినుంచీ సిపిఎం అనేక విజ్ఞప్తులు చేసింది. ఆయన స్పందించకపోవడంతో పెద్ద సంఖ్యలో ఆదివాసీలు ఓటుహక్కుకు దూరంగా మిగిలారు.

వాడవాడలా సుందరయ్య వర్ధంతి

- సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని రాష్ట్ర వ్యాప్తంగా వాడవాడలా జరపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు బుధవారం ప్రకటన విడుదల చేశారు. వర్ధంతి సందర్భంగా సభలు, సదస్సులు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరపాలని, రాష్ట్రాభివృద్ధిపై సుందరయ్య సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించిందని తెలిపారు. ఆయన రాసిన విశాలాంధ్రలో ప్రజారాజ్యం పుస్తకంలో ఏడు దశాబ్దాల కిందటనే రాష్ట్రాభివృద్ధి గురించి సరైన విశ్లేషణ చేశారని తెలిపారు. ఆ మార్గం నేటికీ అనుసరణీయమని వివరించారు. 1917 మే1న జన్మించిన సుందరయ్య తన యావత్ జీవితాన్ని పేదలకు, కష్టజీవులకు అంకితం చేశారని తెలిపారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సారథుల్లో ఒకరని అన్నారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. పిన్న వయసులోనే కులవివక్షకు వ్యతిరేకంగా నిలబడి పోరాడారని, ఉక్కు క్రమశిక్షణ త్యాగనిరతి, అధ్యయనం, ఆచరణ, నిర్మాణ దక్షత ఆయన సొంతమని అన్నారు. అటువంటి మహనీయుని ఆశయాలు ముందుకు తీసుకుపోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. మతోన్మాద రాజకీయాలు పెట్రేగిపోతున్న నేటి రాజకీయ పరిస్థితుల్లో సుందరయ్య స్ఫూర్తిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు.

రిజర్వేషన్లను కాపాడుకుందాం

- ఒబిసి అసోసియేషన్ స్టీల్‌ప్లాంట్ అధ్యక్షులు అప్పారావు

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేసి దానిలో ఉన్న ఉద్యోగ రిజర్వేషన్లకు స్వస్తి పలకాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను ఖండించాలని, స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాలని ఒబిసి అసోసియేషన్ స్టీల్‌ప్లాంట్ అధ్యక్షులు బి.అప్పారావు కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1189 రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ రంగ సంస్థల్లో మాత్రమే రిజర్వేషన్లు అమలు అవుతున్నాయన్నారు. రాజ్యాంగ హక్కులకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయటానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దీనిని తిప్పి కొట్టాలన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు, వైఎల్.నాయుడు, డిసిహెచ్ వెంకటేశ్వరరావు, యు.వెంకటేశ్వరరావు సంపూర్ణం, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇఎపిసెట్ నిర్వహణకు సర్వం సిద్ధం

- నేటి నుంచి 23 వరకు
- ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించం
- ఎపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ హేమచంద్రా రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల కామన్ ప్రవేశాల కోసం నిర్వహించే ఇఎపిసెట్-2024 ప్రవేశ పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె హేమచంద్రా రెడ్డి తెలిపారు. మంగళగిరిలోని స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం నుంచి ఈ నెల 23 వరకు ఈ పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 49 రీజనల్ కేంద్రాల్లో 142 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. హైదరాబాద్‌లో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నంద్యాలలో రెండు పరీక్ష కేంద్రాలు మార్పు చేశామని తెలిపారు. పరీక్ష హాల్‌లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధం వుందన్నారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 3,61,640 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారిలో బాలురు 1,80,104, బాలికలు 1,81,536 మంది వున్నారని తెలిపారు. గతేడాది కంటే ఈ ఏడాది 22,901 మంది ఎంట్రన్స్ పరీక్షకు అధికంగా దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. ప్రవేశ పరీక్షలు రోజుకు రెండు సెషన్స్‌లో ఎంట్రన్స్ పరీక్షలు ఆన్‌లైన్ బేస్డ్ (కంప్యూటర్ ద్వారా) పద్ధతిలో నిర్వహిస్తామన్నారు. బైపిసి విద్యార్థులకు ఈ నెల 16, 17 తేదీల్లో 4 సెషన్స్‌లో, ఎంపిసి విద్యార్థులకు ఈ నెల 18 నుంచి 23 వరకు 9 సెషన్స్‌లో నిర్వహిస్తున్నామని వివరించారు. రోజుకు రెండు సెషన్స్‌లో నిర్వహించే పరీక్షల్లో భాగంగా ఉదయం 9 నుంచి 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు రెండో సెషన్ నిర్వహిస్తామని చెప్పారు. ఎంట్రన్స్ పరీక్షకు నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని, విద్యార్థులు ఈ విషయం గమనించాలని కోరారు. పరీక్షా కేంద్రం వద్దకు అభ్యర్థులు కనీసం గంట ముందు చేరుకోవాలని సూచించారు. పరీక్షా హాల్‌లోకి సెల్‌ఫోన్, బ్లూ టూత్, కాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతించబోమని అన్నారు. సందేహాల నివృత్తికి హెల్ప్‌లైన్ 08842359599, 08842342499 ఏర్పాటుచేశామని తెలిపారు. సమావేశంలో జెఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జివిఆర్ ప్రసాదరాజు, ఎపిఎస్‌సిహెచ్‌ఇ వైస్ ఛైర్మన్ కె రామ్మోహనరావు పాల్గొన్నారు.

100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలి

- యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డిఎస్‌సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులందరికీ జిఓ 167 ప్రకారం గతంలో వలే గ్రాస్ శాలరీ (బేసిక్, డిఎ, హెచ్‌ఆర్)ను 2023 సెప్టెంబర్ నుండి అమలు చేయాలని యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) కోరింది. ఈ మేరకు యూనియన్ గౌరవాధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు, అధ్యక్షులు కె జగన్మోహనరావు, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు జివి రమణ బుధవారం వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి వినతిపత్రం సమర్పించారు. వైద్యారోగ్యశాఖ జిఓఎంఎస్ 459 ప్రకారం డిఎస్‌సి ద్వారా నియమితులైన కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగులు వివిధ క్యాడర్లలో 20 ఏళ్లకు పైగా పనిచేస్తున్నారని తెలిపారు. జిఓ 10 ద్వారా గత 8, 9వ పిఆర్‌సి కాలంలో రెగ్యులర్ ఉద్యోగులకు బేసిక్, డిఎ, హెచ్‌ఆర్‌ఎతో కూడిన గ్రాస్ శాలరీని వేతనాలుగా చెల్లించారని పేర్కొన్నారు. 10వ పిఆర్‌సి కాలంలో గత ప్రభుత్వం జిఓ 27 ద్వారా 100 శాతం గ్రాస్‌ను కన్సాలిడేట్ చేసి వేతనాలు చెల్లించిందని అన్నారు. దీనివల్ల కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. పై పద్ధతులకు తిలోదకాలు ఇచ్చి ఈ డిఎస్‌సి పారామెడికల్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులకు బేసిక్‌ను మాత్రమే అమలు చేస్తున్నారని తెలిపారు. వీరందరికీ 100 శాతం గ్రాస్ శాలరీ వర్తింపజేస్తూ జిఓ నెంబరు 167ను జారీ చేసినా నేటికీ అమలు చేయడం లేదని, వెంటనే అమలు చేయాలని కోరారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

సుందరరావు అక్రమ సస్పెన్షన్‌ను రద్దు చేయండి : ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన ఏలూరులో జరిగిన సమావేశంలో పాల్గొన్నారనే కారణంతో తమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ సుందరరావుపై విధించిన అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఎపిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అయ్యపురెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కట్టా సుబ్రమణ్యం, కోశాధికారి జె దివాకర్, పబ్లిసిటీ కార్యదర్శి టి పట్టాభిరామ్ దొర.. ఎపిఎస్‌ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 4న ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నందుకు చర్యలు తీసుకోవడం సరికాదని వినతిలో పేర్కొన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ పరిధిలోకి రాకున్నా, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు లేకున్నా, కక్షపూరితంగా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. తక్షణం సిహెచ్ సుందరరావుపై వున్న సస్పెన్షన్‌ను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

బెట్టింగ్‌ల బరితెగింపు

- ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పందేలు
- విలువ రూ.20 వేల కోట్లకుపైమాటే..
- రంగంలోకి మాఫియా, బ్రోకర్లు, బుకీలు
- సైకలాజికల్ గేమ్
- చేష్టలుడిగిన వ్యవస్థలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

మొన్నటి దాకా వేసవి ఉక్కపోతలను తలదన్నే ఎన్నికల హీట్‌తో గడిపిన ఆంధ్రప్రదేశ్ పోలింగ్ ముగిశాక దిశ మార్చుకొని బెట్టింగ్ ఫీవర్‌లోకి జారుకుంది. పోలింగ్‌కు ఎంతో ముందు నుంచే పందేల జోరు మొదలుకాగా సోమవారం ఓటింగ్ ముగిశాక తారా స్థాయికి చేరాయి. ఓట్ల లెక్కింపు ఇంకా మూడు వారాలుండగా, ఈ సుదర్ఘ నిరీక్షణ కు బెట్టింగ్‌ల టెన్షన్ తోడు కావడంతో ఈ వ్యవహారాలలో భాగస్వాములయ్యే వారి ఉత్కంఠ చెప్పనలవి కాదు. తెలుగు రాష్ట్రాల్లో, మరీ ఎ.పి.లో ప్రధాన పార్టీలకు చెందిన ఒక్కో ఎంఎల్‌ఎ అభ్యర్థి పెడుతున్న ఖర్చు రూ.50 నుంచి 100 కోట్ల వరకు ఉంటోంది. ఇక ఎంపి అభ్యర్థులైతే రూ.వందల కోట్లల్లో ఖర్చు చేస్తున్నారు. ఈ ఒరవడి అభ్యర్థుల గెలుపోటములపై సాగుతున్న బెట్టింగ్‌ల్లోకీ చొరబడింది. గతంలో బెట్టింగ్‌లంటే రూ.వేలల్లో నగదు రూపంలో ఎక్కడో ఉండేవి. రాను రాను పందేలు కూడా మోడరనైజ్ అవుతున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోడై కొత్త పుంతలు తొక్కుతున్నాయి. వెబ్‌సైట్లు, ఆన్‌లైన్‌లు, యాప్‌ల వంటి డిజిటల్ వ్యవస్థలతో పాటు పెద్ద ఎత్తున ఆఫ్‌లైన్, మాన్యువల్ బెట్టింగ్‌లూ సాగుతున్నాయి. ఈ పందేలు కూడా వివిధ కేటగిరీల్లో జరుగుతున్నాయి. మొత్తమ్మీద ఎ.పి. ఎన్నికల ఫలితాలపై రూ.20 వేల కోట్ల వరకు బెట్టింగ్‌లకు అవకాశం ఉందని ఈ రంగంలో ఆరితేరిన బెట్టింగ్ రాయుళ్ల అంచనా. అంతకంటే ఎక్కువ మొత్తంలో బెట్టింగ్‌లు జరిగినా ఆశ్చర్యపడాల్సింది లేదంటున్నారు. పందేలు ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాదు. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, వంటి రాష్ట్రాలతో పాటు, విదేశాల్లో స్థిరపడ్డ ఎన్‌ఆర్‌ఐలు కూడా ఎపి ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌ల్లో విరివిగా పాల్గొంటున్నారు.

సవాలక్ష కోణాలు

సాధారణంగా ఎన్నికల పందేలంటే... ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది, ఏ పార్టీకి ఎన్ని సీట్లొస్తాయి అనే బెట్టింగ్‌లు గతంలో ఉండేవి. ఇప్పుడు అలా కాదు. ఫలాన పార్టీకి ఇన్ని సీట్లకు తగ్గవు అనే దాంతో మొదలుకొని నియోజకవర్గాలపైనా, మెజార్టీపైనా.. ఇలా అనేక అంశాలపై బెట్టింగ్‌లు తెరమీదికొచ్చాయి. పులివెందులలో జగన్ మెజారిటీపైనా, కుప్పంలో చంద్రబాబు మెజారిటీపైన, పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపు, మెజార్టీపైన, కడప లోక్‌సభలో వైఎస్ షర్మిల గెలుపుపైన, రాజమండ్రిలో పురందేశ్వరి గెలుపు పైన... ఇలా అనేకానేక రకాల బెట్టింగ్‌లు పురుడు పోసుకుంటున్నాయి. అలాగే టిడిపి కూటమికి ఎంఎల్‌ఎ సీట్లెన్ని, ఎంపి సీట్లెన్ని, టిడిపికి ఎన్ని ఎంఎల్‌ఎ, ఎంపి సీట్లొస్తాయి, కూటమిలోని బిజెపికి, జనసేనకు ఎన్ని ఎంఎల్‌ఎ, ఎంపి సీట్లొస్తాయి, వైసిపికి ఎన్ని సీట్లొస్తాయి, అధికారం నిలబెట్టుకుంటుందా లేదా... ఇలా పందేలు కాస్తున్నారు.

వ్యూహాత్మకంగా కూపీలోకి..

ఐపిఎల్, వరల్డ్‌కప్, రేస్ కోర్స్ మాదిరిగా ఎలక్షన్ బెట్టింగ్‌లు సాగుతున్నాయి. జూదాన్ని మించిపోయింది. వీటిలోనూ మ్యాచ్ ఫిక్సింగ్‌లు జరుగుతున్నాయన్న ఆరోపణలొస్తున్నాయి. బుకీలు, మాఫియాలు, బ్రోకర్లు బయలుదేరారు. వీరిని కొన్ని రాజకీయపార్టీల నేతలు వ్యూహాత్మకంగా రంగంలోకి దించుతున్నారన్న విమర్శలూ ఉన్నాయి. ఎన్‌ఆర్‌ఐలు, రియల్ ఎస్టేట్, హవాలా ముఠాలు, కార్పొరేట్ సంస్థలు పందేల వైపు యువతను, షార్ట్‌కట్‌లో డబ్బు సంపాదించాలనుకునే బలహీనత ఉన్న వారిని, పరి పరి విధాలుగా బట్టలో వేసుకుంటున్నాయి. పందేల కూపీలోకి లాగుతున్నాయి. కొన్ని పార్టీల అభ్యర్థులు, నాయకులు తమ పార్టీ వైపు కాకుండా ప్రత్యర్థి పార్టీల వారు గెలుస్తారని బెట్టింగ్‌లు కాస్తున్నారు. ఎక్కడ ఖర్చు చేశామో అక్కడే రాబట్టుకోవాలనే సిద్ధాంతం కొందరు అభ్యర్థుల్లో బయలుదేరింది. పందేల వైపు ఆకర్షించడమనేది సైకలాజికల్ గేమ్ అని మానసిక వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. షేర్ మార్కెట్ వైపు లాగినట్లే ఎన్నికల పందేల వైపు కూడా లాగుతున్నారు.

ఆస్తులూ పెడుతున్నారు...

బెట్టింగ్‌ల్లో నగదుతో పాటు ఆన్‌లైన్ పేమెంట్స్‌నూ ఉపయోగిస్తున్నారు. బెట్టింగ్ రూ.వెయ్యి నుంచి కోట్లల్లో ఉంటోంది. డబ్బు అందుబాటులో లేని వాళ్లు తమ ఆస్తులను, దస్తావేజులను పందెంలో పెడుతున్నారు. నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపర్లపై ఆస్తులకు సంబంధించి అగ్రిమెంట్‌లు సైతం రాసుకుంటున్నారు. ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌లనేవి నయా-ఉదారవాద విధానాలు దేశంలో ప్రవేశించాకనే తారా స్థాయికి చేరడంతోపాటు వ్యవస్థీకృతం అయ్యాయని, వెర్రి తలు వేస్తున్నాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అదొక సామాజిక రుగ్మతగా రూపాంతరం చెందిందని సామాజిక విశ్లేషకులు పేర్కొంటున్నారు. పందేల్లో ఓడిన సందర్భాల్లో ఆస్తులు, డబ్బు పోగొట్టుకొని పలువురు బికారులైన ఉదంతాలున్నాయి. ఆత్మహత్యలకు పాల్పడ్డ సందర్భాలూ ఉన్నాయని పోలీస్ అధికారులు గుర్తు చేస్తున్నారు. బహిరంగంగా వేల కోట్లు చేతులు మారుతున్నా బెట్టింగ్‌లను నిరోధించేందుకు చట్టాలు, పోలీసులు, దర్యాప్తు సంస్థలు, ఎన్నికల కమిషన్, ఐటి, ఇడి వంటి వ్యవస్థలు, సైబర్ క్రైం విభాగాలు, చోద్యం చూస్తున్నాయి. కోడి పందేలు, చీట్ల పేక, కేసినో వంటి వాటితో పోల్చితే ఎన్నికల బెట్టింగ్‌లు చాలా చాలా తీవ్రమైన నేరం. సమాజంపై ప్రభావం చూపుతాయి. పాలకుల, ప్రభుత్వాల అండదండలు పుష్కలంగా ఉంటేనే బెట్టింగ్‌ల బరితెగింపు సాధ్యమవుతుందన్నది తిరుగులేని సత్యం.

నేచురల్ ఫార్మింగ్ కార్మికుల వేతనాలు చెల్లించాలి

- కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, టీచర్స్ వర్కర్స్ జెఎసి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వ్యవసాయశాఖ ద్వారా ఎపి కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ విభాగంలో ఐసిఆర్‌పి, ఎల్1, ఎల్2, మాస్టర్ ట్రైనర్లు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తూ 14 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని స్టేట్ గవర్నమెంటు కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి కోరింది. ఈ మేరకు జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు.. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి బుధవారం లేఖ రాశారు. పిఎఫ్, ఇఎస్‌ఐలు, లీవ్ సౌకర్యా లను వీరికి అమలు చేయలేదని తెలిపారు. వేతనాలు చెల్లించకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా వెంటనే స్పందించి సమస్యలు అర్థం చేసుకుని వేతన బకాయిలు వెంటనే చెల్లించేలా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కియా అనుబంధ పరిశ్రమలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-సోమందేపల్లి

పరిశ్రమలో చెలరేగిన మంటలు

శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండల పరిధిలోని గుడిపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ఏర్పాటు చేసిన కియా అనుబంధ ఎస్‌ఎల్‌ఎపి పరిశ్రమలో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు... ఎస్‌ఎల్‌ఎపి కంపెనీలో వెల్డింగ్ పనులు చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిసి పడి మంటలు వ్యాపించాయి. దీంతో కార్మికులు పరుగులు తీస్తూ బయటకు వచ్చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లలేదు. కాగా ఈ ప్రమాదంలో పరిశ్రమకు సంబంధించి పెద్ద ఎత్తున నష్టం జరిగినట్లు తెలుస్తోంది. నష్టం అంచనా వేయాల్సి ఉందని పరిశ్రమ ముఖ్య ఉద్యోగులు తెలియజేశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందడంతో వారు మంటలను అదుపుచేశారు. ప్రమాద విషయం తెలుసుకున్న సోమందేపల్లి ఎస్‌ఐ విజయ్ కుమార్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలన చేపట్టారు.

కూలీల మరణం బాధాకరం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ఊడిమూడి వద్ద ఆర్‌టిసి బస్సు ఢీకొని నలుగురు కూలీలు మృతిచెందడం బాధాకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మృతుల కుటుంబాలకు ఆయన సంతాపం ప్రకటించారు. చనిపోయిన కూలీలు ధాన్యం లోడు చేసే అడ్డా కూలీలని, పేదరికం అనుభవిస్తున్నవారని తెలిపారు. మృతుల కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం కోరారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. కాలంచెల్లిన బస్సులను ఆర్‌టిసి నడుపుతోందని, ఈ ఘటనకు ఎపిఎస్‌ఆర్‌టిసి, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని కోరారు.

రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

రోడ్డు ప్రమాదంలో మరణించిన ముఠా కార్మికుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వి.నాగేశ్వరరావు, సిహెచ్.నరసింగరావు, హమాలీ కార్మికుల రాష్ట్ర ఫెడరేషన్(సిఐటియు) రాష్ట్ర కమిటీ కన్వీనర్ కె.ఉమామహేశ్వరరావు, కోకన్వీనర్ ఎం.సీతారాములు కోరారు. అలాగే గాయపడిన వారికి రూ.25 లక్షల ఆర్థికసాయం అందించాలని కోరారు. ఈ డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా కార్మికశాఖ అధికారులకు రాయబారాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ముఠా, జట్టు, హమాలీ, కళాశీ కార్మికులకు వారు విజ్ఞప్తి చేశారు.

సిఎం భద్రతా సిబ్బంది విందుపై ఇసికి టిడిపి ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గుంటూరు నాగార్జున యూనివర్సిటీలోని ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ వద్ద సిఎం సెక్యూరిటీ సిబ్బంది విందు చేసుకోవడంపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనాకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు బుధవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు కాపీని పార్టీ నేతలు సిఇఒకు అందజేశారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా సిద్ధం పోస్టర్‌తో వైసిపి డిజె పాటలతో పార్టీ నిర్వహించారని, ఈ పార్టీలో 450 మందికి పైగా పోలీసు అధికారులు పాల్గొన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పార్టీ నిర్వహించిన సిఎం సెక్యూరిటీ గ్రూప్ ఎస్‌పి అత్తాడ బాపూజీపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.

'సుప్రీం' తీర్పుపై రైతు సంఘం హర్షం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ఉపా చట్టం కింద ఏడు నెలల క్రితం అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధించిన న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, ప్రముఖ జర్నలిస్టు ప్రబీర్ పుర్కాయస్థను విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి ప్రకటన విడుదల చేశారు. రైతాంగ ఉద్యమాన్ని ప్రపంచానికి తెలపడంలో కీలకంగా వ్యవహరిం చిన పుర్కాయస్థను కుట్ర పూరితంగా కేంద్రం అరెస్టు చేయించిందని అన్నారు.

చిలకలూరిపేటలో ఘోరం

(మొదటిపేజీ తరువాయి)

పర్చూరు మండలం అన్నంభొట్లవారిపాలెం దాటిన తర్వాత ఈవూరిపాలెం వద్ద టిప్పర్‌కు బస్సు వేగంగా ఢీకొట్టింది. దీంతో, టిప్పర్ అయిల్ ట్యాంకర్ పేలిపోవడంతో టిప్పర్‌కు నిప్పంటుకుంది. ఈ మంటలు బస్సుకూ వ్యాపించాయి. దీంతో, బాపట్ల జిల్లా చీరాలకు చెందిన బస్సు డ్రైవర్ షేక్ మస్తాన్ షరీఫ్ (47), వెనక సీట్లో కూర్చున్న చినగంజాం మండలం నీలాయపాలేనికి చెందిన ఉప్పుగుండూరు కాశీబ్రహ్మేశ్వరరావు (65), ఆయన భార్య లక్ష్మి (55), మనవరాలు ముప్పవరపు ఖ్యాతి సాయిశ్రీ (8), గొనసపూడికి చెందిన దావులూరి శ్రీనివాసరావు (34), మధ్యప్రదేశ్‌కు చెందిన టిప్పర్ డ్రైవర్ హరీష్ సింగ్ (39) సజీవ దహనమయ్యారు. అస్తికలు మాత్రమే మిగిలాయి. తీవ్రంగా గాయపడిన 15 మందిని తొలుత చిలకలూరిపేట ప్రభుత్వాస్పత్రికి, ప్రాథమిక చికిత్సా అనంతరం గుంటూరులోని జిజిహెచ్‌కు, ఇతర ప్రయివేటు ఆస్పత్రులకు తరలించారు. బస్సులో హెల్పర్‌గా ఉన్న వ్యక్తి తలుపు తీయడం, అద్దాలు పగలగొట్టడం ద్వారా ప్రయాణికులను కాపాడే ప్రయత్నం చేశారు. కొద్దిసేపట్లోనే రెండు వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రయాణికుల్లో నీలాయపాలేనికి చెందినవారు మొత్తం 12 మంది ఉన్నారు. వారిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సజీవ దహనం కావడంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. బస్సులోని మిగతా ప్రయాణికులకు స్వల్ప గాయాలతో బయటపడడంతో వారంతా సొంతూళ్లకు తిరిగెళ్లారు. సజీవ దహనం అయిన లక్ష్మి... సిపిఎం చిలకలూరిపేట డివిజన్ నాయకులు జె.శంకరరావుకు అక్క అవుతారు. ఘటనా స్థలాన్ని మంత్రి విడదల రజని, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి రజని హామీ ఇచ్చారు. బైపాస్ పనులు చేస్తున్న క్రమంలో ప్రభుత్వం, కాంట్రాక్టర్ ముందస్తు జాగ్రత్తలు తీసుకోపోవడమే ఈ ప్రమాదానికి కారణమని పుల్లారావు విమర్శించారు.

గవర్నరు, సిఎం జగన్, చంద్రబాబు దిగ్భ్రాంతి

చిలకలూరుపేట రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్, సిఎం వైఎస్ జగన్, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను గవర్నరును ఆదేశించారు. బాధిత కుటుంబాలకు సహాయంగా నిలుస్తామని, మరణించిన వారి కుటుంబాలకు సిఎం సంతాపం తెలిపారు.

రూ.25 లక్షల పరిహారానికి సిపిఎం డిమాండ్

పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం ఈపూరుపేట గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతిచెందడం, 20 మందికిపైగా గాయపడటంపై సిపిఎం రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం, గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్సతోపాటు, క్షతగాత్రులను బట్టి నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండు చేశారు. బైపాస్‌వర్కు జరుగుతున్నప్పుడు వాహనాలు స్పీడు కంట్రోలుకు, రోడ్డుపై మట్టి ఇసుక లేకుండా జాగ్రత్త పడటం కాంట్రాక్టర్ల బాధ్యతని పేర్కొన్నారు. దీన్ని పర్యవేక్షించాల్సిన అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తిరుమలలో మరోసారి చిరుత కలకలం

ప్రజాశక్తి- తిరుమల

తిరుమలలో మరోసారి చిరుత కలకలం రేగింది. తిరుపతి నుంచి తిరుమల వెళ్లే ఘాట్ రోడ్డులో చిరుత కనిపించింది. బుధవారం తెల్లవారుజామున తిరుమలకు కొందరు యాత్రికులు కారులో వెళుతుండగా చిరుత పులి అడ్డుగా వచ్చింది. దీనికి సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సిసి కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. దీంతో యాత్రికులు భయాందోళనకు గురై ఫారెస్ట్ అధికారులకు, విజిలెన్స్ సిబ్బందికి సమాచారం అందించారు.

ఎఫ్‌డిలపై ఎస్‌బిఐ వడ్డీ రేట్ల పెంపు

న్యూఢిల్లీ : దిగ్గజ విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఫిక్స్‌డ్ డిపాజిట్‌దారులకు శుభవార్త తెలిపింది. ఎఫ్‌డిలపై వడ్డీ రేట్లను పెంచింది. సవరించిన వడ్డీ రేట్లు మే 15 నుంచి అమల్లోకి వచ్చాయని ఆ సంస్థ వెబ్‌సైట్‌లో తెలిపింది. కాలపరిమితిని బట్టి రూ.2 కోట్ల లోపు రిటైల్ డిపాజిట్లపై గరిష్టంగా 75 బేసిక్ పాయింట్ల (0.75 శాతం) మేరకు వడ్డీ పెంచింది. 46 రోజుల నుంచి 179 రోజుల గడువు గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 4.75 శాతం నుంచి 5.50 శాతానికి వడ్డీ రేటును చేర్చగా.. సీనియర్ సిటిజన్లకు 5.25 నుంచి 6 శాతానికి పెరిగింది. 180-210 రోజుల గడువు గల ఎఫ్‌డిలపై 6 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.5 శాతం వడ్డీ అందించనున్నట్లు పేర్కొంది. 211 రోజుల నుంచి ఏడాది లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6 శాతం నుంచి 6.25 శాతానికి, సీనియర్ సిటిజన్లకు 6.75 శాతం ఆఫర్ చేస్తోంది. అదే విధంగా రూ.2 కోట్ల పైబడిన బల్క్ డిపాజిట్లపై వడ్డీ 25 బేసిస్ పాయింట్లు పెంచి కాలపరిమితిని బట్టి 5.25 శాతం నుంచి 6.75 శాతం మధ్య వడ్డీ అందించనున్నట్లు ఎస్‌బిఐ తెలిపింది.

మార్కెట్లకు నష్టాలు..

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ల మూడు రోజుల వరుస లాభాలకు తెర పడింది. బుధవారం బిఎస్‌ఇ సెన్సెక్స్ 118 పాయింట్ల నష్టంతో 72,987కు తగ్గింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 17 పాయింట్లు తగ్గి 22,201 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 73,301.47 - 73,301.47 వద్ద కదలాడింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టాటా మోటార్స్, రిలయన్స్ షేర్ల పతనంతో మార్కెట్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. మరోవైపు కోల్ ఇండియా, సిప్లా, బిపిసిఎల్, భారతి ఎయిర్‌టెల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎంఅండ్‌ఎం సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరసలో ఉన్నాయి.

హిందూస్థాన్ షిప్ యార్డ్‌లో
ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణం చేపట్టాలి

- మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదో సమాధానం చెప్పాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్ నర్సింగరావు, పక్కన ఆర్‌కెఎస్‌వి కుమార్, కుమారమంగళం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

రక్షణ రంగానికి అవసరమైన ఐదు ఫ్లీట్ సపోర్టు నౌకలను సుమారు రూ.20 వేల కోట్లతో నిర్మించడానికి విశాఖలోని హిందూస్థాన్ షిప్‌యార్డుకు కేంద్రం ఆర్డరు ఇచ్చిందని, వాటిలో రెండింటిని రాజకీయ ఒత్తిళ్లతో ఎల్అండ్‌టి కంపెనీకి ఇవ్వడాన్ని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు తీవ్రంగా ఖండించారు. ఈ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జగదాంబ సమీపంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖ షిప్‌యార్డుకు పూర్వవైభం తెచ్చే వర్కు ఆర్డర్లు వచ్చినప్పటికీ వాటిని ఎల్ అండ్ టి కంపెనీకి నామినేషన్ పద్ధతిలో అప్పగించడం ప్రమాదకరమన్నారు. దేశంలో విశాఖ షిప్‌యార్డుకు సహజ సిద్ధమైన యార్డు, డ్రైడాక్‌లున్నాయన్నారు. గతంలో 7500 మంది పర్మినెంట్ నైపుణ్య కార్మికులు పనిచేసిన చరిత్ర ఉందని, 82 వసంతాలు పూర్తి చేసుకున్న మొట్ట మొదటి నౌక నిర్మాణ సంస్థ హిందుస్థాన్ షిప్ యార్డ్ లిమిటెడ్ అని వివరించారు. ఇప్పటికీ సుమారు 200కు పైబడి విభిన్న నౌకల నిర్మాణం చేసిన ఘనత షిప్‌యార్డ్‌కు ఉందని గుర్తుచేశారు. విశాఖ హిందూస్థాన్ షిప్‌యార్డును బలహీనపరిచే విధంగా సిఎండి హేమంత్ ఖత్రీ నిర్ణయాలు తీసుకోవడం షిప్‌యార్డు అభివృద్ధికి ఆటంకన్నారు. రెండేళ్ల క్రితం స్లిప్‌వే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు యాజమాన్యం రూ.ఐదు వేల కోట్లు బ్యాంకు రుణాలు తీసుకుందని గుర్తు చేశారు.

అయినప్పటికీ మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా నేటికీ చర్యలు తీసుకోలేదని, వడ్డీలు మాత్రం ప్రతినెలా బ్యాంకులకు చెల్లిస్తోందన్నారు. ఎల్అండ్‌టికి ఐదు ఫ్లీట్ల నౌకల నిర్మాణం అప్పగించడానికి సిఎండి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. గత రెండేళ్ల నుంచి ఫ్లీట్ సపోర్టు నౌకల నిర్మాణానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేదో సిఎండి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలలో వచ్చిన భారీ వర్క్ ఆర్డర్‌ను షిప్‌యార్డు ఎందుకు ఉపయోగించు కోలేకపోతున్నదో సిఎండి సమాధానం చెప్పాలన్నారు. ఎఫ్‌ఎస్‌ఎస్ ఐదు షిప్పులను షిప్‌యార్డులోనే నిర్మాణం చేయాలని, ఎల్అండ్‌టి, ఎస్‌ఇడిఎస్ కొచ్చిన్‌కు, అలాగే ఫిన్కాంటియరీ సంస్థకు ఇచ్చిన ఆర్డర్లను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, ఉపాధ్యక్షులు కెఎం కుమారమంగళం పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయుడికి అస్వస్థత

- చికిత్స పొందుతూ కోమాలోకి
- ఇసి తీరుపై యుటిఎఫ్ ఆగ్రహం

సుమన్ రావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరైన ఓ ఉపాధ్యాయుడు తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిపాలయ్యారు. సకాలంలో వైద్యం అందక కోమాలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సంఘటన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం చిన్నయ్యగుంట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న సుమన్‌రావును ఎన్నికల నిమిత్తం గూడూరు నియోజకవర్గంలోని చెందోడు గ్రామం పోలింగ్ స్టేషన్ నెంబర్ 176కు ఈ నెల 12న పంపారు. ఆ రోజు రాత్రి ఆరోగ్యపరంగా సుమన్‌రావు ఇబ్బంది పడుతుండడంతో ఆ విషయాన్ని పిఒకి తెలిపారు. ఆయన పట్టించుకోకపోవడంతో ఈ నెల 13న ఉదయం 5 గంటలకే పోలింగ్ విధులకు హాజరయ్యారు. విధుల్లోకి వెళ్లాక తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. దీంతో అక్కడే ఉన్న ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, గ్యాస్ట్రిక్ టాబ్లెట్ ఇచ్చి ప్రథమ చికిత్స చేశారు. సుమన్ ఆరోగ్యం కుదుట పడకపోవడంతో కోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లారు. దీంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం నిమిత్తం నెల్లూరు అపోలో హాస్పిటల్‌కి తరలించారు. ప్రస్తుతం అక్కడ ఆయనకు ఐసియులో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. ఎన్నికల విధులకు హాజరైన ఉపాధ్యాయుడిని అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. సుమన్‌రావు ఆరోగ్య పరిస్థితిపై ఎన్నికల అధికారులు కనీస ప్రకటన చేయకపోవడంపై యుటిఎఫ్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సుమన్‌రావు కోలుకునేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలను ఎన్నికల కమిషన్ అందజేయాలని డిమాండ్ చేశారు.

కెయిర్న్ ఆయిల్, గ్యాస్ నిల్వల్లో 19% వృద్ధి

న్యూఢిల్లీ : వేదాంత లిమిటెడ్‌కు చెందిన కెయిర్న్ ఆయిల్ అండ్ గ్యాస్ నిల్వల్లో 19 శాతం పెరుగుదల చోటు చేసుకుందని ఆ సంస్థ తెలిపింది. 2024 మార్చితో ముగిసిన ఏడాదిలో మొత్తం రిజర్వ్, వనరుల జోడింపులు ఉత్పత్తిని మించిపోయాయని పేర్కొంది. ఫలితంగా 5 బిలియన్ బ్యారెల్స్ వనరులకు చేరినట్లు కెయిర్న్ ఆయిల్ అండ్ గ్యాస్ డిప్యూటీ సిఇఒ స్టీవ్ మూర్ పేర్కొన్నారు. తమ వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టించేందుకు నిబద్ధతను కలిగి ఉన్నామన్నారు.

హింసకు ఇసినే బాధ్యత వహించాలి

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జరుగుతున్న హింసకు ఎన్నికల కమిషనే బాధ్యత వహించాలని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పోలింగ్‌కు వారం ముందు అధికారులను రాజకీయ కారణాలతో టిడిపి ఫిర్యాదులు చేయగానే బదిలీ చేసిన జిల్లాల్లోనే ఈ హింస చోటుచేసుకుంటోందని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్.. బిజెపి, టిడిపి ఫిర్యాదులకు అనుగుణంగా పనిచేసిందని విమర్శించారు. పోలింగ్‌కు ముందు అధికారులను మార్చడంతో కొత్తగా వచ్చినవారు జిల్లాపై అవగాహన తెచ్చుకోలేకపోయారని, అందుకే అసాంఘిక శక్తులు విజృంభించాయని తెలిపారు. మొత్తం 29 మంది అధికారులను టిడిపి బదిలీ చేయించిందని విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు చెప్పారని ఏకంగా డిజిపిని కూడా బదిలీ చేయించారని అన్నారు. పోలింగ్ ముగిశాక కూడా అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని రాజకీయ కక్షతో హింసాకాండకు పాల్పడ్డారని ఆరోపించారు. టిడిపి దాడులు చేస్తున్నా.. పోలీసులు స్పందించకుండా చోద్యం చూశారని విమర్శించారు. మాచర్ల, తిరుపతి, తాడిపత్రి, పల్నాడు, అనంతపురం తదితర ప్రాంతాల్లో పెద్దయెత్తున టిడిపి హింసకు పాల్పడిందన్నారు. ఎన్నికల అబ్జర్వర్‌గా వచ్చిన రిటైర్డ్ ఐపిఎస్ అధికారి దీపక్ మిశ్రా.. టిడిపి, బిజెపి నాయకులు ఇచ్చిన విందుకు హాజరుకావడంపై తాము కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని తెలిపారు. పోలీస్ అబ్జర్వర్‌గా ఉండి శాంతి భద్రతలు కాపాడటంలో దీపక్ మిశ్రా పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఎన్నికల కౌంటింగ్ రోజు మరింత హింసకు టిడిపి కుట్ర చేస్తోందని, ఎన్నికల కమిషన్ మేల్కోని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. తక్షణమే రాష్ట్రంలో శాంతి నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విధి నిర్వహణలో మరణించిన అంగన్‌వాడీ వర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నెల్లూరు జిల్లా కావలిలో విధి నిర్వహణలో భాగంగా ఎన్నికల విధులకు వెళ్లిన అంగన్‌వాడీ కార్యకర్త సుభాషిణి మృతి చెందిందని, ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి బేబిరాణి, కె సుబ్బరావమ్మ వినతిపత్రం అందజేశారు. సుభాషిణి ఎన్నికల నిర్వహణ కోసం వెళ్తూ ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆమె కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలని కోరారు. అలాగే ఆమె కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

గవర్నరుకు ఎన్‌డిఎ నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సార్వత్రిక ఎన్నికలు ముగిసినప్పటికీ వైసిపి నేతలు, రౌడీలు దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలను అడ్డుకోవడంలో పోలీసులు చోద్యం చూస్తున్నారే తప్ప వాటిని అడ్డుకున్న పరిస్థితులు లేవని ఎన్‌డిఎ నేతలు పేర్కొన్నారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, శాంతి భద్రతలను పునరుద్ధరించాలని కోరుతూ గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్‌ను ఎన్‌డిఎ నేతలు వర్ల రామయ్య, లంకా దినకర్, చల్లపల్లి శ్రీనివాసరావు, బోండా ఉమామహేశ్వరరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, జంగా కృష్ణమూర్తి బుధవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే వైసిపి దాడులకు తెగబడుతోందన్నారు. పోలీసులే పలుచోట్ల హింసను ప్రేరేపించారని ఆరోపించారు. ఎంపిగా పోటీ చేసిన అనిల్‌కుమార్ యాదవ్ అరాచకాలు అన్నీ ఇన్నీ కావని, ఎన్నికల ముందు నుంచే గ్రామాల్లోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేశారన్నారు.

సుందరయ్యగారి 39వ వర్ధంతి సందర్భంగా అధ్యయనం కోసం పుస్తకాలు

30 శాతం ప్రత్యేక తగ్గింపుతో

సుందరయ్యగారి రచనలు

1. వీరతెలంగాణా విప్లవ పోరాటం గుణపాఠాలు 400/-
2. సుందరయ్య రచనల సంకలనం 50/-
3. సుందరయ్య ఆత్మ కథ 270/-
4. విశాలాంధ్రలో ప్రజారాజ్యం 150/-
5. భారతదేశంలో విప్లవ సాధనపట్ల మార్క్సిస్టు పార్టీ అవగాహన 10/-
6. భూ సమస్యలపై అవగాహన, గంగా, కావేరికాలువ, తదితర సమస్యలు 10/-
7. Telangana People's Struggle and Its Lessons (Original Pirce - 695/-) 300/-

ఇతర రచనలు

1. సుందరయ్య స్మారకోపన్యాసాలు - ఎస్‌వికె, హైదరాబాద్ ప్రచురణ 120/-
2. వామపక్ష సాంస్కృతిక వారసత్వం - వకుళాభరణం రామకృష్ణ 20/-
3. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రచురణ 10/-
4. స్ఫూర్తి శిఖరం (దీర్ఘకవిత) - కె.ఆనందాచారి 20/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కర్నూలు

ఎగిసిన భారత వాణిజ్య లోటు

- ఏప్రిల్‌లో 19.1 బిలియన్ డాలర్లుగా నమోదు
- దిగుమతుల్లో 10% పెరుగుదల
- బంగారం భారీగా రాక
- ఎగుమతులు డీలా..

న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో భారత సరుకులకు డిమాండ్ తగ్గుతోంది. మరోవైపు దేశ దిగుమతులు మాత్రం అమాంతం పెరుగుతున్నాయి. దీంతో భారత వాణిజ్య లోటు ఎగిసి పడుతోంది. ప్రస్తుత ఏడాది ఏప్రిల్‌లో సరుకుల వాణిజ్య లోటు 19.1 బిలియన్ డాలర్లకు చేరిందని వాణిజ్య శాఖ సెక్రటరీ సునీల్ బర్త్వాల్ బుధవారం తెలిపారు. ఇంతక్రితం మార్చిలో 15.6 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకుంది. కాగా.. గడిచిన ఏప్రిల్‌లో భారత ఎగుమతులు కేవలం 1.06 శాతం పెరిగి 34.99 బిలియన్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే నెలలో 34.62 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. ఇదే సమయంలో 49.06 బిలియన్లుగా ఉన్న దిగుమతులు మాత్రం.. 2024 ఏప్రిల్‌లో మాత్రం 10 శాతం ఎగిసి 54.09 బిలియన్లకు చేరాయని ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. "కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ గణంకాలు బాగున్నాయి. ఏడాది మొత్తం ఇలాగే కొనసాగాలని ఆశిద్దాం." అని భర్త్వాల్ పేర్కొన్నారు. 2024 మార్చిలో ఎగుమతులు స్వల్పంగా తగ్గి 41.68 బిలియన్లుగా నమోదయ్యాయి.

పసిడి దిగుమతులు రెట్టింపు..

పసిడి ధరలు ఎగిసిపడుతున్నప్పటికీ.. ఆ లోహం దిగుమతులు అమాంతం పెరిగాయి. గడిచిన నెలలో బంగారం దిగుమతులు రెట్టింపు అయ్యాయి. 2024 మార్చిలో 1.53 బిలియన్ డాలర్ల పసిడి దిగుమతులు నమోదు కాగా.. ఏప్రిల్‌లో 3.11 బిలియన్ డాలర్లకు ఎగిశాయి. మార్చిలో 17.23 బిలియన్లుగా ఉన్న చమురు దిగుమతులు.. ఏప్రిల్‌లో 16.46 బిలియన్లుగా నమోదయ్యాయి.

బంగారం దిగుమతులు పెరగడం పొరపాటేమీ కాదని.. సగటు ట్రెండ్‌తో సరిపోతుందని వాణిజ్య కార్యదర్శి బార్త్వాల్ పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ వైరుధ్యాల మధ్య అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరగడం సాధారణమేనని అన్నారు. ముఖ్యంగా అనిశ్చితులకు ప్రతిస్పందనగా ప్రపంచవ్యాప్తంగా అనేక సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వలను పెంచుకుంటున్నాయని తెలిపారు.

మార్చితో ముగిసిన ఏడాదిలో భారత విదేశీ మారకం నిల్వల్లో బంగారం వాటా 8.15 శాతానికి చేరింది. సెప్టెంబర్‌లో పసిడి వాటా 7.37 శాతంగా ఉంది. కాగా.. ఏప్రిల్‌లో భారత సర్వీసు ఎగుమతులు 29.57 బిలియన్లుగా, దిగుమతులు 16.97 బిలియన్లుగా నమోదయ్యాయి. మార్చిలో సర్వీసు సెక్టార్ ఎగుమతులు 15.84 బిలియన్ డాలర్లుగా ఉండగా.. దిగుమతులు 15.84 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి.

రాని బాకీలపై బ్యాంకుల ఆందోళన

- రాష్ట్ర ప్రభుత్వానికి మొర

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ప్రభుత్వ గ్యారంటీతో పలు పథకాలకు రుణాలు అందిస్తున్న బ్యాంకుల్లో రానిబాకీలపై ఆందోళన పెరుగుతోంది. నేరుగా ప్రభుత్వ ప్రాయోజిత పథకాలతోపాటు, ఇతర రంగాల్లో ఇస్తున్న ఆర్థికసాయంపైనే రానిబాకీలు భారీగా ఉంటున్నట్లు బ్యాంకర్లు చెబుతున్నారు. మొత్తం రుణ సాయంలో రానిబాకీల శాతం తక్కువగానే కనిపిస్తున్నప్పటికీ, ఆ మొత్తం వేల కోట్లలోనే ఉందని సమాచారం. దీనిపై కొన్నేళ్లుగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తున్నా ఫలితం ఉండటం లేదని సమాచారం. తాజాగా ఐదేళ్ల కాలానికి బ్యాంకులు చెబుతున్న గణాంకాల మేరకు రుణాలు రూ. 8.11 లక్షల కోట్లు ఉండగా, నాన్ పర్ఫార్మింగ్ అసెట్ల (ఎన్‌పిఎ) ఖాతాలో 20 వేల కోట్ల రూపాయలు ఉన్నట్లు తేలింది. 2019లో రూ14,409 కోట్లుగా ఉన్న రానిబాకీలు 2022-23 నాటికి 18,911 కోట్లకు చేరుకోగా, గత ఆర్థిక సంవత్సరానికి 20 వేల కోట్లు దాటాయి. ఇందులో ప్రభుత్వ పథకాలకు సంబంధించి రూ.1469 కోట్లు ఉన్నాయి. వ్యవసాయ రంగానికి ఇచ్చిన రుణాల్లో రూ. 6,746 కోట్లు, ఎంఎస్‌ఎంఇకి ఇచ్చిన రుణాల్లోరూ. 6,171 కోట్లు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చిన రుణాల్లో 4,056 కోట్లు రానిబాకీలుగా ఉన్నాయి. అలాగే మొత్తం రానిబాకీల్లో ప్రాధాన్యతా రంగానికి ఇచ్చిన రుణాల్లోరూ. 13,904 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలోరూ. 6,359 కోట్లు రానిబాకీలుగా ఉన్నట్లు బ్యాంకర్లు చెబుతున్నాయి. అలాగే గృహనిర్మాణంలో రూ.561 కోట్లు, విద్యారంగంలో రూ. 105 కోట్లు, స్వయం సహాయ సంఘాలకు ఇచ్చిన రుణాల్లో రూజ197 కోట్లు ఎన్‌పిఎ ఖాతాలకు చేరినట్లు బ్యాంకర్లు చెబుతున్నారు. వీటిపై తాజాగా రాష్ట్ర ఆర్థికశాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి కూడా బ్యాంకర్లు లేఖ రాసారు. ప్రతియేటా పెరుగుతున్న ఈ బకాయిలపై దృష్టి సారించి రికవరీలు ఎక్కువగా ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

భారత్‌లో మొబైల్ ఛార్జీలు పెరగాల్సిందే..!

- మూడే టెల్కోలు చాలు..
- ఎయిర్‌టెల్ సిఇఒ గోపాల్ విట్టల్

న్యూఢిల్లీ : ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలు ముగియగానే మొబైల్ ఫోన్ రీచార్జ్ బాదుడు షురూ కానుందని వచ్చిన రిపోర్టులకు భారతీ ఎయిర్‌టెల్ సిఇఒ గోపాల్ విట్టల్ వ్యాఖ్యలు బలం చేకూర్చాయి భారత్‌లో మొబైల్ ఛార్జీలు పెరగాల్సిన అవసరం ఉందని గోపాల్ విట్టల్ అన్నారు. ఇతర దేశాలతో పోల్చితే భారత్‌లోనే టెలికం టారీఫ్‌లు తక్కువగా ఉన్నాయన్నారు. ప్రస్తుత సమయంలో వినియోగదారుడి నుంచి సగటు రాబడి (ఎఆర్‌పియు) రూ.300కు చేరాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రూ.200 పైన ఎఆర్‌పియు ఉందన్నారు. ప్రపంచంలోనే ఇది తక్కువన్నారు. భారతీ ఎయిర్‌టెల్ మార్చి త్రైమాసికం ఫలితాల వెల్లడి అనంతరం బుధవారం గోపాల్ విట్టల్ మాట్లాడుతూ.. పెట్టుబడికి తగిన ప్రతిఫలం పెరగాలంటే టారిఫ్‌లు పెరగాల్సిన అవసరం ఉందన్నారు. 5జి పెట్టుబడులకు ప్రతిఫలం తక్కువగానే ఉందన్నారు. ఇటీవల వొడాఫోన్ ఐడియా రూ.18,000 కోట్ల ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ నిధుల సమీకరణ స్వాగతించదగ్గ పరిణామమని అన్నారు. భవిష్యత్‌లో ఆ సంస్థకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నానని తెలిపారు. దేశంలో మూడు బలమైన ప్రయివేటు టెలికం ఆపరేటర్లతో సేవలు సరిపోతాయని అన్నారు. దీంతో పరోక్షంగా బిఎస్‌ఎన్‌ఎల్‌కు ఎసరు పెట్టాలని సంకేతాలు ఇవ్వడం గమనార్హం.

ప్రస్తుత ఎన్నికల ఫలితాల తర్వాత ఛార్జీల పెంపునకు టెలికం కంపెనీలు ప్రణాళికలు వేస్తున్నాయని బ్రోకరేజీ సంస్థ ఆక్సిస్ కాపిటల్ ఓ రిపోర్ట్‌లో తెలిపిన విషయం తెలిసిందే. ప్రస్తుత ధరలపై 25 శాతం వరకు ధరలు పెంచాలని యోచిస్తున్నాయి. టెలికం పరిశ్రమలో పోటీ, టెక్నాలజీ కోసం పెట్టుబడులు పెరిగాయనే సాకుతో ప్రస్తుత ప్రభుత్వ మద్దతుతో టారిఫ్ ధరల పెంపునకు ప్లాన్లు వేస్తున్నాయని వెల్లడించిన విషయం తెలిసిందే.

ఆర్థిక సంవత్సరం 2023-24లో భారతీ ఎయిర్‌టెల్ నికర లాభం రూ.7,467 కోట్లుగా నమోదయ్యింది. మరోవైపు ఆదాయం 7.7 శాతం పెరిగి రూ.1,49,982 కోట్లకు చేరింది. మార్చి త్రైమాసికంలో రూ.2,072 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గడిచిన మార్చి త్రైమాసికంలో ఒక్కో వినియోగదారుడిపై కంపెనీకి సగటు రాబడి 8 శాతం పెరిగి రూ.193 నుంచి రూ.209కు చేరిందని గోపాల్ విట్టల్ తెలిపారు. మార్చి ముగింపు నాటికి 7.2 కోట్ల 5జి వినియోగదారులకు ఉన్నారని.. ప్రతీ నెల 20-25 లక్షల మంది కొత్త వినియోగదారులను జోడించుకుంటున్నట్లు పేర్కొన్నారు. 5జి ప్లాన్లలకు ఉచిత డాటాను అందించడం ద్వారా ఎఆర్‌పియు తగ్గుతుందన్నారు. 4జి ధరలోనే ఉచితంగా 5జి డాటా పొందుతున్నారని అన్నారు. దీంతో ఆయన 5జికి ప్రత్యేక ప్లాన్లు ఉండాలని సంకేతాలు ఇచ్చినట్లు స్పష్టమవుతోంది. అదే జరిగితే వినియోగదారులపై మరింత భారం పడనుంది.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్మకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర. సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73893125	లింగాలదిన్నె మురళీకృష్ణ	26-12-22	41000	0473-నెల్లూరు	23-05-2024 3.30 PM
2	73869260	లింగాలదిన్నె మురళీకృష్ణ	14-12-22	15700	0473-నెల్లూరు	23-05-2024 3.30 PM
3	73825956	ఎస్ మొహమ్మద్ అబ్దుల్లా	22-11-22	154000	0742-కర్నూలు	23-05-2024 3.30 PM
4	74032225	మునుపతి కళావతి	02-03-23	35000	1023-ఒంగోలు	27-05-2024 3.30 PM
5	74016442	చెల్లబోయిన ప్రదీప్ కుమార్	23-02-23	28300	1033-చిన్నమిరం	23-05-2024 3.30 PM
6	73542255	దాసరి నరసింహారావు	26-05-22	115000	1624-పిడుగురాళ్ల	23-05-2024 3.30 PM
7	73668314	ఎం మోహన్‌బాబు	22-08-22	109000	2025-రాయదుర్గం	23-05-2024 3.30 PM
8	73870906	దొంతగాని లింగమ్మ	15-12-22	210000	2259-మాచెర్ల	23-05-2024 3.30 PM
9	73489597	జరపాల హెచ్ రావు నాయక్	20-04-22	157400	2259-మాచెర్ల	23-05-2024 3.30 PM
10	74146921	అంబవరం ప్రతాప్ రెడ్డి	26-04-23	214500	2275-బద్వేల్	24-05-2024 3.30 PM
11	73985679	దిరశాంత లక్ష్మీదేవి	09-02-23	16000	2275-బద్వేల్	24-05-2024 3.30 PM
12	74032598	బోయ చిరంజీవి	03-03-23	143000	2280-కళ్యాణదుర్గ్	23-05-2024 3.30 PM
13	73713225	పట్నాల ప్రదీప్	16-09-22	49000	2383-పాలకొల్లు	23-05-2024 3.30 PM
14	74870965	దైవాల తిరుపతి వేంకటేశ్వరులు	30-01-24	95900	2392-చీరాల	28-05-2024 3.30 PM
15	74583096	గేరా చైతన్య	05-10-23	36000	2412-పొన్నూరు	28-05-2024 3.30 PM
16	73988252	నర హరి కిరణ్	10-02-23	299500	2437-చిలకలూరిపేట	24-05-2024 3.30 PM
17	73953413	గుడికందుల సందీప్	24-01-23	33000	2437-చిలకలూరిపేట	24-05-2024 3.30 PM
18	74010710	కంసాలి లోకేశ్ ఆచారి	23-02-23	190000	2438-యెమ్మిగనూరు	24-05-2024 3.30 PM
19	72915195	ఎ సురేష్ బాబు	09-02-21	61900	2477-తెనాలి	24-05-2024 3.30 PM
20	74515439	శ్రీవత్సం మురళి	07-09-23	90000	2703-KT రోడ్డు-తిరుపతి	24-05-2024 3.30 PM
21	73965931	కె పద్మనాభం	01-02-23	55000	2703-KT రోడ్డు-తిరుపతి	24-05-2024 3.30 PM
22	74002121	ఎం అశ్వినికుమార్ రెడ్డి	16-02-23	34000	2703-KT రోడ్డు-తిరుపతి	24-05-2024 3.30 PM
23	74525100	గంప రాకేష్	12-09-23	61000	2911-కోడూరు	24-05-2024 3.30 PM
24	74016040	పోలోజు రాజ్‌కుమార్	24-02-23	70600	3034-జంగారెడ్డిగూడెం	23-05-2024 3.30 PM
25	74371167	పడాల విజయ్ కుమార్	15-07-23	77500	3326-పిఠాపురం	24-05-2024 3.30 PM
26	73940294	పడాల విజయ్ కుమార్	18-01-23	27500	3326-పిఠాపురం	24-05-2024 3.30 PM
27	74188242	మందా చిన్నారావు	11-05-23	63500	4520-లంకెలపాలెం	23-05-2024 3.30 PM
28	74009608	కోదాడ వెంకటేశులు	20-02-23	102000	4890-కొమరిపాలెం	24-05-2024 3.30 PM
29	74244130	నక్కా వరప్రసాద్	01-06-23	32000	4890-కొమరిపాలెం	24-05-2024 3.30 PM
30	74246779	పిల్లా సత్తిబాబు	01-06-23	30200	5138-గజపతినగరం	23-05-2024 3.30 PM
31	74009852	దిమ్మిలి వీరేష్	20-02-23	70200	5140-అన్నవరం దేవస్థానం	27-05-2024 3.30 PM
32	74043415	కొత్తపల్లి మురళి కృష్ణంరాజు	08-03-23	197500	7452-అత్తిలి	23-05-2024 3.30 PM
33	74348353	తాడికొండ షణ్ముఖ ఆదిత్య	06-07-23	48000	7762-గొల్లగూడెం-తాడేపల్లిగూడెం	24-05-2024 3.30 PM
34	74427703	మొల్లి నాగదుర్గ	03-08-23	71200	8155-జగ్గంపేట	24-05-2024 3.30 PM
35	74440452	శీలం శ్రీనివాసరావు	08-08-23	60000	8219-మోరంపూడి జంక్షన్ రాజమండ్రి	27-05-2024 3.30 PM
36	73333637	జి హిమ గిరి	03-12-21	73000	8282-చిత్తూరు టౌన్	24-05-2024 3.30 PM

ఈ వేలం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన నిర్వహించబడుతుంది మరియు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపుకు సంబంధించి ఎటువంటి ప్రాతినిధ్యాలు లేదా వారెంటీలు ఎట్టి పరిస్థితుల్లో బ్యాంకు ఇవ్వదు మరియు ఇవ్వబోదు. తాము ఇవ్వజూపిన విలువ మొత్తాన్ని బిడ్లు రూపంలో దాఖలు చేయడానికి ముందు సదరు బంగారు ఆభరణాల నాణ్యత, స్వచ్ఛత, క్యారెట్ విలువ, బరువు లేదా మదింపు గురించి తమకు తాము ధృవీకరించుకోడం, పరిశీలించుకోడం మరియు సంతృప్తి చెందడం మొదలగు అంశాలు కొనుగోలుదారుల యొక్క ఏకైక మరియు సంపూర్ణ బాధ్యత. వేలం నిర్వహించడానికి నిర్దేశించిన సమయానికి 45 నిమిషాల ముందు వేలందారులు తమ సొంత ఖర్చు మరియు వ్యయంతో, వేలం జరిగే చిరునామాలో నిపుణుల సలహాతో కానీ లేకుండా కానీ బంగారు ఆభరణాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవచ్చు. బ్యాంకు సముచితం అని భావించి నిర్ధారించిన కనీస రిజర్వు ధరకు లోబడి వేలం నిర్వహించబడుతుంది. బ్యాంక్ తన అభీష్టానుసారం విధించటానికి సబబుగా భావించే అదనపు నిబంధనలు మరియు షరతులకు లోబడి సదరు వేలానికి సంబంధించిన వేలం ప్రక్రియ మరియు అమ్మకం (ఒకవేళ ఉంటే) నిర్వహించబడుతుంది. ఒకవేళ పైన పేర్కొన్న రుణగ్రహీత(లు), ఋణ ఒప్పందం ప్రకారం బ్యాంకుకు చెల్లించాల్సిన తన వ్యక్తిగత ఋణ ఖాతా లోని ఋణం మొత్తాన్ని వేలానికి ముందు చెల్లిస్తే, తదుపరి నోటీసు లేకుండా, సదరు ఋణానికి సంబంధించి తనఖా పెట్టిన ఆభరణాలు వేలం నుండి ఉపసంహరించబడతాయి. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా మరియు ఎటువంటి కారణం చూపకుండా వేలాన్ని వాయిదా వేయడం లేదా రద్దు చేయడం మరియు ఎటువంటి కారణం చూపకుండా ఏదైనా ఒక బిడ్డును కానీ లేదా అన్ని బిడ్లను కానీ రద్దు చేయడం లేదా తిరస్కరించడం వంటి సంపూర్ణ విచక్షణాధికారాలు బ్యాంకు అధీకృత అధికారి కలిగియున్నారని తెలియచేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 16-05-2024

అధీకృత అధికారి
HDFC బ్యాంకు లిమిటెడ్

సంపాదకీయం

ఆందోళనకరం

సామాన్య ప్రజానీకంపై తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం ఏమాత్రం తగ్గకపోగా, పైపైకే ఎగబాకుతుండటం తీవ్ర ఆందోళనకరం. కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఏప్రిల్ నెలలో 8.70 శాతానికి చేరుకుంది. గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే 18 బేసిస్ పాయింట్లు, నెలవారీ రేటు ప్రాతిపదికన గత నెలతో పోలిస్తే 0.74 శాతం పెరుగుదల నమోదైంది. గడిచిన నాలుగు నెలల కాలంలో ఈ స్థాయిలో ఆహార ద్రవ్యోల్బణం నమోదు కావడం ఇదే మొదటి సారి. ఏప్రిల్ నెలలో దేశమంతా నెలకొన్న విపరీతమైన ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల ప్రభావం దీనికి అదనంగా చేరనుంది. మే నెలలో కూడా ఇప్పటి వరకు దాదాపుగా అదేరకమైన వాతావరణ పరిస్థితి కొనసాగుతుండటంతో గోధుమలతో పాటు, కూరగాయలు, పండ్లు, పాలు, పౌల్ట్రీ ఉత్పత్తుల ధరలు మరింత పెరుగుతాయని భావిస్తున్నారు. ఫలితంగా రానున్న రోజుల్లో ఆహార ద్రవ్యోల్బణం ఇంకా తీవ్రమవుతుందని, నిత్యావసర వస్తువుల ధరలు మరింతగా పెరిగి సామాన్యులకు పెనుభారంగా మారతాయన్న అంచనాలు కలవరానికి గురిచేస్తున్నాయి. నిజానికి నరేంద్రమోడీ నేతృత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుండి ఆహారవస్తువుల ధరలు పైపైకే చూస్తున్నాయి. 2023వ సంవత్సరం నవంబర్‌లో ఆహార ద్రవ్యోల్బణం మొదటిసారి 8శాతం దాటింది. అప్పటి నుండి ఇంకా పైపైకే దూసుకుపోతోంది గానీ, కిందకి దిగే సూచనలే కనిపించడం లేదు. నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరించిన కార్పొరేట్ అనుకూల, పేదల వ్యతిరేక ఆర్థిక విధానాలే దీనికి కారణం.

తాజా గణాంకాల ప్రకారం పట్టణ ప్రాంతంతో పోలిస్తే గ్రామీణ ప్రజలపై భారం మరింత ఎక్కువగా పడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల ద్రవ్యోల్బణం ఇప్పటికీ 5 శాతం కంటే ఎక్కువగా నమోదవుతోంది. ఏప్రిల్ నెల గణాంకాల్లో ఇది 5.43 శాతంగా ఉండగా, పట్టణ ప్రాంతాల్లో 4.11 శాతంగా నమోదైంది. గత సంవత్సరంతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఆహారధాన్యాల ధరలు 8.75 శాతం పెరగగా, పట్టణ ప్రాంతాల్లో ఈ పెరుగుదల 8.56 శాతంగా ఉంది. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలపై పెరుగుతున్న ఒత్తిడికి ఈ పరిస్థితే నిదర్శనం.

వ్యవసాయం సంక్షోభంలో చిక్కుకుని సతమతమవుతుండగా, కనీస మద్దతు ధరల కోసం రైతాంగం ఏళ్లతరబడి పోరాడాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఉపాధి హామీ చట్టం ఊపిరి తీసేలా ఏటికేడాది కేంద్ర ప్రభుత్వం నిధులను దిగ్గోస్తోంది. ఫలితంగా గ్రామీణ భారతం గతంలో ఎన్నడూ లేని విధంగా ఉసూరుమంటోంది!

మార్చి నెలతో పోలిస్తే తృణధాన్యాల ధరలు 8.63శాతం, పండ్లు 5.22,నూనెలు 9.43, మాంసం-చేపల ధరలు 8.17శాతం మేర పెరిగాయి. కూరగాయలు, వంటనూనెల ధరలు వరుసగా రెండు నెలల్లోనూ (మార్చి, ఏప్రిల్)27.8, 16.8 శాతం మేర పెరగడం సామాన్యుడి జేబుకి పడిన చిల్లుకు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ , ధరల పర్యవేక్షణ విభాగం విడుదల చేసిన నివేదిక ప్రకారం గత సంవత్సరం మే నెలతో పోలిస్తే ఈ ఏడాది మే నెలలో బియ్యం ధరలు సగటున 14.3శాతం పెరిగాయి. గోధుమల ధరలు 6.4శాతం ఎక్కువగా ఉన్నాయి. తృణధాన్యాల ధరలు సమీప కాలంలో తగ్గే అవకాశం లేదు. కూరగాయలు, నూనెల ధరలు రెండంకెల స్థాయిలో పెరుగుదలను కొనసాగిస్తాయి. మరోవైపు హోల్‌సేల్ ధరల సూచి కూడా పైపైకే వెడుతోంది. టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 1.26 శాతానికి పెరిగింది. వాణిజ్య మంత్రిత్వశాఖ గణాంకాల ప్రకారం 13 నెలల్లో ఇదే అత్యధికం. ఈ నివేదిక ప్రకారం ఉల్లిపాయలు, ఆలుగడ్డల ధరలు కూడా రానున్న రోజుల్లో మరింత పెరగనున్నాయి. కీలకమైన ఈ అంశాల నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి మోడీ ప్రభుత్వం తన పాలనా కాలమంతా ఎన్నో టక్కుటమార విద్యలను ప్రదర్శించింది. ఎన్నికల సమయంలో ఆ జిత్తులు పనిచేయలేదని, ప్రజలు తమ నిత్య జీవిత అనుభవం నుండే స్పందిస్తున్నారన్న సంకేతాలు దేశవ్యాప్తంగా వస్తున్నాయి. కార్పొరేట్ అనుకూల విధానాల నుండి ప్రజానుకూల ప్రత్యామ్నాయ విధానాల వైపు దేశాన్ని మళ్లించడమే ధరాఘాతానికి శాశ్వత పరిష్కారం.

మంచి మాట

విముక్తి ప్రసాదించే వారంటూ ఎవరూ ఉండరు. ప్రజలే తమను తాము విముక్తి చేసుకుంటారు.

- చే గువేరా

విశ్లేషణ

సవాళ్ళు వదిలి సమస్యలపై దృష్టి పెట్టండి



ప్రత్యేకించి అధికార పార్టీ ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలపై కేంద్రీకరించడం లేదు. ఈ వేసవిలో మంచి నీళ్ళు, విద్యుత్ కోత లేకుండా చూడడం చాలా అవసరం. ఇటీవల వర్షాలకు అసలే నాసిరకంగా ఉన్న రోడ్లు మరింత గుంతలు పడి అభివృద్ధిని వెక్కిరిస్తున్నాయి. ఫలితంగా ప్రమాదాలూ పెరుగుతున్నాయి. కూలీలు బలవుతున్నారు. సంక్షేమ పథకాలకు (డిబిటి) బటన్‌లు నొక్కి నాలుగైదు మాసాలైనా ఇంత వరకు పేదల అకౌంట్‌లోకి డబ్బులు పడలేదు. వారి సొమ్ము వారికందించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. దానికి బదులుగా ఏ కాంట్రాక్టరుకు ఎంత కట్టబెట్టాలని రెండు పక్షాలు పోటీలు పడి ఆలోచిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. చంద్రగిరి, మాచర్ల, తాడిపత్రి తదితర నియోజకవర్గాల్లో ఆధిపత్య పోరు వీధి పోరాటాల కింద మారిపోయింది. మహిళలు, పిల్లలు సైతం ఈ ఘర్షణల్లో బాధితులవుతున్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైంది. రెండు పక్షాలు పోటీలు పడి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఘర్షణలు సృష్టిస్తున్నాయి. దానికి బదులు రాష్ట్రాభివృద్ధికి ప్రపంచ దేశాల అనుభవాలపై అన్వేషణ సాగిస్తే ఫలితాలొస్తాయి. ప్రశాంత వాతావరణాన్ని కల్పించి సమస్యల పరిష్కారానికి పోటీలు పడి ఆలోచిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది. టిడిపి, వైసిపిలు బిజెపితో వున్నంతకాలం రాష్ట్రానికి మేలు జరగదు.

మే 13తో ఎన్నికల రణరంగం ముగిసింది. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పారింది. మొదటిసారి ఓటర్లు తాగడం కూడా ఎన్నికలతోనే అలవాటు చేసుకుంటున్నారు. ఆ రకంగా కొత్త తరాన్ని మత్తులో ముంచుతున్నారు. మతం, కులం, ఉపకులం, తెగలు, ఉపతెగల పేరుతో ప్రజల మధ్య ద్వేష భావాలు పెరిగాయి. ప్రజలకు ముందుండాల్సిన కార్మికవర్గం కూడా ఈ చీలికల్లో కొట్టుకుపోతున్నది. జూన్ 4 లెక్కింపు తరువాత జయాపజయాలు తెలుస్తాయి. ఈలోగా అధికార, ప్రధాన ప్రతిపక్షాలు సవాళ్ళు, అడ్డుసవాళ్ళతో వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. ప్రత్యేకించి అధికార పార్టీ ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలపై కేంద్రీకరించడం లేదు. ఈ వేసవిలో మంచినీళ్ళు, విద్యుత్ కోత లేకుండా చూడడం చాలా అవసరం. ఇటీవల వర్షాలకు అసలే నాసిరకంగా ఉన్న రోడ్లు మరింత గుంతలు పడి అభివృద్ధిని వెక్కిరిస్తున్నాయి. ఫలితంగా ప్రమాదాలూ పెరుగుతున్నాయి. కూలీలు బలవుతున్నారు. సంక్షేమ పథకాలకు (డిబిటి) బటన్‌లు నొక్కి నాలుగైదు మాసాలైనా ఇంత వరకు పేదల అకౌంట్‌లోకి డబ్బులు పడలేదు. వారి సొమ్ము వారికందించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. దానికి బదులుగా ఏ కాంట్రాక్టరుకు ఎంత కట్టబెట్టాలని రెండు పక్షాలు పోటీలు పడి ఆలోచిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. చంద్రగిరి, మాచర్ల, తాడిపత్రి తదితర నియోజకవర్గాల్లో ఆధిపత్య పోరు వీధి పోరాటాల కింద మారిపోయింది. మహిళలు, పిల్లలు సైతం ఈ ఘర్షణల్లో బాధితులవుతున్నారు. ప్రజలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైంది. రెండు పక్షాలు పోటీలు పడి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఘర్షణలు సృష్టిస్తున్నాయి. దానికి బదులు రాష్ట్రాభివృద్ధికి ప్రపంచ దేశాల అనుభవాలపై అన్వేషణ సాగిస్తే ఫలితాలొస్తాయి. ప్రశాంత వాతావరణాన్ని కల్పించి సమస్యల పరిష్కారానికి పోటీలు పడి ఆలోచిస్తే ప్రజలకు మేలు జరుగుతుంది.

వి. శ్రీనివాసరావు

టిడిపి, వైసిపిలు బిజెపితో వున్నంతకాలం రాష్ట్రానికి మేలు జరగదు

ఇప్పటికి నాలుగు దశల ఎన్నికలు పూర్తయ్యాయి. మన రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఒకేసారి జరగడం వల్ల ఎక్కువ మంది దృష్టి రాష్ట్రంపైనే కేంద్రీకరించడం కన్పిస్తున్నది. ఈ క్రమంలో జాతీయ రాజకీయాల ఎజెండా పక్కకు పోయింది. రాష్ట్రంలో ఎవరు గెలిచినా రేపు మోడీ మరల గద్దెనెక్కితే ఆ పల్లకినే మోస్తారు. దానివల్ల రాష్ట్రానికి ఒరిగేదేమీలేదని ఈ పదేళ్ళ అనుభవం. మూడోసారి మోడీని గద్దెనెక్కించడానికి రకరకాల ప్రయత్నాలు సాగుతున్నాయి. మన రాష్ట్ర రాజకీయ సమీకరణలో అధికార వైసిపిని దెబ్బ తీయడానికి టిడిపి బిజెపి సరసన చేరింది. ఇది తక్షణం వారికి కొంత ప్రయోజనం కలిగించినప్పటికీ రానున్న కాలంలో మన రాష్ట్ర భవిష్యత్ ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఎన్నికల అనంతరం బయటకి వచ్చే వీలు లేకుండా తెలుగుదేశం ఎన్డీయేలో చేరడం వల్ల రాష్ట్రానికి జరిగే హాని అంతా ఇంతా కాదు. కేంద్రంలో వచ్చే ఎన్డీయే ప్రభుత్వం తమపై ఆధారపడాల్సి వస్తుందని వైసిపి, టిడిపి పార్టీలు రెండూ ఆశాభావంతో ఉన్నాయి. బలహీనమైన బిజెపి కేంద్రంలో రావాలని వారిద్దరూ కోరుకుంటున్నారు. అసలు బిజెపియే అధికారంలోకి రాకూడదని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారు. వైసిపి, టిడిపి శ్రేణుల్లోనూ ఇలాంటి అభిప్రాయం బలంగా ఉంది. ప్రజల మనోభావాలను గౌరవించి బిజెపిని అడ్డుకుంటే ఈ పార్టీలకూ జాతీయ స్థాయిలో గౌరవం పెరుగుతుంది. వారి పార్టీలు నిలదొక్కుంటాయి. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటికన్నా నాలుగు దశల పోలింగ్ అనంతరం బిజెపి అత్యంత బలహీనమైన స్థానంలోకి వెళ్ళిపోతున్నదని అందరికీ అర్థమవుతున్నది. షేర్ మార్కెట్ గ్రాఫ్ సైతం దిగిపోతున్నది. మోడీ మాటల్లో తడబాటు కనిపిస్తున్నది. నిరాశా నిస్పృహల్లో మతం పేరుతో దేశ ఐక్యత, సమైక్యతకు తూట్లు పొడుస్తున్నారు. ఒక ప్రధాని ఇంతగా దిగజారి మాట్లాడిన ఘటనలు ముందెన్నడూ లేవు. మోడీ ముందు హిట్లరైనా, నెతన్యాహు అయినా సాటి రారు. అబద్ధాల ప్రచారంలో 100 మంది గోబెల్స్ కూడా మోడీ ముందు దిగదుడుపే.

అబద్ధాల ఫ్యాక్టరీలో అభివృద్ధి బలి

మోడీ అబద్ధాల ఫ్యాక్టరీలో సత్యం బలైపోతున్నది. మోడీని ఆదర్శంగా తీసుకున్న వైసిపి, టిడిపిలు కూడా ఆ బాటనే నడుస్తున్నాయి. మోడీ గ్యారెంటీ పేరుతో మన రాష్ట్రానికి ఏమి చేయబోతారో చెప్పిన తీరు చూస్తుంటే జనం ముక్కున వేలేసుకోవాల్సిందే. ఈ పదేళ్ళలో చేసిన అన్యాయాలు జనం మర్చిపోలేదు. వైసిపి, టిడిపిలు మర్చిపోయినట్లు నటిస్తున్నాయి. ప్రత్యేక హోదా, విభజన హామీలపై ఈ పార్టీలు నోరు మెదపడం లేదు. ఈ ఎన్నికల్లో రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం గురించి బల్ల గుద్ది వాదిస్తున్న బిజెపి మాటల్ని రాష్ట్ర ప్రజలు విశ్వసించరు. కానీ మెజారిటీ రాష్ట్ర ప్రజలకు ప్రాతినిధ్యం వహించే వైసిపి, టిడిపిలు బిజెపి విద్రోహం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. పైగా మోడీ విజనే తన విజన్ అన్నట్లుగా చంద్రబాబు చెప్తుంటే మోడీ విజన్‌కు అసలైన వారసుణ్ణి తానే అన్నట్లుగా జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతున్నారు. ఈ పదేళ్ళలో రాష్ట్రంలో కేంద్రం ఎన్ని ఫ్యాక్టరీలు పెట్టిందో, ఎంత మందికి ఉద్యోగాలిచ్చిందో ఒక్క ఉదాహరణ కూడా బిజెపి నాయకులు చెప్పలేకపోయారు. మోడీ మూడు సార్లు రాష్ట్రానికొచ్చి 17 కేంద్ర సంస్థల్ని దానం చేసినట్లుగా పదే పదే ప్రచారం చేసుకున్నారు. కానీ అందులో అత్యధిక భాగానికి కనీసం సొంత భవనాలు కూడా లేని వాస్తవాన్ని దాచిపెట్టారు. పోలవరం నిర్వాసితులను గోదాట్లో ముంచారు. రాజధాని అమరావతి నిర్మాణం త్రిశంకు స్వర్గంలో ఉంది. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణపై ఈ మూడు పార్టీలు మౌనం పాటించాయి. కడప ఉక్కు గురించి ప్రస్తావనే లేదు. అదానీకోసం పెట్టిన ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రాజెక్టుల గురించి మాత్రం పదేపదే గొప్పలు చెప్పుకున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏ గ్రామానికీ రోడ్డు, మంచినీరు, విద్యా, వైద్య సౌకర్యాలు లేకపోయినా రూ.525 కోట్లతో ఏజెన్సీ సంపదను తరలించుకుపోవడానికి విజయనగరం నుండి ఏజెన్సీ మీదుగా రాజమండ్రి వరకు హైవే వేయడం వారి అభివృద్ధి నినాదం అసలు స్వరూపాన్ని వెల్లడిస్తున్నది.

ఈ ఎన్నికల్లో భూ హక్కుల రక్షణ చట్టంపై చర్చ జరిగింది. కానీ ఆ చట్టం తెచ్చినపుడు సిపిఐ(యం) మినహా మరెవరూ దాన్ని వ్యతిరేకించలేదు. ఆనాడు మౌనంగా ఉన్న టిడిపి ఇప్పుడు లొల్లి చేయడం ఎన్నికల కోసమే. ఈ చట్టం తెచ్చింది కార్పొరేట్లకు భూమి బదలాయించడానికే. అందుకే వారప్పుడు మాట్లాడలేదు. నాడు 2013 భూసేకరణ చట్టానికి సవరణ తెచ్చిన టిడిపి ఇప్పుడు ఆ సవరణ ఉపసంహరించుకోకుండా ల్యాండ్ టైటిలింగ్ చట్టం గురించి మాట్లాడటంలో నిజాయితీ లేదు. చంద్రబాబు తెచ్చిన సవరణలను జగన్ కూడా కొనసాగించి ఇప్పుడు టిడిపిని విమర్శించడంలో నిజాయితీ లేదు. అసలు నమూనా చట్టాన్ని రూపొందించి రాష్ట్రాలు అమలు చెయ్యాలని ఆదేశించింది మోడీ ప్రభుత్వమే.

తమ హయాంలో కియా ఫ్యాక్టరీని తీసుకు వచ్చామని తెలుగుదేశం ప్రచారం చేసుకుంది. కానీ ఈ ఫ్యాక్టరీలో మన రాష్ట్రం యువతకు ఎంత మందికి ఉద్యోగాలొచ్చాయో చెప్పలేదు. 75 శాతం స్థానికులకే ఉద్యోగాలిస్తామని జీవో తెచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ఆ తరువాత దాని అమలు ఊసే మర్చిపోయారు. విదేశీ పెట్టుబడులు తెచ్చి లక్షలాది ఉద్యోగాలిస్తామని నిరుద్యోగ యువతను భ్రమల్లో ముంచుతున్న వీరు ఇప్పటికే రాష్ట్రంలో ఎన్ని పరిశ్రమలు మూతపడ్డాయి? ఎంత మంది వీధిన పడ్డారో చెప్పడం లేదు. వచ్చే ఉద్యోగాలు తక్కువ, పనిచేసే జనం ఎక్కువ అవడంతో కనీస వేతనాలు డిమాండ్ చేయగలిగిన స్థితిలో కార్మికులు లేరు. పెట్టుబడికి మొదటి ప్రాధాన్యతనిస్తామని చెబుతున్న ఈ పార్టీలు కార్మికుల శ్రమకు కనీస వేతనాన్ని అమలు చేస్తామని మాత్రం చెప్పడం లేదు. సామాజిక పెన్షన్ పెంచుతామని పోటీలు పడుతున్న వీరు ఉద్యోగుల వేతనాలు పెంచుతామని, శ్రామికులకు భద్రత కల్పిస్తామని, బోనస్‌లు ఇప్పిస్తామని చెప్పడం లేదు. అంటే పెట్టుబడికి లాభాన్ని గ్యారెంటీ ఇచ్చే పార్టీలు సంపద సృష్టించే శ్రమకు న్యాయం చేస్తామని చెప్పడంలేదు.

సంక్షేమం ప్రజల హక్కు

సంక్షేమ కార్యక్రమాలు దండగని, ఉపాధి హామీ పథకం నిరుపయోగమని, వీటివల్ల జనం సోమరిపోతులు అవుతున్నారని ప్రత్యక్షంగా మైకుల్లో చెప్పే ధైర్యం లేకపోయినా ఆ యా పార్టీల నాయకులు ప్రయివేటుగా రోజూ అదే పనిగా ఊదరగొడుతూనే ఉన్నారు. సంక్షేమ కార్యక్రమాలు ఉచితాలు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇవి ప్రజల హక్కు. వారు పోగొట్టుకున్న సంపద. అందులో కొద్ది భాగం కంటితుడుపుగా సంక్షేమ కార్యక్రమాల పేరుతో తిరిగి ఇస్తున్నారు. అలా ప్రజలకు ఇవ్వకుండా మాడ్చితే కడుపుకోతతో తిరుగుబాటు చేస్తారన్న భయంతో ప్రపంచ బ్యాంకు లాంటి అంతర్జాతీయ సంస్థల సలహాతో వీటిని అమలు చేస్తున్నారు. వాటికి ముచ్చటగా తెలుగు పేర్లు పెట్టి తమవిగా బ్రాండ్లు వేసుకుంటున్నారు. ఒకే పథకానికి వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు పేర్లు ఉంటాయి. ఒకే పథకానికి రాష్ట్రంలో వివిధ పార్టీలు వేర్వేరు బ్రాండ్ల పేర్లు పెట్టుకుంటున్నాయి. అంతకు మించిన తేడా లేదు. కానీ ఈ కొద్దిపాటి పథకాల వల్ల ప్రజల ఆదాయం ఎంతో కొంత పెరిగి అది కొనుగోలు శక్తి పెంపుదలకు దారితీస్తుంది. సరుకుల అమ్మకాలు పెరిగి ఉత్పత్తి పెంపుదలకు దారితీస్తుంది. కొంతమందికైనా ఉపాధి పెరుగుతుంది. ఉపాధి హామీ చట్టం లాంటి పనుల ద్వారా కూలీలకు బేరమాడే శక్తి కలుగుతుంది. కూలీల వేతనాలు పెంచడానికి ఇష్టంలేని పెత్తందార్లు, భూస్వాములు ఈ పథకాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నారు. మన రాష్ట్రంలో ఈ రెండు పార్టీల గ్రామ నాయకత్వమంతా ఇలాంటి పెద్దమనుషుల చేతుల్లోనే ఉండడం వల్ల వారి మాటే వేదంగా చలామణి అవుతున్నది. ఈ చట్టాన్ని కొనసాగించి మెరుగు పర్చాలని వామపక్షాలు తప్ప మరెవరూ మాట్లాడడం లేదు. ఇదే మాదిరి పట్టణ ఉపాధి పథకాన్ని కూడా చేపట్టాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. జాతీయ స్థాయిలో వామపక్షాలు భాగస్వామిగా ఉన్న 'ఇండియా' వేదిక మాత్రమే ఉపాధి కార్మికులకు, స్కీం వర్కర్స్‌కు వేతనం పెంచుతామని హామీ ఇచ్చింది.

బలహీనపడుతున్న బిజెపి

బిజెపి రామమందిర నిర్మాణం మినహా ఈ పదేళ్ళలో సాధించిన ఘనకార్యమేమీ లేదని మోడీ మాటల్లోనే వెల్లడైంది. ఇలాంటి బిజెపికి బలమైన ఉత్తరాది రాష్ట్రాల్లోనే ఈ ఎన్నికల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, మధ్యప్రదేశ్, హర్యానా, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లోనే బిజెపికి ఎదురు గాలి వీస్తున్నది. పైకి డాంబికంగా 370-400 సీట్లు వస్తాయని గొప్పలు చెప్పుకుంటున్నా ఏ సర్వేలోనూ ఆఖరికి బిజెపిని బలపరిచే విశ్లేషకులు సైతం 250కి మించి రావని చెప్పాల్సిన పరిస్థితి. అందుకే బిజెపి నిస్పృహతో తెగబడి దేశ సమైక్యతకే చిచ్చుపెడుతున్నది. మన రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ఇప్పటి వరకు బిజెపి ఘోరాలను దాచిపెట్టి అపచారం చేశాయి. దీనివల్ల దేశానికి, ప్రజలకు హాని జరగడమేగాదు...ఆ పార్టీల అస్తిత్వానికి కూడా ప్రమాదం ముంచుకొస్తుంది. వివిధ రాష్ట్రాల్లో బిజెపితో జతకట్టిన వివిధ ప్రాంతీయ పార్టీల అనుభవం కూడా. అందుకే టిడిపి, వైసిపిలు తమ వైఖరిపై పునరాలోచించాలి.

ప్రజా పోరాటాలతోనే కమ్యూనిస్టుల పురోగమనం

ఎన్నికల ప్రక్రియ సాగుతుండగానే మన రాష్ట్రంలో అనేకచోట్ల కార్మికుల సమ్మెలు జరిగాయి. విజయనగరంలో మిమ్స్, రాజమండ్రిలో పేపర్ మిల్లు, గంగవరం పోర్టు కార్మికుల సమ్మెలు జయప్రదంగా జరిగాయి. దీర్ఘకాలంగా తాడేపల్లి ఎసిసి సిమెంట్స్ లాకౌట్‌లో ఉంది. కృష్ణపట్నం జెన్‌కో రక్షణకు ఇంజనీర్లు, కార్మికులు పోరాడుతున్నారు. అయినా మీడియాలో వీటి ప్రస్తావన ఎక్కడా కనిపించలేదు. వామపక్షాలు మినహా ఏ పార్టీ వీటి గురించి ప్రస్తావించలేదు. ఇలాంటి సమ్మెలు జరగకుండా చూసేందుకే ప్రధాన పార్టీలు కార్పొరేట్లకు హామీలిస్తున్నాయి. కార్మికుల పక్షాన నిలబడే కమ్యూనిస్టులను దెబ్బ తీయడానికి తప్పుడు ప్రచారాలు సాగిస్తున్నారు.

అనేక కారణాల వల్ల ఈ ఎన్నికల్లో కమ్యూనిస్టుల స్థితి బలహీనంగా ఉంది. పరిస్థితి ఇలాగే కొనసాగదు. ప్రపంచ వ్యాపితంగా పరిస్థితులు మారుతున్నాయి. సంక్షోభంలో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థపై యువతలో భ్రమలు తొలగుతున్నాయి. కమ్యూనిస్టు ఉద్యమ పురోగతికి నేపథ్యం తిరిగి ఏర్పడుతుంది. ఈ ఎన్నికల్లో సిపిఐ, సిపిఐ(యం) మధ్య ఎలాంటి వివాదాలు లేకుండా కలిసికట్టుగా ఎన్నికల క్యాంపెయిన్ చేపట్టాయి. మొదటిసారి ఈ రెండు పార్టీలతో పాటు సిపిఐ(యంఎల్) పార్టీలు వామపక్షాల పట్ల సానుకూల నిర్ణయం తీసుకున్నాయి. భవిష్యత్‌లో ఈ ఐక్యత మరింత బలపడుతుంది. బిజెపికి వ్యతిరేకంగా ఈ ఎన్నికల్లో అనేక మంది ప్రజాతంత్రవాదులు, రైతు, ప్రత్యేక హోదా సాధన నాయకులు వామపక్షాల్ని బలపరిచారు. వామపక్ష, ప్రజాతంత్ర శక్తుల ఐక్యత మాత్రమే దేశ ప్రజలకు ప్రత్యామ్నాయం చూపగలుగుతుంది.

/ వ్యాసకర్త సిపిఎం ఎ.పి రాష్ట్ర కార్యదర్శి /

అన్యాయమైన జైలు శిక్ష



ప్రబీర్‌ని ఇలా అక్రమంగా నిర్బంధించడం ఇదే మొదటిసారి కాదు. 48 ఏళ్ల క్రితం ఇదే ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసినప్పుడు ఆయనకు పాతికేళ్లు. అప్పుడు కూడా ఆయన ఎలాంటి నేరం చేయలేదు. పోలీసుల దగ్గర ఎలాంటి ఆధారాలూ లేవు. అయితే విచారణ కూడా లేకుండానే ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించారు. ఆ సమయంలో ప్రబీర్ ఢిల్లీ జెఎన్‌యు లో పిహెచ్‌డి విద్యార్థి. అయితే అప్పుడు దేశంలో ఎమర్జెన్సీ ఉంది.... ఇప్పుడు ప్రబీర్‌ను మళ్లీ జైలుకు పంపారు. ఏమీ మారలేదు. అసంతృప్తులను అణిచివేసేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడిన నాయకత్వం...చట్ట విరుద్ధమైనప్పటికీ ఆ ఆదేశాలను అమలు చేసేందుకు లొంగిపోయే అధికారులు... ఘటనలు పునరావృతం అవుతూనే వున్నాయి.

'న్యూస్ క్లిక్' ఎడిటర్ ప్రబీర్ పుర్కాయస్థను విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 'ఉపా' (యుఎపిఎ) కేసులో ప్రబీర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆరు నెలలకు పైగా జైలులో ఉన్న ప్రబీర్‌ను విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది.

ప్రబీర్‌ని ఇలా అక్రమంగా నిర్బంధించడం ఇదే మొదటిసారి కాదు. 48 ఏళ్ల క్రితం ఇదే ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసినప్పుడు ఆయనకు పాతికేళ్లు. అప్పుడు కూడా ఆయన ఎలాంటి నేరం చేయలేదు. పోలీసుల దగ్గర ఎలాంటి ఆధారాలూ లేవు. అయితే విచారణ కూడా లేకుండానే ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించారు. ఆ సమయంలో ప్రబీర్ ఢిల్లీ జెఎన్‌యు లో పిహెచ్‌డి విద్యార్థి. అయితే అప్పుడు దేశంలో ఎమర్జెన్సీ ఉంది.

ఎలాంటి అభియోగాలు, ఆధారాలు లేకుండా 74 ఏళ్ల వయసులో గత అక్టోబర్‌లో ప్రబీర్‌ను మళ్లీ పోలీసు కస్టడీలోకి తీసుకున్నప్పుడు దేశంలో ఎలాంటి ఎమర్జెన్సీ ప్రకటించలేదు. ప్రబీర్ అప్పుడు విద్యార్థి, కానీ నేడు ఆయన జర్నలిస్ట్, సైన్స్ ప్రచారకుడు, వామపక్ష వాది. ఈ రోజు వరకు ఏ మాత్రం తలొగ్గకుండా నికరంగా పోరాడుతున్న 'న్యూస్ క్లిక్' అనే మీడియా సంస్థకు వ్యవస్థాపక ఎడిటర్ కూడా.

శ్రీకుమార్ శేఖర్

నేటికి 48 సంవత్సరాల క్రితం, పాలక నాయకత్వం ఆయనను అరెస్టు చేసి జైలులో పెట్టింది. 1975లో ఎమర్జెన్సీ సమయంలో ప్రబీర్‌ను అక్రమంగా అరెస్టు చేయడంపై విచారణ జరిపిన జస్టిస్ జె.సి.షా కమిషన్ నాలుగు పేజీల నివేదికను విడుదల చేసింది. ప్రబీర్‌పై ఎలాంటి కేసు, వారెంట్ లేకుండా నిర్బంధించి, తప్పుడు పత్రాలతో అభియోగాలు మోపినట్లు షా కమిషన్ పేర్కొంది.

ప్రబీర్ పిహెచ్‌డి కోసం 1975లో ఢిల్లీ జెఎన్‌యు లోని స్కూల్ ఆఫ్ కంప్యూటర్ అండ్ సిస్టమ్స్ సైన్సెస్‌లో చేరారు. యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ సభ్యుడు అశోక్ లతా జైన్ బహిష్కరణకు వ్యతిరేకంగా క్యాంపస్‌లో నిరసన ప్రదర్శనలు జరుగుతున్న సమయమది. సెప్టెంబర్ 24న విద్యార్థులు తరగతులను బహిష్కరించారు. ప్రబీర్ కూడా అందులో పాల్గొన్నారు. సెప్టెంబర్ 25 కూడా సమ్మె కొనసాగింది. ఆ రోజు ఉదయం స్కూల్ ఆఫ్ లాంగ్వేజెస్ దగ్గర స్నేహితులు సరస్వతీ మీనన్, శక్తి కాక్, ఇంద్రాణి మజుందార్‌తో కలిసి లాన్‌లో కూర్చున్నారు ప్రబీర్.

అకస్మాత్తుగా, క్యాంపస్ గేటులోకి నల్ల అంబాసిడర్ కారు ప్రవేశించింది. కారులో ఉన్న నలుగురిలో ఒకడు దిగి దగ్గరకు వచ్చాడు. ప్రబీర్‌ను చూసి 'విద్యార్థుల సంఘం అధ్యక్షుడు దేవీప్రసాద్ త్రిపాఠి యేనా?' అని ప్రశ్నించాడు. కాదంటున్నా ప్రబీర్‌ని కారు దగ్గరకు ఈడ్చుకెళ్లాడు. ప్రబీర్ పక్కనే ఉన్న వారి అభ్యంతరాలను పట్టించుకోకుండా కారు డోర్ కూడా వేయకుండా వేగంగా వెళ్లిపోయారు. తెరిచిన తలుపు లోంచి ప్రబీర్ కాలు కూడా బయటికి వచ్చింది. పోలీసు అధికారి ఒకరు క్యాంపస్‌లోనే ఉండిపోయారు. విద్యార్థులు అతన్ని చుట్టుముట్టారు. అయితే బయట ఉన్న పోలీసులు వచ్చి అతన్ని రక్షించారు.

ప్రబీర్‌ని ఎవరో కిడ్నాప్ చేశారనే వార్త క్యాంపస్‌లో వ్యాపించింది. ఎమర్జెన్సీ వేళ ఈ విషయమై పెద్దగా దర్యాప్తు కూడా జరగలేదు.

డిఐజి పి.ఎస్. భిందర్, ఆయన బృందం కారులో ఉన్నారు. ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ నుండి నేరుగా ఆదేశాలు తీసుకున్న అధికారి భిందర్. ప్రబీర్‌ను ఆర్కే పురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడే అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసులు 'నువ్వు త్రిపాఠి కాదా?' అనే ప్రశ్నను పదేపదే అడిగారు. వారు ఎన్నిమార్లు అడిగినా సమాధానం 'కాదు' అనే వచ్చింది.

సంజయ్ గాంధీని ప్రసన్నం చేసుకునేందుకే ప్రబీర్ అరెస్ట్ అని షా కమిషన్‌లో వెల్లడైంది. సంజయ్ భార్య మేనకా గాంధీ అప్పట్లో జెఎన్‌యు విద్యార్థిని. విద్యార్థులు తరగతిలోకి ప్రవేశించేందుకు వచ్చారు. యూనియన్ చైర్మన్ త్రిపాఠి తదితరులు అడ్డుకున్నారు. వారు వెనక్కి వెళ్లిపోయారు. సమాచారం తెలుసుకున్న సంజయ్ గాంధీకి కోపం వచ్చింది. త్రిపాఠి, అతని స్నేహితులను అరెస్టు చేయాల్సిందిగా ఎమర్జెన్సీ బాధ్యతలు నిర్వహిస్తున్న సంజయ్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరారు. త్రిపాఠిపై అప్పటి జాతీయ భద్రతా చట్టం (అంతర్గత భద్రతా చట్టం నిర్వహణ-మీసా) కింద వారెంట్ కూడా పంపారు. త్రిపాఠి అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే పోలీసులు త్రిపాఠిని (త్రిపాఠీ అనుకొని ప్రబీర్‌ని) పట్టుకోగలిగారు.

ప్రబీర్ సమ్మెలో పాల్గొన్నారు కానీ మేనకను క్లాసులకు వెళ్లకుండా ఆపలేదు. ప్రబీర్ అరెస్టుకు ఎలాంటి వారెంట్ లేదు. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం అందించామని స్టేషన్ ఇన్‌ఛార్జ్ అధికారులు షా కమిషన్‌కు వాంగ్మూలం ఇచ్చారు. అయితే తాము వ్యక్తిగతంగా ఒకరిని అరెస్టు చేసినట్లు సంజయ్ గాంధీకి తెలియజేయడానికి అధికారులు భయపడ్డారు. వారు షార్ట్‌కట్ కోసం వెతికారు. ప్రబీర్‌ను నిందితుడిగా చూపించాలని భిందర్ నిర్ణయించారు. రాత్రికి రాత్రే లెఫ్టినెంట్ గవర్నర్ జోక్యం చేసుకున్నారు. జిల్లా మేజిస్ట్రేట్ ప్రబీర్‌పై మీసా వారెంట్ జారీ చేశారు. పాత తేదీకి సంబంధించిన పత్రాలను తారుమారు చేసి కేసు కూడా పెట్టారు. 'దేశ భద్రతకు ప్రమాదం' కారణంగా ప్రబీర్‌ను తీహార్ జైలులో ఉంచారు. ఎమర్జెన్సీ సమయంలో మీడియా సెన్సార్‌షిప్‌తో ఈ వార్త కూడా బయటకు రాలేదు.

ప్రబీర్ మాస్టర్స్ కోర్సు వైవాకి హాజరు కావాల్సి వచ్చింది. పెరోల్ తిరస్కరించారు. ఢిల్లీ హైకోర్టు గట్టిగా జోక్యం చేసుకున్న అనంతరం వైవా సమర్పించారు. అది కూడా సంకెళ్లు తొలగించకుండానే. ఇంతలో తీహార్ జైలు నుంచి ఒకరు తప్పించుకున్నారు. దీంతో 1976 మార్చిలో ప్రబీర్‌ను ఆగ్రా జైలుకు తరలించారు. అక్కడ 25 రోజుల పాటు ఏకాంత నిర్బంధంలో ఉంచారు. ప్రబీర్ విడుదలపై ఉత్కంఠత నెలకొంది. సిపిఐ-ఎం రాజ్యసభ సభ్యుడు సమర్ ముఖర్జీ కేంద్ర హోంమంత్రి ఓం మెహతాకు లేఖ రాశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ జైలు శిక్షను పున:పరిశీలించేందుకు నిరాకరించారు. సిపిఐ-ఎం నేతలు, పలువురు ఎంపీలు తీవ్ర ఒత్తిడిని కొనసాగించారు. చివరగా, 1976 సెప్టెంబర్ 25న, ఒక సంవత్సరం తరువాత, ప్రభుత్వం ప్రబీర్‌ను విడుదల చేయవలసి వచ్చింది.

ప్రబీర్ అరెస్టుకు సంబంధించిన అన్ని అంశాలను, పోలీసు అధికారులతో సహా సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన తర్వాత, జస్టిస్ షా కమిషన్ 1978 ఏప్రిల్ 26న జనతా ప్రభుత్వానికి మధ్యంతర నివేదికను సమర్పించింది. 'ప్రధాని నివాసం నుంచి ఆదేశాలు అందుకున్న అధికారి క్యాంపస్‌కు చేరుకుని తాను చూసిన మొదటి విద్యార్థిని అరెస్ట్ చేశారు. అతను నిందితుడు కాదని తెలిసినా తప్పుడు కథనం సృష్టించి 'మీసా' కింద జైలుకు పంపారు. ఇది అధికార దుర్వినియోగం. పుర్కాయస్థ అరెస్ట్, మేజిస్ట్రేట్ వారెంట్ జారీ చేసిన తీరు...న్యాయ నిర్వహణ పూర్తి విచ్ఛిన్నతను చూపుతుంది' అని నివేదిక పేర్కొంది.

అపరిమితమైన అధికార దురహంకారం, బాధ్యత కలిగిన అధికారుల వెన్నెముక లేనితనం కలిపితే ఏం జరుగుతుందో ఈ ఘటన తెలియచేస్తుంది. ఈ చర్యలు పాలనాపరమైన ప్రతిష్టపై శాశ్వత మచ్చగా మిగిలిపోతాయి.

ప్రధాని నివాసంలో ఎవరినో సంతృప్తి పరచడానికే ఈ అరెస్టు జరిగింది. అధికారం చేతిలో వుంది కదా అని, తాము ఏం చేసినా ఎవరికీ వివరణ ఇచ్చుకోనవసరం లేదని భావించడం వల్ల జరిగిన దురదృష్టకర పరిణామం ఇది.

ఇప్పుడు ప్రబీర్‌ను మళ్లీ జైలుకు పంపారు. ఏమీ మారలేదు. అసంతృప్తులను అణిచివేసేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడిన నాయకత్వం...చట్ట విరుద్ధమైనప్పటికీ ఆ ఆదేశాలను అమలు చేసేందుకు లొంగిపోయే అధికారులు...సంబంధిత ఘటనలు పునరావృతం అవుతూనే వున్నాయి. అయితే...ఎమర్జెన్సీ సమయంలో చేసిన దానికి అంతిమంగా ప్రజాశక్తి తుపానుగా మారి ఆ ప్రభుత్వాన్ని చుట్టుముట్టి ఊపిరాడకుండా చేసిందని గుర్తుంచుకోవాలి.

/'దేశాభిమాని' సౌజన్యంతో/

బొమ్మ బంద్

- తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ సినిమా హాళ్ల మూసివేత
- పెద్ద హీరోల సినిమాల్లేకపోవడంతో థియేటర్లకు ప్రేక్షకులు కరువు
- లోక్‌సభ ఫలితాల తర్వాతే తెరుచుకునే అవకాశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో రెండు వారాలపాటు సింగిల్ స్క్రీన్ ఉన్న సినిమా థియేటర్లు మూతపడనున్నాయి. ఆక్యుపెన్సీ లేకపోవడంతో వాటిని స్వచ్ఛందంగా మూసేస్తున్నట్లు పలు థియేటర్ల యజమానులు ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల ప్రభావం సినిమా రంగాన్ని సంక్షోభంలోకి నెట్టింది. ఎన్నికల హడావిడి నేపథ్యంలో ప్రేక్షకులు ఆదరించరనే భయంతో పెద్ద హీరోలు తమ సినిమాల విడుదలను ఆపేశారు. దాంతో నెల రోజులుగా సింగిల్ థియేటర్లకు ప్రేక్షకులు కరువయ్యారు. ఫలితంగా వాటికి రోజు వారీ ఖర్చులు కూడా రావడం లేదు. దాంతో రెండు వారాల పాటు సినిమా హాళ్లను మూసేసేందుకు నిర్ణయించినట్టు థియేటర్ల యజమానులు వెల్లడించారు. నిర్మాతలు ఆదుకుంటే సినిమా హాళ్ల అద్దెలు పెంచాలని లేదా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గతంతో పోలిస్తే సినిమా చూసే ప్రేక్షకుల సగటు రోజు రోజుకూ తగ్గుతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టివి, సెల్‌ఫోన్లు, ఓటీటీలు థియేటర్లకు ప్రేక్షకులు రాకుండా చేస్తున్నాయని వాపోయారు. తెలంగాణలో దాదాపు 550 థియేటర్లుంటే అందులో 375 సింగిల్ స్క్రీన్స్, మిగతా 175 మల్టిప్లెక్స్‌లున్నాయి. యజమానుల నిర్ణయంతో తాత్కాలికంగా అవి బంద్ కానున్నాయి. లోక్‌సభ కౌంటింగ్ ముగిసిన తర్వాత పెద్ద హీరోల సినిమాలు విడుదలైతేనే తిరిగి హాళ్లను తెరవాలనే ఆలోచనలో యాజమాన్యాలు ఉన్నట్లు సమాచారం. ఈ నిర్ణయం ఎవరికి వారు తీసుకున్నదేనని తెలంగాణ సినిమా థియేటర్ అసోసియేషన్ తెలిపింది. అయితే రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని, వాటి సమస్యల పరిష్కారం కోసం త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని అసోసియేషన్ వెల్లడించింది.

కనుమరుగవుతున్న సినిమా టాకీసులు

ఒకప్పుడు తెలంగాణ వ్యాప్తంగా వెయ్యికిపైగా సినిమా థియేటర్లుండేవి. సగటు ప్రేక్షకుడికి ఆ రోజుల్లో సినిమానే పెద్ద వినోదం. కుటుంబ సమేతంగా థియేటర్లకు వెళ్లి బ్లాక్‌లో టికెట్లు కొని మరీ సినిమా చూసే వారు. కాలక్రమంలో వచ్చిన సాంకేతిక మార్పులు సినిమా హాళ్లను సంక్షోభంలోకి నెట్టాయి. ఆక్యుపెన్సీ లేక గడిచిన రెండు దశాబ్దాల కాలంలో దాదాపు సగానికిపైగా థియేటర్లు మూతపడ్డాయి. సాంకేతిక అంశాలతోపాటు ఇప్పుడు విడుదలవుతున్న సినిమాలు ప్రేక్షకులను మెప్పించలేక పోతున్నాయనే ప్రచారం కూడా ఉంది. దానికి తోడు కుటుంబ సమేతంగా చూసే సినిమాలు రాక పోవడం, థియేటర్లకు వెళితే టికెట్ ధరలతో పాటు తినుబండారాల ధరలు అధికంగా ఉండటం తదితర కారణాల రీత్యా ప్రేక్షకులు సినిమా హాళ్లకు ముఖం చాటేస్తున్నారు. వెరసి థియేటర్లు మూతపడుతున్నాయని సినీ ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హిందూపురంలో రెండు రోజులు నీటి సరఫరా బంద్

హిందూపురం : గొల్లపల్లి నీటి రిజర్వాయర్ నుంచి హిందూపురం పురపాలక సంఘానికి సరఫరా అవుతున్న నీటి సరఫరాలో విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా రెండు రోజుల పాటు నీటి సరఫరా బంద్ అయిందని మున్సిపల్ కమిషనర్ శ్రీకంఠ రెడ్డి బుధవారం తెలిపారు. రెండు రోజుల క్రితం మోటర్లు మరమ్మతులకు గురికావడంతో వాటిని మరమ్మతు చేయించామన్నారు. తిరిగి ట్రాన్స్‌ఫార్మర్ వైర్లు కాలి పోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వెంటనే కేబుల్ వైర్లను కొనుగోలు చేయడానికి అధికారులు వెళ్లారు. వచ్చిన వెంటనే మరమ్మతు చేయించి, నీటి సరఫరా పునరుద్ధరిస్తామని చెప్పారు. పనులు పూర్తి కావడానికి మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉందన్నారు.

అమేథీలో ఇరానీకి అగ్ని పరీక్ష

- సీనియర్ నేత శర్మ నుంచి తీవ్ర పోటీ

అమేథీ : ఉత్తరప్రదేశ్‌లోని కీలకమైన అమేథీ లోక్‌సభ స్థానంలో ప్రభుత్వ వ్యతిరేక పవనాలు బలంగా వీస్తున్నాయి. దేశ ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్న లోక్‌సభ నియోజకవర్గాల్లో ఇది కూడా ఒకటి. బిజెపి అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ, కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ, సీనియర్ నేత కేఎల్ శర్మ తలపడుతున్నారు. దీంతో అమేథీ ఇప్పుడు కూడా వీవీఐపీ స్థానంగానే కొనసాగుతోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అమేథీలో పోటీ చేసి ఇరానీ చేతిలో పరాజయం పాలయ్యారు. ఇప్పుడు కూడా రాహుల్ ఇదే స్థానం నుండి పోటీ చేస్తారని అందరూ భావించినా ఆయన రాయబరేలీకి మారారు. ఒకప్పుడు ఇందిర కుటుంబానికి ఈ రెండు స్థానాలూ కంచుకోటలుగా ఉండేవి. ఈ నెల 20న అమేథీలో పోలింగ్ జరుగుతుంది.

అసమ్మతి-అసంతృప్తి నిజమే

అమేథీలో ఇరానీ పోటీ చేయడం ఇది మూడోసారి. 2014లో తొలిసారిగా పోటీ చేసి రాహుల్ చేతిలో లక్ష ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2019లో పోటీ చేసి 55,000 ఓట్ల మెజారిటీతో ఆయనపై గెలిచారు. అమేథీలో తాను తరచూ పర్యటిస్తూనే ఉన్నానని ఇరానీ చెప్పుకుంటారని, కానీ ఆమె ఎప్పుడో ఓసారి చుట్టం చూపుగా వచ్చి పోతారని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే దీపక్ సింగ్ చెప్పారు. స్థానిక బిజెపి నాయకులే ఆమె ఓటమిని కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. స్థానిక పార్టీ నేతలను ఆమె బహిరంగంగానే అవమానిస్తుంటారని, బహిరంగ సభల్లో వేదిక దిగిపోవాలని ఆజ్ఞాపిస్తారని తెలిపారు. ఇరానీ అభ్యర్థిత్వంపై కొంత అసమ్మతి ఉన్న మాట నిజమేనని ఓ బిజెపి మద్దతుదారు కూడా అంగీకరించాడు. అయితే అభ్యర్థిని చూడవద్దని, మోడీ-యోగి ద్వయాన్నే చూడాలని ఆయన ఓటర్లను కోరాడు. శర్మ అంటే తమకు వ్యతిరేకత ఏమీ లేదని, ఆయన తన జీవితాన్ని గాంధీ కుటుంబం కోసం త్యాగం చేశారని చెప్పాడు. ఇరానీకి ఆయన గట్టి పోటీ ఇస్తున్నప్పటికీ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది ఎవరో అందరికీ తెలుసునని, అలాంటప్పుడు ఎవరైనా ఓటును ఎందుకు వృథా చేసుకుంటారని ప్రశ్నించాడు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బాగానే ఓట్లు వస్తాయని టీ దుకాణాన్ని నడిపే శివ్ ప్యారే తెలిపారు. అయితే గాంధీ కుటుంబం నుండి ఎవరైనా పోటీ చేసి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని ఆమె అభిప్రాయపడ్డారు. స్థానిక ఎంపీ అయిన ఇరానీ వ్యవహార శైలిపై ప్రజల్లో అసంతృప్తి ఉన్నదని చెప్పారు.

ప్రియాంక ప్రచారంతో జోష్

మరోవైపు ఇరానీ అమేథీలో ప్రారంభమైన కోకా-కోలా బాట్లింగ్ ప్లాంటు గురించి చెప్పుకుంటున్నారు. గాంధీ కుటుంబానికి యాభై సంవత్సరాల సమయం ఇచ్చారని, కాబట్టి తనకు మరికొంత సమయం ఇవ్వాలని ఆమె వేడుకొంటున్నారు. ఇరానీకి అమేథీలో సొంత ఇల్లు కూడా ఉన్నదని బిజెపి నాయకులు గుర్తు చేస్తున్నారు. అటు కాంగ్రెస్ తరపున ప్రియాంక గాంధీ రంగంలోకి దిగి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో పార్టీ ప్రచారం ఊపందుకుంటోంది. కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతనోత్సాహం కన్పిస్తోంది. అమేథీలో అభ్యర్థి శర్మతో కలిసి ప్రియాంక ఇప్పటికే 15 కార్నర్ మీటింగులు నిర్వహించారు. అమేథీతో తన కుటుంబానికి ఉన్న పురాతన సంబంధాలను ప్రియాంక గుర్తు చేస్తున్నారు.

హాలహర్వి మండలం బల్లూరులో చెలిమి వద్ద నీటిని తోడుకుంటున్న గ్రామస్తులు

దాహం..దాహం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 193 సమ్మర్ స్టోరేజ్ (ఎస్ఎస్) ట్యాంకులు ఉన్నాయి. వాటిలో 10 శాతం ట్యాంకులు అడుగంటాయి. మిగిలిన వాటిలోనూ 50 శాతంలోపే నీరు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో 32 సిపిడబ్ల్యుసి నీటి పథకాల ద్వారా ప్రజలకు నీటిని అందిస్తున్నారు. 4,261 చేతి పంపులు ఉండగా వాటిలో వేసవి వస్తే 210 చేతి పంపుల్లో నీళ్లు రావడం లేదు. మిగిలిన వాటిలోనూ అరకొరగా నీళ్లు వస్తున్నాయి. 796 పిడబ్ల్యు పథకాలు ఉండగా వాటిలో 692 మాత్రమే పని చేస్తున్నాయి. గ్రామాల్లో నీటి సమస్య తప్పడం లేదు.

కర్నూలు జిల్లాలోని ఆదోని, ఆలూరు, ఆస్పరి, దేవనకొండ, పత్తికొండ, హాలహర్వి, కోసిగి, పెద్దకడబూరు, హోళగుంద, గోనెగండ్ల, మంత్రాలయం మండలాల్లో నీటి ఎద్దడి నెలకొంది. కౌతాళం మండలం వల్లూరు, హాల్వి గ్రామాల మధ్య 30 ఎకరాల్లో రూ.10 కోట్లతో 12 గ్రామాలకు తాగునీటి సరఫరా కోసం ఎస్-ఎస్ ట్యాంకు నిర్మించారు. ట్యాంకుకు సరఫరా చేయడానికి సామర్థ్యం తక్కువ ఉన్న మోటార్లు ఉండడంతో నీరు నిల్వ చేయలేకపోయారు. తుంగభద్ర నది ఎడారిగా మారడంతో ఎస్ఎస్ ట్యాంకులు వెలవెలబోతున్నాయి. దీంతో 12 గ్రామాలకు సరఫరా కావాల్సిన నీరు కేవలం రెండు మూడు గ్రామాలకు సరఫరా అవుతున్నాయి. దీంతో కుంభాలనూరు, కాత్రికి, గుడికంబాళి, గోతులదొడ్డి, హాల్వి గ్రామాలకు నేటి సరఫరా అంతంత మాత్రమే ఉండడంతో ప్రజలకు నీటి కష్టాలు మొదలయ్యాయి. హాల్వి గ్రామంలో ప్రత్యామ్నాయంగా రెండు బోర్లు వేసి నీటిని సరఫరా చేస్తున్నారు. మిగిలిన గ్రామాల్లో ప్రత్యామ్నాయాలు లేక ప్రజలకు నీటి కష్టాలు ఏర్పడ్డాయి. ఆదోని మండలం మధిరలో తాగునీటి కోసం ప్రజలు బోరుపైనే ఆధారపడి ఉన్నారు. భూగర్భ జలాలు ఎండిపోవడంతో బోరులో నీరు రాక ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆదోని మండలం జాలమంచి, గణేకల్, పాండవగల్, బసాపురం, పెద్దహరివాణం, సంతేకుడ్లూరు, బైచిగేరి, కపటి, నెట్టేకల్, సాంబగల్, పెద్దపెండేకల్, చిన్నపెండేకల్, దిబ్బనకల్ గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. తాగునీటి పథకాలకు తాగునీరు సక్రమంగా సరఫరా కాకపోవడంతో తాగునీటి దప్పిక తీర్చుకోవడమే రోజంతా పని చేయాల్సిన పరిస్థితి ఉందని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెద్దకడబూరు మండలం చిన్నతుంబళం, తారాపురం, గంగులపాడు, జాలవాడి, గవిగట్టు, కమ్మలదిన్నె, హెచ్.మురవని గ్రామాల్లో తీవ్ర తాగునీటి సమస్య ఉంది. చిన్నతుంబళం, గంగులపాడు గ్రామాల్లో పదిరోజులకు ఒకసారి కూడా నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కమ్మలదిన్నె, జాలవాడి గ్రామాల్లో ప్రజలే పది కుటుంబాలు కలిసి సొంతంగా బోర్లు వేసుకొని వాడుకుంటున్నారు. తాగటానికి ఫిల్టర్ నీటిని డబ్బులు పెట్టి కొనుకునే పరిస్థితి నెలకొంది. రెండు గ్రామాల్లో ఆర్‌ఓ ప్లాంట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపయోగంలో లేవు. గవిగట్టు గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. హెచ్.మురవని గ్రామంలో తాగునీటి కోసం ప్రజలు డబ్బులు వెచ్చించి కొనుగోలు చేసుకుంటున్నారు. హాలహర్వి మండలం బల్లూరులో నీటి ఎద్దడి వల్ల రెండు కిలోమీటర్ల దూరంలో వేదవతి నది లోపల చెలిమి తోడి నీటిని తోడుకుంటున్నారు. మండలంలోని కుక్కరచేడు, బెవినహళ్, ఛాగిబండ, సిద్ధాపురం, బల్లూరు గూళ్యం, మచనూరులోనూ నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. మండల కేంద్రమైన ఆస్పరితో పాటు తురవగల్లు, ఐనేకల్లు, తోగలగల్లు, డి.కొటకొండ, బైలు పత్తికొండ, గార్లపెంట, ములుగుందం, జోహరపురం, దొడగొండ, హలిగేర గ్రామాల్లో నీటి ఏద్దడి నెలకొంది. పుప్పాలదొడ్డి గ్రామంలో 130 కుటుంబాలు ఉండగా 947 మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ గ్రామానికి ప్రధానంగా నీటి సరఫరా కోసం గ్రామ సమీపంలోని చెరువులో రెండు బోర్లు వేయించారు. చెరువులో భూగర్భ జలాలు అడుగంటడంతో అరకొర నీటి సరఫరా అవుతోంది. నీటి కోసం ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యక్తి ప్రత్యేకంగా ఇంటి వద్ద ఉండాల్సిన పరిస్థితి ఉంది. ఆలూరు పట్టణంలో 15 రోజులకోసారి తాగునీరు వస్తున్నాయి. హాలహర్వి మండలం బాపురం పథకం నుంచి సరఫరా అవుతోంది. వేసవికి ముందుగానే తాగునీటి కొరత ఏర్పడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కర్నూలు కార్పొరేషన్‌లో పరిస్థితి ఇదీ..

కర్నూలు జనాభాకు రోజూ 120 ఎంఎల్‌డి నీరు అవసరం కాగా ప్రస్తుతం 85 ఎంఎల్‌డి నీరు అందిస్తున్నారు. నగరానికి తాగునీటి అవసరాలు తీర్చే సుంకేసుల జలాశయం నుంచి నీరు సరఫరా చేసే పరిస్థితి ఉండేది. అక్కడ కూడా నీరు అడుగండిపోవడంతో గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి నీటిని తెచ్చుకొని వాడుకునే పరిస్థితి నెలకొంది. నగరంలోని 52 వార్డుల్లోనూ నీటి ఎద్దడి ఉండగా లక్ష్మీపురం, పెద్దపాడు, పందిపాడులో నీటి సమస్య తీవ్రంగా ఉంది. నగర పాలక సంస్థ సరఫరా చేసే ట్యాంకర్ల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ట్యాంకర్లు వచ్చినప్పుడు వంతుల కోసం వేచి చూడాల్సి వస్తోంది. నీటి యుద్ధాలు కూడా తప్పడం లేదు. మూడురోజులకోసారి ట్యాంకర్ వస్తుండడంతో పట్టుకున్న నీరు మూడు రోజులకు సరిపోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో నీరు తక్కువగా ఉండడంతో ఏప్రిల్ 1 నుంచి రోజు విడిచి రోజు తాగునీరు విడుదల చేస్తున్నట్లు కమిషనర్ భార్గవ్ తేజ్ ప్రకటించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
రెంటచింతల బ్రాంచి, రెంటచింతల, పల్నాడు జిల్లా-522421.

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు **ది.06.06.2024, గురువారం, మ॥ 2-30 గం॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకోబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.06.06.2024, ఉదయం 11-00 గం॥లకు లోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ.10,000/-** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్ర.సం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	ఖాతా నెంబరు	స్థూల బరువు గ్రాముల్లో
1	జతావత్ లక్ష్మమ్మ	047616540000756	22.00
2	పోతులూరి మంగ	047616540002690	14.60
3	గాదె నాగేశ్వరమ్మ	047616540005559	38.00
4	సింగంపల్లి యేసమ్మ	047616540009273	12.00

తేది: 15.05.2024, ప్రదేశం: రెంటచింతల సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

HFS | Hiranandani Financial Services

హీరానందాని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 514, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారిమన్ పాయింట్, ముంబై-400 021, మహారాష్ట్ర
కార్పొరేట్ కార్యాలయం : 9వ అంతస్తు, సిగ్మ టవర్స్, హీరానందాని బిజినెస్ పార్క్, టెక్నాలజీ వీధి, పొవై, ముంబై-400 076, మహారాష్ట్ర
• Email : wecare@hfs.in • Website : www.hfs.in • Tel. No. : (022) 2576 3623 • CIN No.: U65999MH2017PTC291060

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్స్) మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") యొక్క నిబంధనల క్రింద

దిగువసంతకందారు అయిన హీరానందాని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (ఇకపై "హెచ్‌ఎఫ్‌ఎస్"గా సూచించబడుతుంది) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేస్తూ, నిబంధన 3తో చదివిన చట్టంలోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేయబడింది. పేర్కొన్న నోటీసు రసీదు తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు (ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)ని పిలవడం జరిగింది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు (ల) సేవలను తప్పించుకుంటున్నారని/ నివారిస్తున్నారని దిగువసంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

లోన్ ఎకౌంట్ నం. మరియు రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతల పేరు/ చిరునామా	సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	తనఖా ఆస్తి/సెక్యూర్డ్ అసెట్స్ వివరణ
LAN : 4375022101000717 ▪Customer ID 5479 **1. రవి కుమార్ నెమలికంటి (రుణగ్రహీత), 2. తబిత సౌమ్య కోరబండి (సహ రుణగ్రహీత), 3. నాగరత్నం నెమలికంటి (సహ రుణగ్రహీత) 4. గురవయ్య నెమలికంటి (సహ రుణగ్రహీత)** చిరునామా 1 : డో.నం.6-9-16/1, డా॥బి.ఆర్. అంబేద్కర్ రోడ్డు, నాగార్జున నగర్, సత్తెనపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 403. చిరునామా 2 : ప్రోకర్మ సాఫ్టెక్ ప్రైవేట్ లిమిటెడ్, సెజ్ యూనిట్, 1వ అంతస్తు, బి7, సౌత్ టవర్, దివ్యశ్రీ ఓరియన్, ఎస్.నం.66/1, రాయదుర్గ గ్రామం సేర్లింగంపల్లి, హైదరాబాద్-500 032. చిరునామా 3 : ప్లాట్ నం.315, ఎఫ్.నం.402, సూరప్ప హైట్స్, కూకట్‌పల్లి హెచ్‌ఎమ్‌టి శాతవాహన కాలనీ, హెచ్‌ఎమ్‌టి శాతవాహన స్కూల్, హైదరాబాద్-500 072.	తేది : 14.05.2024, ఎల్‌ఎఎన్ కొరకు : **4375022101000717** **రూ.21,39,644/-** (ఇరవై ఒక్క లక్షల ముప్పై తొమ్మిది వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) 09.05.2024 నాటికి మరియు ఎన్‌పిఎ తేది : 04.05.2024	గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి ఉపజిల్లా, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి మున్సిపాలిటీ ఏరియా, సత్తెనపల్లి టౌన్, వార్డు నం.1, డో.నం.849 ప్రక్కన, సత్తెనపల్లి గ్రామం, డో.నం.347-1బి, కవర్‌చేయబడిన ఆర్.సి.సి. దాబా ఇంటి విస్తీర్ణం ఎసి. 1.58 సెంట్లు. 340 లిం.లు. లేదా 211.2 చ.గ.లు. ఉన్న హద్దులు : తూర్పు : బజారు 41 లిం.లు., దక్షిణం : గుండాల విజయకుమార్ సైట్ 109 లిం.లు., పడమర : కొత్తపల్లి జోసెఫ్ సైట్ 39 లిం.లు., ఉత్తరం : మేడూరి జార్జి విలియం క్యాన్లె సైట్ 110 లిం.లు.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు (లు)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చులు మరియు ఖర్చులతో పాటు అందులో పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లింపు యొక్క సాక్షాత్కార తేదీ వరకు చెల్లించాలని దీని ద్వారా సూచించారు. హెచ్‌ఎఫ్‌ఎస్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత (లు) పొందే రుణ సదుపాయం స్థిరాస్తి/ ఆస్తులు తనఖాగా ఉంచిన సెక్యూర్డ్ అసెట్స్‌కి వ్యతిరేకంగా సురక్షిత రుణం అని రుణగ్రహీత (లు) గమనించవచ్చు. రుణగ్రహీతలు నిర్ణీ గడువులోగా తమ బాధ్యతలను పూర్తి చేయడంలో విఫలమైతే, సెక్యూర్డ్ అసెట్స్ స్వాధీనం చేసుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం అన్ని హక్కులను వినియోగించుకోడానికి హెచ్‌ఎఫ్‌ఎస్‌కు అర్హత ఉంటుంది. విక్రయం ద్వారా చట్టం మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా మరియు ద్వారా వాటిని బదిలీ చేయడానికి మాత్రమే పరిమితం కాకుండా. హెచ్‌ఎఫ్‌ఎస్‌కు అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షి ఆస్తులు(లు) **అటాచ్ మరియు/ లేదా సీల్** చేయడానికి కూడా అధికారం ఉంది. సెక్యూర్డ్ అసెట్స్ విక్రయం ద్వారా హెచ్‌ఎఫ్‌ఎస్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందటానికి ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా హెచ్‌ఎఫ్‌ఎస్‌కు ఉంది. ఈ పరిహారం అదనంగా మరియు ఏదైనా ఇతర చట్టం ప్రకారం హెచ్‌ఎఫ్‌ఎస్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) కి, సురక్షిత ఆస్తులను మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా రుణగ్రహీత (లు) సెక్యూర్డ్ అసెట్స్‌ను పాడు చేయడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సురక్షి ఆస్తి(ల) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయడం నుండి నిరోధించబడింది/ నిషేధించబడింది హెచ్‌ఎఫ్‌ఎస్ మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత (లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ వేళల్లో ఏదైనా పని దినాన దిగువసంతకందారు నుండి సేకరించుకోవచ్చును.

సం/-
తేది: 16.05.2024 అధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్ హీరానందాని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

31 వరకు నరసాపురం - గుంటూరు ఫాస్ట్ రద్దు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ నెల 16 నుంచి 31వ తేదీ వరకు నరసాపురం-గుంటూరు మధ్య నడిచే ఫాస్ట్ పాసింజర్ రైలును అధికారులు రద్దు చేశారు. దీంతోపాటు నరసాపురం నుండి ఉదయం 10 గంటలకు నడిచే విజయవాడ పాసింజర్, రాత్రి 8 గంటలకు రాజమండ్రి వెళ్లే నర్సాపూర్-రాజమండ్రి పాసింజర్ రైళ్లనూ రద్దు చేశారు. ఈ రైళ్ల తిరుగు ప్రయాణం అంటే గుంటూరు-నరసాపురం, విజయవాడ-నరసాపురం, రాజమండ్రి-నరసాపురం రైళ్లు సైతం రద్దయ్యాయి. గుంటూరు వద్ద ట్రాక్ మరమ్మతులు కారణంగా ఈ రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారి ఒకరు వెల్లడించారు. గతంలో ఎక్కువ నెలలు ఈ రైళ్లను రద్దు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొంతకాలం నరసాపురం నుండి గుంటూరుకు రైలు రద్దు చేసినా విజయవాడ సమీపంలోని నిడమనూరు, రామవరప్పాడు వరకు రైలు నడిపారు. ప్రస్తుతం కూడా ఈ రైళ్లను విజయవాడ సమీపంలో రామవరప్పాడు, నిడమనూరు వరకైనా నడపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

అంధకారంలో మల్లికార్జునపురం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వైఎస్ఆర్ జిల్లా పులివెందుల మండలంలోని మల్లికార్జునపురం గ్రామం మూడు రోజులుగా చీకటిలోనే ఉంది. దీంతో ప్రజలు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు. గ్రామ ప్రజల వివరాల మేరకు.. గత మూడు రోజుల క్రితం గాలివానకు కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. మూడు రోజులు గడుస్తున్నా ఇంతవరకు మరమ్మతులు చేయకపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అప్పటి నుంచి కరెంట్ లేక తాగునీరు కూడా దొరకడం లేదు. సమస్యను అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఏమాత్రం పట్టించుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక చేసేది ఏమీ లేక ఇ.కొత్తపల్లి సబ్‌స్టేషన్ ఎదురుగా ధర్నాకు దిగామని తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు అక్కడికి చేరుకొని ప్రజలతో మాట్లాడారు. మీ ఇళ్లల్లో కరెంటు లేకపోతే అలాగే ఉంటారా అని ఆందోళనకారులు అధికారులను ప్రశ్నించారు. కనీసం ఒక గంట కరెంటు లేకపోయినా ఉండలేని పరిస్థితుల్లో మూడు రోజులుగా ఎలా అని, మరమ్మతులు ఎందుకు చేపట్టలేదని అధికారులను నిలదీశారు.

HINDUJA HOUSING FINANCE

హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
బ్రాంచ్ చిరునామా: నెం.54-20-10/1ఏ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008
www.hindujahousingfinanace.com

డిమాండ్ నోటీసు

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులైన మీరు హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నుండి మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా గృహరుణాలు/ఆస్తి పై రుణాలు పొందియున్నారు. తిరిగి చెల్లించుటలో మీరు డిఫాల్టిచెందారు; మీ రుణాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. బకాయిలను రికవరీచేయుట కొరకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు మీ గతంలో తెలిసిన చిరునామాలకు జారీచేశారు, కాని అవి బట్వాడా కాకుండానే వెనుదిరిగినవి. అందుకుగాను ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(2) ప్రకారం విషయాన్ని ఇందు ప్రచురిస్తున్నాము. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీస్, బకాయి మొత్తాలు, పంపిన డిమాండ్ నోటీసులు వివరాలు సెక్షన్ 13(2) క్రింద మరియు క్లెయించేయాల్సిన మొత్తాలు ఇందు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు/ఎల్ఎఎన్/లోన్ మొత్తం	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	**1. శ్రీ శ్రీసుహాస్ మునుగోటి, తండ్రి శ్రీ విద్యాసాగర్ మునుగోటి, ...రుణగ్రహీత. 2. శ్రీ విద్యా సాగర్ మునుగోటి, తండ్రి తిరుపతి రాయుడు, ...సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి లీలావతి మునుగోటి, నివాసం:** డోర్ ఫ్లాట్ నం.308, ఎ-బ్లాక్, సంస్కృత్, అమరావతి రోడ్, గుంటూరు, ఆం.ప్ర.-522034. **LAN No. AP/VWD/IBPT/A000000134**	06-03-2024	**24.04.2024 & 24.04.2024 నాటికి వడ్డీతోసహా** రూ. **43,14,113/-** (రూపాయలు నలభై మూడు లక్షల పద్నాలుగు వేల నూటా పదమూడు మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, గుంటూరు సిటీ, నల్లపాడు రోడ్, ఏ.పి. హౌసింగ్ బోర్డు కాలనీ, నల్లపాడు గ్రామం, డోర్ నం.లు159,160,168,173 & 174, అసెస్మెంట్ నం.1021122358, డోర్ నం.26-46-137ఎల్ ఆఫ్ ఎల్ఐజి, ఇంటి నం.137తో 108చ.గ.లకుగాను భవనము. సరిహద్దులు: తూర్పు: ఎల్ఐజి ఇంటి నం.138 ఆస్తి, దక్షిణం: 33అ.ల వెడల్పు రోడ్, పడమర: ఎల్ఐజి ఇంటి నం.136 ఆస్తి, ఉత్తరం: ప్రైవేట్ ఆస్తి. ఈ సరిహద్దుల్లో 108చ.గ.లు లేదా 90-58చ.మీ.ల విస్తీర్ణంల సైటు, అన్ని వసతులు& దానిలో అప్పుటెనన్సెస్‌తోపాటు గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి మరియు మొదటి అంతస్తు ఎసిసి షీట్ ఇల్లు.		
2.	**1. శ్రీ పాండురంగ రావు కంచాడం, తండ్రి జగపతి రావు, ...రుణగ్రహీత. 2. శ్రీమతి నాగలక్ష్మి కంచాడం, ...సహ-రుణగ్రహీత, నివాసం:** డోర్ నం.14/156-12, ఏదెపల్లి, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521001. **LAN No. AP/VWD/VJDA/A000000029, AP/VWD/VJDA/A000000332 & CO/CPC/CPOF/A000002347**	06-03-2024	**24.04.2024 & 15.04.2024 నాటికి వడ్డీతోసహా** రూ. **11,77,019/-** (రూపాయలు పదకొండు లక్షల డెబ్బై ఏడు వేల పందొమ్మిది మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్-రిజిస్ట్రార్, మచిలీపట్నం, ఏదెపల్లి వద్దగల డోర్ నం.14/156-11గల 150.0చ.గ.ల విస్తీర్ణపు ల్యాండ్‌లో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్‌తో నివాసిత భవనము మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: ఉమ్మడి బాట, పడమర: సూరి నరసింహంకు చెందిన ఆస్తి, ఉత్తరం: వనమారెడ్డి నాగరాజుకు చెందిన ఆస్తి, దక్షిణం: విన్నకోట నాగేశ్వరమ్మకు చెందిన ఆస్తి.		
3	**1. శ్రీ అమర్నాథ్ కాగిత, తండ్రి జగపతి రావు, ...రుణగ్రహీత. 2. శ్రీమతి కృష్ణవేణి కాగిత, ...సహ-రుణగ్రహీత, నివాసం:** పాత డోర్ నం. 5/76-1, కొత్త డోర్ నం., ఆర్తమూరు గ్రామం, బంతుమిల్లి మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521369. **LAN No. AP/VWD/VJDA/A000000339.**	06-03-2024	**12.04.2024 & 11.04.2024 నాటికి వడ్డీతోసహా** రూ. **9,94,003/-** (రూపాయలు తొమ్మిది లక్షల తొంభై నాలుగు వేల మూడు మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు కృష్ణా జిల్లా, బంతుమిల్లి మండలం, ఆర్తమూరు గ్రామం& గ్రామపంచాయతి, పాత డోర్ నం.5/76-1, ప్రస్తుత డోర్ నం.5-36లో గల పంచాయతి వార్డు నం.5, ఆర్.ఎస్.నం.559లో 387.2చ.గ.లు లేదా 323.73చ.మీ.ల విస్తీర్ణపు సైటులో ఆర్‌సిసి భవనము. సరిహద్దులు: తూర్పు: పంచాయత్ రోడ్, పడమర: మోదుగుమూడి ఆంజనేయులు ఆస్తి, ఉత్తరం: పంచాయత్ రోడ్, దక్షిణం: కాగిత నెహ్రూ ఆస్తి.		
4	**1. శ్రీ అమర్నాథ్ తన్నీరు, ...రుణగ్రహీత. 2. శ్రీమతి దేవి తన్నీరు, భర్త పోతురాజు, ...సహ-రుణగ్రహీత, నివాసం:** ఎదవల్లి గ్రామం, చిలకలూరిపేట్ మండలం, గుంటూరు, ఆం.ప్ర.-522616. **LAN No. AP/VWD/VJDA/A000000378 & CO/CPC/CPOF/A000001727.**	06-03-2024	**29.04.2024 & 26.04.2024 నాటికి వడ్డీతోసహా** రూ. **9,71,329/-** (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఒక వేల మూడు వందల ఇరువై తొమ్మిది మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: గుంటూరు జిల్లా, చిలకలూరిపేట్ సబ్-డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట్ మండలం, యాదవల్లి గ్రామం, యాదవల్లి గ్రామపంచాయతి ఏరియా లోగల ఆర్ఎస్ నం.244లో 280చ.గ.లు లేదా 239.12చ.మీ.ల విస్తీర్ణం అన్ని ఈజిమెంటరీ హక్కులతోసహా. సరిహద్దులు: తూర్పు: తన్నీరు అమర్నాథ్ ఆస్తి, దక్షిణం: బజారు, పడమర: తన్నీరు రాములు ఆస్తి, ఉత్తరం: బొప్పుడి రామనాథం ఆస్తి.		
5	**1. శ్రీ కిషోర్ ఇందుపల్లి, ...రుణగ్రహీత. 2. శ్రీమతి వాణి కొంగల, భర్త కిషోర్ ఇందుపల్లి, ...సహ-రుణగ్రహీత, నివాసం:** 7-18, అంబేద్కర్ నగర్, ఆర్‌సిఎం చర్చి రోడ్, 2వ లేన్, గుంటుపల్లి, ఎన్‌టిఆర్ జిల్లా, ఆం.ప్ర.-521241. **LAN No. AP/VWD/VJDA/A000000566.**	06/03/2024	**12.04.2024 & 12.04.2024 నాటికి వడ్డీతోసహా** రూ. **6,53,659/-** (రూపాయలు ఆరు లక్షల యాభై మూడు వేల ఆరు వందల యాభై తొమ్మిది మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: ఐటెం నం.1: అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లాలో, కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ విస్సన్నపేట,& విస్సన్నపేట రెవెన్యూ మండలం, పుత్రేలు గ్రామం, గ్రామపంచాయతి, సర్వే నం.263/7, డోర్ నం.9-17, అసెస్మెంట్ నం.1617లోగల 155.2చ.గ.లు లేదా 129.76చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న అసంపూర్తి ఆర్‌సిసి భవనము ల్యాండ్ మొత్తం. సరిహద్దులు: తూర్పు: కరుమంచి ఆనంద రావు 33అ.ల సైటు, పడమర: సిమెంట్ రోడ్-32అ.లు, ఉత్తరం: తేనేటి పుల్లయ్యకు చెందిన ఇల్లు-43అ.లు, దక్షిణం: కొంత విస్తీర్ణంలో ఇందిపల్లి దయ కు చెందిన సైటు మరియుకొంత విస్తీర్ణపు ఐటెం నం.2 మరియు కొంత విస్తీర్ణపు ఇందుపల్లి డేవిడ్‌కు చెందిన ఇల్లు-43అ.లు; **ఐటెం నం.2**: సైటు బాటా, అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లాలో, కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ విస్సన్నపేట,& విస్సన్నపేట రెవెన్యూ మండలం, పుత్రేలు గ్రామం, గ్రామపంచాయతి, సర్వే నం.263/7, 22.66చ.గ.లు లేదా 18.95చ.మీ.ల విస్తీర్ణంలో ల్యాండ్ మొత్తం. సరిహద్దులు: తూర్పు:ఇందుపల్లి డేవిడ్‌కు చెందిన సైటు, పడమర: ఇందుపల్లి దయా మణికు చెందిన ఇల్లు, ఉత్తరం: ఐటెం నం.1; పూర్తి ఐటెం నం.1&2ల్లో 177.86చ.గ.ల విస్తీర్ణంతో ఆర్‌సిసి దాబా ఇంటితో సైటు.		
6.	**1. శ్రీ శాకల శ్రీహరి, ...రుణగ్రహీత, 2. శ్రీ సాంబశివరావు శాకల........ సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి శాకల మహంకాలమ్మ, భర్త శాకల సాంబశివ రావు,......... సహ-రుణగ్రహీత, 4. శ్రీ శాకల రవి కుమార్, నివాసం:** డోర్ నం.3-208, నాగారంపేట, గూడూరు, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521149. **LAN No. AP/VWD/BENZ/A000000022 & AP/VWD/BENZ/A000000593**	06-03-2024	**15.04.2024 & 15.04.2024 నాటి వడ్డీతోసహా రూ.14,77,941/-** (రూపాయలు పద్నాలుగు లక్షల డెబ్బై ఏడు వేల తొమ్మిది వందల నలభై ఒకటి మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ మచిలీపట్నం పరిధిలో 234.2/9చ.గ.లు లేదా 196.49చ.మీ.ల విస్తీర్ణంతో కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ మచిలీపట్నం పరిధిలో హరిజనవాడ, గూడూరు గ్రామం& గ్రామపంచాయతి, ఆర్.ఎస్.నం.443/2, డోర్ నం.3/208, పాత బ్లాక్ నం.6, బ్లాక్ నం.3 వద్దగల ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: ఆత్మూరి నాగేశ్వర రావుకు చెందిన ల్యాండ్ మరియు ఇండ్లు, పడమర: గొంతుపుడి ముసలయ్యకు చెందిన ల్యాండ్, ఉత్తరం: నిమ్మగడ్డ వెంకట రత్నంకు చెందిన ల్యాండ్, దక్షిణం: రాజవీధి.		
7.	**1. శ్రీ ప్రభుదాసు పొనమల, ...రుణగ్రహీత, 2. శ్రీమతి మంజుల పొనమాల, భర్త ప్రభుదాస్ పొనమాల............సహ-రుణగ్రహీత, నివాసం:** డోర్ నం.4-30, పాత నీటి ట్యాంక్ రోడ్, నిదమనూరు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521108. **LAN No. AP/VWD/BENZ/A000000416.**	06/03/2024	**12.04.2024 & 12.04.2024 నాటి వడ్డీతోసహారూ.16,72,823/-** (రూపాయలు పదహారు లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల ఇరువై మూడు మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ తిరువూరు పరిధిలో రాజుపేట, తువ్వారు వద్దగల ఆర్ఎస్ నం.126/10లో 230.0చ.గ.లు లేదా 192.28చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన ఒక ఆర్‌సిసి రూఫ్డ్ భవనము. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణం: పుతుకూరు వెంకట సత్యమారి ప్రసాద్ ఆస్తి, పడమర: నిమ్మనపుడి రామనర్సింహా రావు ఆస్తి, ఉత్తరం: ఇల్లెందుల భారతి ఆస్తి& పాక్షికంగా రోడ్డు.		
8.	**1. శ్రీ షేక్ నబీసా, తండ్రి ఎస్‌కె అలి, ...రుణగ్రహీత, 2. శ్రీమతి యాస్మీన్ షేక్...........సహ-రుణగ్రహీత, నివాసం:** డోర్ నం.19-15-317/49, డివిజన్ నం. 1154-16, బావాజి నగర్, 4వ లైన్, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, సంగడిగుంట, గుంటూరు, ఆం.ప్ర.-522003. **LAN No. AP/VWD/BENZ/A000000567 & AP/VWD/VJDA/A000000473**	06-03-2024	**29.04.2024 & 29.04.2024 నాటి వడ్డీతోసహా రూ.40,53,285/-** (రూపాయలు నలభై లక్షల యాభై మూడు వేల రెండు వందల ఎనభై ఐదు మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: గుంటూరు జిల్లా, ప్రశాంతి నగర్ ఎదురుగా, గుంటూరు కాలనీ, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, బావాజీనగర్ వద్దగల సర్వే నం.1154-16, డోర్ నం.19-15-317/49గల 214.6చ.గ.ల ల్యాండ్‌లో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనము మరియు మొదటి అంతస్తులో ఎసిసి షీట్ పోర్షన్ భాగం మొత్తం మరియు సరిహద్దులు: ఎస్ఆర్ఓ గుంటూరు, గిఫ్ట్ డీడ్ పత్రం నం.1801/2021, తేది: 12.02.2021గలది. సరిహద్దులు: తూర్పు: 40అ.ల వెడల్పు ఐడిపి కాలనీ రోడ్, దక్షిణం: సుంకర పద్మకు చెందిన ఆస్తి, పడమర: మున్సిపల్ రోడ్, ఉత్తరం: సరస్వతి కృష్ణంరాజు ఆస్తి.		
9	**1. శ్రీ షేక్ సుభాని, ...రుణగ్రహీత, 2. శ్రీమతి కరీమున్ షేక్, భర్త సుభాని... .....సహ-రుణగ్రహీత, నివాసం:** డోర్ నం.35-296, 25వ వార్డు, పురుషోత్తపట్నం, హైస్కూల్ దగ్గర, మెయిన్ రోడ్, చిలకలూరిపేట్ మండలం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.-522616. **LAN No. AP/GNT/GNTR/A000000070**	06/03/2024	**30.04.2024 & 30.04.2024 నాటి వడ్డీతోసహా రూ.8,04,391/-** (రూపాయలు ఎనిమిది లక్షల నాలుగు వేల మూడు వందల తొంభై ఒకటి మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: ఎస్ఆర్ఓ నరసారావుపేట్, రిజిస్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నం.13653/2022 తేది: 20.06.2022 ఆధారంగా, అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు పల్నాడు జిల్లా, నరసారావుపేట్ రీజియన్ జిల్లా, ఎస్ఆర్ఓ చిలకలూరిపేట్, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట్ మున్సిపల్ ఏరియా, సర్వే నం.234, డోర్ నం.35/296, పాత అసెస్మెంట్ నం.21206, కొత్త అసెస్మెంట్ నం.1020001380, బ్లాక్ నం.35 లోగల 145.2చ.గ.లు లేదా 122.05చ.మీ.ల విస్తీర్ణంలో నిర్మించిన 750చ.అ.ల ఆర్‌సిసి భవనం& ల్యాండ్ మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు: షేక్ జాన్ వలికు చెందిన సైటు-16అ.లు, పడమర: మున్సిపల్ బజార్-16అ.లు, ఉత్తరం: మొగల్ హాజీబుల్లాకు చెందిన సైటు-81.9అ.లు, దక్షిణం: మొగల్ శంషాద్ బేగంకు చెందిన ఇల్లు 81-9అ.లు.		
10	**1. శ్రీ కందుకూరి చిన్న అబ్బాయి, ...రుణగ్రహీత, 2. శ్రీమతి కందుకూరి వీరమ్మ, భర్త చిన్న అబ్బాయి...........సహ-రుణగ్రహీత, నివాసం:** డోర్ నం.2-214, పొట్లూరు గ్రామం, సావల్యపురం మండలం, పొట్లూరు, ప్రభుత్వ పాఠశాల దగ్గర, రూరల్ గుంటూరు, ఆం.ప్ర.-522646. **LAN No. AP/GNT/GNTR/A000000085.**	06/03/2024	**30.04.2024 & 30.04.2024 నాటి వడ్డీతోసహా రూ.3,80,131/-** (రూపాయలు మూడు లక్షల ఎనభై వేల నూటా ముప్పై ఒకటి మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: అన్ని ఈజిమెంటరీ హక్కులతోపాటు నరసారావుపేట్ రీజియన్ జిల్లా పల్నాడు జిల్లా, ఎస్ఆర్ఓ వినుకొండ, సావల్యపురం మండలం, పొట్లూరు గ్రామం, పొట్లూరు గ్రామపంచాయతి ఏరియా, డి.నం.520/డి, డోర్ నం.2-214, అసెస్మెంట్ నం.758లో గల 121చ.గ.లు లేదా 101.64చ.మీ.ల విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం కలిగియున్న ఆర్‌సిసి భవనము& ల్యాండ్ మొత్తం. సరిహద్దులు: తూర్పు: గాలి వేంకటేశ్వర్లుకు చెందిన ల్యాండ్, పడమర: పంచాయతి రోడ్డు, ఉత్తరం: కందుకూరి ఐలయ్యకు చెందిన సైటు, దక్షిణం: సిద్ధాల సామ్యేలుకు చెందిన ఇల్లు, రిజిస్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నం.11135/202 తేది: 06.09.2022 ఎస్ఆర్ఓ వినుకొండ.		
11	**1. శ్రీ పుల్లగూర శేఖర్, ...రుణగ్రహీత, 2. శ్రీ పుల్లగూర ఆనంద రావు తండ్రి రత్నం, నివాసం: 2-58-1, ఎస్‌సి కాలనీ...........సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి పుల్లగూర అంజలి, నివాసం:** 2-58-1, ఎస్‌సి కాలనీ, మెయిన్ రోడ్, వాటర్ ట్యాంక్, చందావరం గ్రామం, నరసారావుపేట్, ఆం.ప్ర.-522549. **LAN No. AP/GNT/GNTR/A000000090**	06/03/2024	**30.04.2024 & 30.04.2024 నాటి వడ్డీతోసహా రూ.8,24,378/-** (రూపాయలు ఎనిమిది లక్షల ఇరువై నాలుగు వేల మూడు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: గుంటూరు జిల్లా ప్రస్తుతం పల్నాడు జిల్లాలో, నర్సారావుపేట్ రీజియన్ జిల్లా, నర్సారావుపేట్ సబ్-డిస్ట్రిక్ట్, నాదేండ్ల మండలం, చందావరం గ్రామపంచాయతి ఏరియా, చందావరం గ్రామం, డోర్ నం.165, ఎక.0.05సెంట్లు లేదా 242చ.గ.లు లేదా 202.312చ.మీ.లలో విస్తీర్ణం ఎక.1.33సెంట్లు సైటు అసంపూర్తి ఆర్‌సిసి దాబా ఇల్లు. సరిహద్దులు: తూర్పు: గారపాటి కోటి స్వామి ఇల్లు-66అ.లు, పడమర: పం చాయత్ బాజార్-66అ.లు, ఉత్తరం: గారపాటి లక్ష్మయ్యకు చెందిన ఇల్లు-33అ.లు, దక్షిణం: సుదర్శనం నాగేశ్వరమ్మకు చె దిన ఇల్లు-33అ.లు, ఈ పై సరిహద్దుల్లో ఎక.0-05 లేదా 242చ.గ.లు లేదా 202-312చ.మీ.ల సైటు.		
12	**1. శ్రీ కధమ రమేశ్, తండ్రి రామారావు, ...రుణగ్రహీత, 2. శ్రీమతి లక్ష్మి కధమ,...........సహ-రుణగ్రహీత, నివాసం:** డోర్ నం. 18-56, రాముల వారి టెంపుల్ దగ్గర, చంద్రపాలెం, పిడుగురాళ్ల టౌన్, పల్నాడు జిల్లా, ఆం.ప్ర.-522413. **LAN No. AP/GNT/GNTR/A000000124.**	06/03/2024	**30.04.2024 & 30.04.2024 నాటి వడ్డీతోసహా రూ.7,95,283/-** (రూపాయలు ఏడు లక్షల తొంభైఐదు వేల రెండు వందల ఎనభై మూడు మాత్రమే)
	ఏదైతే ఇంటరెస్ట్ క్రియేట్‌చేయబడిన సెక్యూర్డ్ అసెట్ వివరణ: పల్నాడు జిల్లా, నర్సారావుపేట్ రీజియన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్-డిస్ట్రిక్ట్, పిడుగురాళ్ల మున్సిపల్ ఏరియా, బ్లాక్ నం.18, పిడుగురాళ్ల గ్రామం, డి.నం.855/47, డోర్ నం.18-57/2, అసెస్మెంట్ నం.1132008041, విస్తీర్ణం 96.8చ.గ.లు లేదా 80.92చ.మీ.ల సైటు, ఆర్‌సిసి దాబా ఇంటితోసహా. సరిహద్దులు: తూర్పు: బజార్-24, పడమర: యరగాని అమర్‌కు చెందిన సైటు-20'6, ఉత్తరం: బజారు 41'6, దక్షిణం: జగటపు వెంకటేశ్వర్లుకు చెందిన సైటు-36'8. ఈ పై సరిహద్దుల్లో 96.8చ.గ.లు లేదా 80.92 చ.మీ.ల సైటు ఆర్‌సిసి దాబా ఇంటితో రిజిస్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ నం.6572/2022 తేది: 05.07.2022 ఎస్ఆర్ఓ పిడుగురాళ్ల.		

పై రుణగ్రహీతలు, సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీచేయు తేదీ నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్& ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదీన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీచేయు తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.

తేది: 16.05.2024, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఐదవ దశ పోలింగ్‌లో 23 శాతం మంది నేరచరితులే

- క్రైం రికార్డ్స్ , సంపన్నుల్లోనూ బిజెపి అభ్యర్థులదే అగ్రస్థానం
- ముగ్గురు అత్యంత ధనవంతులు
- ఒక్కరు మినహా, అందరి వద్ద కోటి పైగా ఆస్తి

న్యూఢిల్లీ : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 20 న ఐదవ దశ పోలింగ్ నిర్వహించటానికి కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఎన్నికల్లో మొత్తం 695 మంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. వీరు దాఖలు చేసిన నామినేషన్‌లలో ప్రస్తావించిన అంశాలతో అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) నివేదిక వెల్లడించింది. అభ్యర్థుల ఆస్తుల వివరాలతో పాటు నేర చరిత్ర, తీవ్రమైన నేరాలు కూడా ఉన్నాయి.

ఐదవ దశలో జమ్ముకాశ్మీర్, బీహార్, లఢక్, జార్ఖండ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో ఎన్నికలు జరగనున్నాయి. బరిలో నిలిచిన అభ్యర్థుల్లో ఇరవై మూడు శాతం మంది (అంటే 159 మందిపై) క్రిమినల్ కేసులున్నట్టు అఫిడవిట్‌లో పొందుపర్చారు. వీరిలో 122 మంది (అంటే 18 శాతం మంది) అభ్యర్థులపై తీవ్ర నేరారోపణలు ఉన్నట్టు గుర్తించారు. గరిష్టంగా ఐదేళ్ల లేదా అంతకంటే ఎక్కువ శిక్ష పడే అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపింది. నాన్ బెయిలబుల్, సర్కారు ఆస్తులకు నష్టాన్ని కలిగించిన నేరచరితులు ఉన్నారు. తీవ్రమైన నేరాలలో దాడి, హత్య, కిడ్నాప్, లైంగికదాడికి సంబంధించిన కేసులూ ఉన్నాయి. అవినీతి నిరోధక చట్టం కింద నేరాలు, మహిళలపై నేరాలు కూడా ఇందులో ఉన్నాయి.

నేరాలిలా...

ఈ నివేదిక ప్రకారం, ఐదవ దశలో ముగ్గురు అభ్యర్థులు దోషులుగా నిర్ధారించిన కేసులున్నాయి. నలుగురు అభ్యర్థులు తమపై హత్య కేసులు నమోదైనట్టు తెలిపారు. 28 మంది అభ్యర్థులు హత్యాయత్నానికి సంబంధించిన కేసులను ప్రకటించగా, 10 మంది తమపై ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన కేసులున్నాయని పేర్కొన్నారు.

మహిళలకు సంబంధించిన కేసులలో 29 మంది అభ్యర్థులు దోషులుగా ఉన్నట్టు తెలిపారు. ఒక అభ్యర్థిపై లైంగిక దాడికి సంబంధించిన కేసు ఉన్నట్టు అఫిడవిట్‌లో పొందుపరచటం విశేషం.

ప్రధాన పార్టీకి చెందిన వారి వివరాలు తీసుకుంటే.. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)కి చెందిన పది మంది అభ్యర్థులలో ఐదుగురు, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికి చెందిన ఆరుగురిలో ముగ్గురు అభ్యర్థులు అసదుద్దీన్ ఒవైసీ నేతత్వంలోని మజ్లిస్ పార్టీకి చెందిన నలుగురిలో ఇద్దరు అభ్యర్థులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి. బీజేపీకి చెందిన 40 మంది అభ్యర్థుల్లో 19 మంది, కాంగ్రెస్‌కు చెందిన 18 మందిలో ఎనిమిది మంది, తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ)కు చెందిన ఏడుగురిలో ముగ్గురిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి.

ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేనలో ఎనిమిది మందిలో ముగ్గురు, రాష్ట్రీయ జనతాదళ్‌కు చెందిన నలుగురిలో ఒకరు, బిజు జనతాదళ్(బీజేడీ)కు చెందిన ఐదుగురిలో ఒక అభ్యర్థిపై నేర చరిత్ర ఉన్నట్టు అఫిడవిట్‌లో తెలిపారు. ఈ నివేదిక మొత్తం 49 నియోజకవర్గాల్లోని ఇరవై ఆరింటిలో రెడ్ అలెర్ట్ ఉందని, ఈ ప్రాంతాల్లో ముగ్గురు కంటే ఎక్కువ మంది క్రిమినల్ కేసులు కలిగి ఉన్నారని తెలిపింది.

33 శాతం మంది కోటీశ్వరులే..

695 మంది అభ్యర్థుల్లో 227 మంది అంటే 33 శాతం మందికి రూ.కోటి పైనే ఆస్తులు ఉన్నట్టు పేర్కొన్నారు. సమాజ్‌వాదీ పార్టీకి చెందిన 10 మంది అభ్యర్థులు, ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేనలోని ఆరుగురు, రాష్ట్రీయ జనతాదళ్‌కు చెందిన నలుగురు, శరద్‌పవార్‌కు చెందిన నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్యర్థులు కోటిపైనే ఆస్తులున్నట్టు వెల్లడించారు. బీజేపీకి చెందిన 40 మంది అభ్యర్థుల్లో 36 మంది, ఉద్ధవ్ ఠాక్రేకు చెందిన శివసేన వర్గానికి చెందిన ఎనిమిది మంది అభ్యర్థుల్లో ఏడుగురు, తణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఏడుగురు అభ్యర్థుల్లో ఆరుగురు, కాంగ్రెస్‌కు చెందిన 18 మంది అభ్యర్థుల్లో 15 మంది రూ. 1 కోటిపైనే ఆస్తులు ఉన్నట్టు ఆఫిడవిట్ దాఖలు చేశారు.

బిజూ జనతాదళ్‌కు చెందిన ఐదుగురు అభ్యర్థుల్లో నలుగురు, మజ్లిస్‌కు చెందిన నలుగురిలో ఇద్దరు అభ్యర్థులు కోటి రూపాయలకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారని విశ్లేషించారు.

అత్యంత సంపన్నులుగా ముగ్గురు

ఉత్తరప్రదేశ్‌కు చెందిన బీజేపీ అభ్యర్థి అనురాగ్ శర్మ రూ. 212 కోట్లకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారు, మహారాష్ట్ర నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నిలబడిన నీలేష్ భగవాన్ సాంబరే రూ. 116 కోట్లకు పైగా ఆస్తులను కలిగి ఉన్నారు.

ముంబై నార్త్ స్థానం నుంచి పోటీ చేస్తున్న కేంద్ర మంత్రి, బీజేపీ నేత పీయూష్ గోయల్ రూ. 110 కోట్లకు పైగా ఆస్తులతో అత్యంత సంపన్నుల జాబితాలో మూడో స్థానంలో నిలిచారు.కాగా, జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా నుంచి పోటీ చేస్తున్న మహ్మద్ సుల్తాన్ గనై అత్యల్పంగా ప్రకటించిన ఆస్తులు రూ.67 మాత్రమే.

మోడీకి మరో గట్టి ఎదురు దెబ్బ

న్యూఢిల్లీ: రాజ్యాంగాన్ని, న్యాయాన్ని సవాల్ చేస్తూ మితిమీరిన అధికారాన్ని చలాయిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో మరోసారి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ అరెస్టు చెల్లదని సుప్రీం కోర్టు నిర్ద్వంద్వంగా తీర్పు ఇవ్వడంతో ఎన్నికల వేళ ప్రజాస్వామ్యాన్ని చెరచేందుకు కేంద్రం చేస్తున్న యత్నాలపై న్యాయ వ్యవస్థ నిరంతరం జోక్యం చేసుకోవాల్సి వస్తున్నది.

- ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిలు మంజూరు చేయడంతో ఆయనను, ఆయన పార్టీని ఎన్నికల్లో దెబ్బతీయాలని చూసిన బిజెపికి దిమ్మతిరిగే షాక్ తగిలింది.
- బీమా కొరెగావ్ కేసులో సామాజిక కార్యకర్త గౌతమ్ నవ్‌లఖాకు రెండు రోజుల క్రితం సుప్రీం బెయిలు మంజూరు చేసింది. ఈ కేసులో విచారణ పూర్తి కావడానికి చాలా రోజులు పట్టే అవకాశముందని దర్యాప్తు సంస్థ పేర్కొనడంతో కోర్టు ఆయనకు బెయిలు ఇచ్చింది.
- ఉపా కింద నమోదయిన ఈ కేసులో జైలుకెళ్లిన ఏడుగురికి బెయిలు లభించింది. దీనిని బట్టి బిజెపి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు కోర్టు గట్టి హెచ్చరించింది.
- బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఎలక్టొరల్ బాండ్ల స్కీము పెద్ద స్కాముగా మారింది. పెలక్టొరల్ బాండ్లు రాజ్యంగ విరుద్ధమని సుప్రీం కోర్టు తీర్పు చెప్పడంతో బడా కార్పొరేట్లకు, బిజెపికి మధ్య వున్న అపవిత్ర బంధం బట్టబయలైంది. ఎన్నికలయ్యేదాకా ఈ బాండ్ల వివరాలు బయటకు రాకుండా తొక్కిపట్టాలని మోడీ ప్రభుత్వం శత విధాలా ప్రయత్నించింది.
- ఎస్‌బిఐ చేత జాప్యం చేయించాలని చూసింది. కానీ సుప్రీం కోర్టు కొరడా ఝుళిపించడంతో స్టేట్ బ్యాంక్ పూర్తి సమాచారాన్ని బయటపెట్టక తప్పలేదు.
- రాష్ట్రాలకు రుణాలు పొందే రాజ్యాంగబద్ధమైన హక్కును కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ వివక్షాపూరిత చర్యను కేరళ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేయడంతో అక్కడ కూడా కేంద్రానికి ఎదురుదెబ్బ తగిలింది.

బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ 5లక్షల నష్టపరిహారం

- సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంతో మృతిచెందిన వారి కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల నష్ట పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రమాదం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి రూ 50వేల చొప్పున అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలను అందించాలని కోరారు.

లైంగిక దాడిని అడ్డుకున్నందుకు యువతి హత్య

బెంగళూరు : తనపై జరుగుతున్న లైంగిక దాడిని అడ్డుకోవడమే ఆ యువతి చేసిన నేరంగా మారింది. లైంగిక దాడిని అడ్డుకున్నందుకు ఒక యువతిని ఒక యువకుడు హత్య చేసిన ఘటన కర్ణాటకలోని హుబ్బల్లి జిల్లాలో జరిగింది. జిల్లాలోని వీరాపూర్ ఓని గ్రామానికి చెందిన 21 ఏళ్ల విశ్వ అలియాస్ గిరీష్ సావంత్, పొరుగింటి యువతి అంజలి అంబిగేరా (20)ను ప్రేమ పేరుతో వేధించేవాడు. బుధవారం తెల్లవారుజామున ఆమె ఇంట్లోకి చొరబడి లైంగిక దాడికి ప్రయత్నించగా ఆమె ప్రతిఘటించింది. దీంతో గిరీష్ ఆగ్రహానికి గురై.. అంజలిని కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. అంజలి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న గిరీష్‌ను అరెస్టు చేసేందుకు పోలీసులు గాలిస్తున్నారు.

రఫాలో సైనిక చర్య ఆపండి

- యూరోపియన్ యూనియన్ పిలుపు

బ్రసెల్స్: దక్షిణ గాజా నగరమైన రఫాలో సైనిక చర్యను ఆపాలని యూరోపియన్ యూనియన్ (ఇయు) బుధవారం ఇజ్రాయిల్‌కు పిలుపునిచ్చింది. అది అలా చేయకపోతే యూనియన్‌తో సంబంధాలు క్లిష్టతరమవుతాయని హెచ్చరించింది. యూరోపియన్ యూనియన్ ఎక్స్‌టర్నల్ యాక్షన్ సర్వీస్ (ఇఇఎఎస్) నివేదిక ఆధారంగా ఈ హెచ్చరిక జారీ చేసింది. తనను తాను రక్షించుకునే హక్కు ఇజ్రాయిల్‌కు ఉందని అంటూనే, అంతర్జాతీయ మానవతా చట్టానికి అనుగుణంగా వ్యవహరించాలని, పౌరుల భద్రతను కాపాడాలని ఇయు కోరింది.

భువనేశ్వర్-యలహంక మధ్య ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ

వేసవి ప్రయాణికుల రద్దీ దృష్ట్యా భువనేశ్వర్-యలహంక మధ్య వేసవి పత్యేక రైళ్లు నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. 02811 భువనేశ్వర్-యలహంక ప్రత్యేక రైలు జూన్ 1 నుంచి 29వ తేదీ వరకు ప్రతి శనివారం రాత్రి 19.15 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి, మరుసటి రోజు తెల్లవారుజామున 01.53 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది.

అక్కడి నుంచి 01.53 గంటలకు బయలుదేరి అదేరోజు రాత్రి 23.55 గంటలకు యలహంక చేరుకుంటుంది. 02812 యలహంక-భువనేశ్వర్ ప్రత్యేక రైలు జూన్ 3 నుంచి జులై 1వ తేదీ వరకు ప్రతి సోమవారమూ ఉదయం 05.00 గంటలకు యలహంకలో బయలుదేరి, మరుసటి రోజు 04.30 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 04.32 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 12.15 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు ఖుర్దా రోడ్డు, బ్రహ్మపూర్, పలాస, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, కొత్తవలస, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, నంద్యాల, డోన్, ధర్మవరం, భువనగిరి సత్యసాయి ప్రశాంతి నిలయం మీదుగా ప్రయాణిస్తాయి.

నన్ను చంపేందుకు చెవిరెడ్డి కుట్ర

- చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నాని

ప్రజాశక్తి - తిరుపతి

ఓటమి భయంతోనే, తనను చంపేందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనపై హత్యాయత్నం చేశారని చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. పద్మావతి మహిళా యూనివర్సిటీ గేట్ ఎదుట మంగళవారం మధ్యాహ్నం వైసిపి నాయకులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ... 'చంపేయండిరా.. బై ఎలక్షన్స్ వస్తాయి' అంటూ వైసిపి మూక తనపై హత్యాయత్నానికి పాల్పడిందన్నారు. గన్‌మెన్ లేకపోయింటే తనను కచ్చితంగా చంపేసే వారు అని తెలిపారు. ఇవిఎంలకు సీల్ వెయ్యలేదని, వీటిపై ఇసికి ఫిర్యాదు చేశానని తెలిపారు. ఓటమిని భరించలేని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇలా తన అనుచరులతో హత్యాయత్నం చేయించడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు.

అంతకు మునుపు తమకు న్యాయం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున పులివర్తి నాని భార్య సుధారెడ్డి తిరుచానూరు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. వందలాది మంది కార్యకర్తలు తిరుచానూరుకు వస్తున్న నేపథ్యంలో సుధారెడ్డిని ముందస్తుగా తిరుచానూరు పోలీసులు అదుపులోకి తీసుకొని సాయంత్రం

మీడియాతో మాట్లాడుతున్న పులివర్తి నాని

విడిచిపెట్టారు. అయితే జిల్లా ఎస్‌పి, పోలీసు యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారని సుధారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. హత్యాయత్నానికి పాల్పడి ఒక్కరోజు గడిచిన, 30 మంది నిందితులకు సంబంధించిన వీడియో ఫుటేజీ అందించినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం: ఎస్‌పి కృష్ణ కాంత్ పాటిల్

తిరుపతి మహిళా యూనివర్సిటీ ఎదుట టిడిపి అభ్యర్థి పులివర్తి నాని పై జరిగిన దాడికి సంబంధించిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తిరుపతి ఎస్‌పి కృష్ణ కాంత్ పాటిల్ పేర్కొన్నారు. పులివర్తి సుధా రెడ్డి, గన్‌మెన్ ధరణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేరకు దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. త్వరలోనే నిందితులందరినీ అరెస్ట్ చేస్తామన్నారు. తిరుపతిలో శాంతిభద్రతల నేపథ్యంలో 144 సెక్షన్‌లో అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతి జిల్లాలో సిఆర్‌పిసి 144 ను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

పులివర్తి నానికి పలువురి పరామర్శ

చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని బుధవారం సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, మాజీ మంత్రి ఎన్.అమర్నాథరెడ్డి, సత్యవేడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం, శ్రీకాళహస్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు పరామర్శించారు.

వైసిపి కార్యకర్తలపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోండి

- డిజిపికి మంత్రుల వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వైసిపి నాయకులు, కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డ తెలుగుదేశం కార్యకర్తలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, మేరుగ నాగార్జున, మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుదవారం వారు రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తాను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ హింసను పెద్దఎత్తున ప్రేరేపిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో హింసను నివారించేందుకు తెలుగుదేశం నాయకులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

పంజాబ్‌కు ఊరట

- కర్రన్ కెప్టెన్సీ ఇన్నింగ్స్
- రాజస్తాన్‌పై ఐదు వికెట్ల తేడాతో గెలుపు

గౌహతి: ప్లే-ఆఫ్ రేసు నుంచి ఇప్పటికే నిష్క్రమించిన పంజాబ్ కింగ్‌కు ఊరట లభించింది. బర్సపర స్టేడియంలో రాజస్తాన్ రాయల్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ ఐదు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మరోవైపు రాజస్తాన్ జట్టుకు ఈ మ్యాచ్‌లో గెలిస్తే ప్లే-ఆఫ్ బెర్త్ పక్కా అనుకున్న దశలో పంజాబ్ చేతిలో ఓటమి నిరాశపరిచింది. టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన రాజస్తాన్ జట్టును పంజాబ్ బౌలర్లు కట్టడి చేశారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 144పరుగులే చేసింది. ఆ లక్ష్యాన్ని పంజాబ్ జట్టు 18.5ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఛేదనలో పంజాబ్ జట్టు ఓ దశలో 48పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో కెప్టెన్ సామ్ కర్రన్(63నాటౌట్; 41బంతుల్లో 5ఫోర్లు, 3 సిక్సర్లు), జితేశ్ శర్మ(23; 20బంతుల్లో 2సిక్సర్లు) మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సామ్ కర్రన్‌కు లభించింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. తొలి ఓవర్‌లోనే యశస్వి జైస్వాల్(4) వికెట్‌ను కోల్పోయింది. పంజాబ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో రాజస్తాన్ పవర్ ప్లే పూర్తయ్యేసరికి కేవలం 38 పరుగులే చేసింది. ఏడో ఓవర్‌లో రాజస్థాన్ రెండో వికెట్‌ను కోల్పోయింది. నాథన్ ఎలిస్ వేసిన 6.4 ఓవర్‌కు బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో రాహుల్ చాహర్‌కు సంజూ శాంసన్(16) క్యాచ్ ఇచ్చాడు. 8వ ఓవర్‌లో భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించి టామ్ కోహ్లెర్ కాడ్‌మోర్(18) క్యాచ్ ఔటయ్యాడు. దీంతో 10 ఓవర్లు పూర్తయ్యేసరికి 58పరుగులే చేసింది. ఆ దశలో అశ్విన్, రియాన్ పరాగ్ కలిసి జట్టుకు కీలక భాగస్వామ్యం అందించారు. 13 ఓవర్‌లో చివరి బంతికి అశ్విన్(28) శశాంక్ సింగ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత వరుస ఓవర్లలో రాజస్తాన్ వికెట్లు కోల్పోయింది. 14వ ఓవర్‌లో ధ్రువ్ జురెల్(0) డకౌట్ అయ్యాడు. 15వ ఓవర్‌లో రాహుల్ చాహర్ వేసిన బంతికి రొవ్‌మన్ పావెల్(4) బౌలర్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చాడు. 18వ ఓవర్‌లో డోనవన్ ఫెరీరా (7) ఔటయ్యాడు. బౌండరీ లైన్ వద్ద రిలీ రోసో సూపర్ క్యాచ్ అందుకోవడంతో ఫెరీరా వెనుదిరిగాడు. రియాన్ పరాగ్ ఒక్కడే ధీటుగా ఆడినప్పటికీ.. హాఫ్ సెంచరీని మిస్ చేసుకున్నాడు. హర్షల్ పటేల్ వేసిన చివరి ఓవర్‌లో రెండో బంతికి ఎల్‌బీడబ్ల్యు అయ్యాడు. ఇక చివరి బంతికి బౌల్ట్ (12) రనౌట్ అయ్యాడు. ఫలితంగా నిర్ణీత 20ఓవర్లు ముగిసేసరికి రాజస్థాన్ 9 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లు సామ్ కర్రన్, హర్షల్ పటేల్, రాహుల్ చాహర్‌కు రెండేసి, ఆర్షదీప్, నాథన్ ఎల్లీస్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

ఛేదనలో పంజాబ్‌కు శుభారంభం దక్కలేదు. స్టార్ బ్యాటర్లు ప్రభ్ సిమ్రన్(6), బెయిర్‌స్టో(14) నిరాశపరిచారు. శశాంక్ సింగ్(0), రూసో(22) రాణించకపోవడంతో పంజాబ్ 48పరుగులకే టాపార్డర్ వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో కెప్టెన్ సామ్ కర్రన్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. చివరి వరకు క్రీజ్‌లో నిలిచి మ్యాచ్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు. అషుతోష్ శర్మ(17నాటౌట్)కి తోడు కర్రన్ అర్ధసెంచరీతో పంజాబ్‌ను గెలిపించాడు. రాజస్తాన్ బౌలర్లు ఆవేశ్ ఖాన్, చాహల్‌కు రెండేసి, బౌల్ట్‌కు ఒక వికెట్ దక్కాయి.

స్కోర్‌బోర్డు...

రాజస్తాన్ ఇన్నింగ్స్: జైస్వాల్ (బి)సామ్ కర్రన్ 4, క్యాడ్మోర్ (సి)జితేశ్ శర్మ (బి)చాహల్ 18, సంజు శాంసన్ (సి)రాహుల్ చాహర్ (బి)ఎల్లిస్ 18, రియాన్ పరాగ్ (ఎల్‌బి)హర్షల్ పటేల్ 48, అశ్విన్ (సి)శశాంక్ సింగ్ (బి)అర్షదీప్ 28, ధృవ్ జురెల్ (సి)హర్‌ప్రీత్ బ్రార్ (బి)సామ్ కర్రన్ 0, రువాన్ పావెల్ (సి అండ్ బి)రాహుల్ చాహర్ 4, ఫెర్రీరా (సి)రూసో (బి)హర్షల్ పటేల్ 7, బౌల్ట్ (రనౌట్)శశాంక్ సింగ్/బెయిర్‌స్టో 12, ఆవేశ్ ఖాన్ (నాటౌట్) 3, అదనం 2. (20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 144పరుగులు.

వికెట్ల పతనం: 1/4, 2/40, 3/42, 4/92, 5/97, 6/102, 7/126, 8/138, 9/144

బౌలింగ్: సామ్ కర్రన్ 3-0-24-2, ఆర్షదీప్ సింగ్ 4-0-31-1, నాథన్ ఎల్లీస్ 4-0-24-1, హర్షల్ పటేల్ 4-0-28-2, రాహుల్ చాహర్ 4-0-26-2, హర్‌ప్రీత్ బ్రార్ 1-0-10-0

పంజాబ్ ఇన్నింగ్స్: ప్రభ్‌సిమ్రన్ సింగ్ (సి)చాహల్ (బి)బౌల్ట్ 6, బెయిర్‌స్టో (సి)రియాన్ పరాగ్ (బి)చాహల్ 14, రూసో (సి)జైస్వాల్ (బి)ఆవేశ్ ఖాన్ 22, శశాంక్ సింగ్ (ఎల్‌బి)ఆవేశ్ ఖాన్ 0, సామ్ కర్రన్ (నాటౌట్) 63, జితేశ్ శర్మ (సి)రియాన్ పరాగ్ (బి)చాహల్ 22, అషుతోష్ శర్మ (నాటౌట్) 17, అదనం 1. (18.5 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 145పరుగులు.

వికెట్ల పతనం: 1/6, 2/36, 3/36, 4/48, 5/111

బౌలింగ్: బౌల్ట్ 3-0-27-1, సందీప్ శర్మ 4-0-28-0, ఆవేశ్ ఖాన్ 3.5-0-28-2, అశ్విన్ 4-0-31-0, చాహల్ 4-0-31-2.

మైస్నమ్ సంచలనం

- తొలిరౌండ్‌లో ప్రణయ్‌కు ఝలక్
- థాయ్‌లాండ్ ఓపెన్

బ్యాంకాక్ : థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో పెను సంచలనం నమోదైంది. 9వ ర్యాంక్ ఆటగాడు హెచ్‌ఎస్ ప్రణయ్‌ను భారత్‌కే చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారుడు మీరాబ లువాంగ్ మైస్నమ్ తొలిరౌండ్‌లో ఝలక్ ఇచ్చాడు. అర్హత మ్యాచ్‌లు ఆడి భారత్‌నుంచి మెయిన్ డ్రాలోకి ప్రవేశించిన ఏకైక షట్లర్ మైస్నమ్ మాత్రమే. బుధవారం హోరాహోరీగా సాగిన తొలిరౌండ్ పోటీలో మైస్నమ్ 21-19, 21-18తో వరుససెట్లలో ప్రణయ్‌ను చిత్తుచేశాడు. ఈ మ్యాచ్ కేవలం 55 నిమిషాల్లోనే ముగిసింది. మైస్నమ్ 85వ ర్యాంక్ ప్లేయర్. ఇతర తొలిరౌండ్ పోటీల్లో కిరణ్ జార్జి 15-21, 21-13, 17-21తో మాడ్స్ క్రిస్టోఫర్(డెన్మార్క్), సతీశ్ కరుణాకరన్ 13-21, 17-21తో హాంకాంగ్ చైనా షట్లర్ జాసన్ గునావాన్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మహిళల సింగిల్స్‌లో 51వ ర్యాంకర్ అస్మిత చాలిహా మినహా.. మిగిలిన షట్లర్లందరూ పరాజయాన్ని చవిచూశారు. తొలిరౌండ్‌లో అస్మిత 19-21, 21-15, 21-14తో 54

నిమిషాల్లో ఇండోనేషియాకు చెందిన ఈస్టర్ నురుమూను ఓడించి రెండోరౌండ్‌కు చేరింది. ఫారూఖీ 13-21, 13-21తో గువా(చైనా), మాల్విక బన్సోద్ 11-21, 10-21తో హాన్(చైనా), హుడా 21-14, 14-21, 9-21తో టాన్(జర్మనీ) చేతిలో పరాజయాన్ని చవిచూశారు. ఇక పురుషుల డబుల్స్‌లో టాప్‌సీడ్ చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ శుభారంభం చేశారు. తొలిరౌండ్‌లో వీరు 21-13, 21-13తో మలేషియాకు చెందిన టాంగ్-వూయ్, నూర్ మహ్మద్‌లను ఓడించారు. ఇక పురుషుల డబుల్స్‌లో ఎస్ పాండా-ఆర్ పాండా 21-9, 21-5తో భారత షట్లర్లను చిత్తుచేసి రెండోరౌండ్‌లోకి దూసుకెళ్లారు.

కోచ్ పదవికి దరఖాస్తులకు ఆహ్వానం : బిసిసిఐ

న్యూఢిల్లీ: భారత ప్రధాన కోచ్ పదవికి భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) దరఖాస్తులను ఆహ్వానించింది. వెస్టిండీస్, అమెరికా వేదికలుగా జరిగే టి20 ప్రపంచకప్‌తో ప్రస్తుత చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త కోచ్ కోసం బిసిసిఐ నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 27 ఆఖరి తేదీగా ప్రకటించింది. 'చీఫ్ కోచ్ ఎంపిక ప్రక్రియలో దరఖాస్తులను పూర్తిగా పరిశీలిస్తాం. ఆ తర్వాత వ్యక్తిగత ఇంటర్వ్యూలు చేసి తుది జాబితాను వెల్లడిస్తాం' అని బిసిసిఐ ఓ ప్రకటనలో పేర్కొంది. 60ఏళ్లలోపు జాతీయ జట్టు తరఫున 30టెస్టులు లేదా 50వన్డేలతోపాటు రెండేళ్ల పాటు కోచ్‌గా పనిచేసిన అనుభవం తప్పనిసరి అని పేర్కొంది.

27 వారాల గర్భవిచ్ఛిత్తికి సుప్రీం నిరాకరణ

- పిండానికీ జీవించే హక్కు ఉందని వ్యాఖ్య

న్యూఢిల్లీ : తల్లి కడుపులోని పిండానికీ జీవించే ప్రాథమిక హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 27 వారాల గర్భాన్ని తొలగించాలంటూ 20 ఏళ్ల అవివాహిత చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన సుప్రీంకోర్టు బుధవారం తోసిపుచ్చింది. 'గర్భం దాల్చి ఏడు నెలలు పూర్తి కావొస్తోంది. చిన్నారి మనుగడ మాటేమిటీ? ఆ సమస్యను ఎలా పరిష్కరిస్తారు? తల్లి కడుపులోని పిండానికీ జీవించే ప్రాథమిక హక్కు ఉంది. దాని గురించి ఏం చెబుతారు?' మెడికల్ బోర్డు ఇచ్చిన నివేదిక ప్రకారం.. పిండంతోపాటు తల్లి కూడా పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో ఆ గర్భాన్ని కొనసాగించేందుకు మహిళకు ఎటువంటి ప్రమాదం లేదు. గర్భవిచ్ఛిత్తికి నైతికంగా, చట్టపరంగా అనుమతి లేదు. చట్టానికి విరుద్ధంగా ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేం' అని ధర్మాసనం స్పష్టంచేసింది.

తన గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని కోరుతూ ఢిల్లీకి చెందిన ఒక మహిళ అక్కడి హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన న్యాయస్థానం.. 27 వారాల గర్భం కావడంతో... దాన్ని తొలగించేందుకు నిరాకరిస్తూ మే 3న తీర్పు వెలువరించింది. దీనిని బాధిత మహిళ సుప్రీంకోర్టులో సవాలు చేయగా.. జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారించింది. మహిళ తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు కేవలం తల్లి గురించే చెబుతోందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నందున.. డెలివరీ అయ్యేవరకు అది తల్లి హక్కు అవుతుందన్నారు. తన క్లయింటు నీట్ పరీక్షకు సిద్ధమవుతున్నారని.. తీవ్ర మానసిక వేదనతో బయటకు కూడా రాలేకపోతున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సమాజాన్ని ఎదుర్కోలేరన్నారు. ఈనేపథ్యంలో ఆమె మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఉన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.

విదేశీ పర్యటనలను వాయిదా వేసుకున్న జెలెన్‌స్కీ

కీవ్ : ఈ వారం చివరిలో జరపాల్సిన విదేశీ పర్యటనలను ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ వాయిదా వేసుకున్నారని ఆయన పత్రికా కార్యదర్శి సెర్గి నికిఫోరోవ్ ప్రకటించారు. రాబోయే రోజుల్లో తాను జరపాల్సిన అంతర్జాతీయ పర్యటనలను వాయిదా వేసి, కొత్త తేదీలను ఖరారు చేయాల్సిందిగా ఆయన ఆదేశించినట్లు తెలిపారు. సరిహద్దు ఖర్కోవ్ ప్రాంతంలో రష్యా దాడుల నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు వెలువడ్డాయి. శుక్రవారం జెలెన్‌స్కీ స్పెయిన్‌కు వెళ్లాల్సి వుంది. ఆ తర్వాత ఆయన పోర్చుగల్ వెళతారని భావించారు. పోర్చుగల్‌తో ద్వైపాక్షిక భద్రతా సహకార ఒప్పందంపై సంతకాలు చేయాల్సి వుంది. ఈ వాయిదాకు గల కారణాలేంటనేది ఆయన వెల్లడించలేదు. కానీ ఖర్కోవ్ దాడులే కారణమని తెలుస్తోంది. పశ్చిమ దేశాల నుండి ఆయుధాలు రావడంలో జాప్యం జరుగుతున్న కారణంగా తాము రష్యా దాడులను తిప్పికొట్టలేని స్థితిలో వున్నామని ఉక్రెయిన్ అధికారులు చాలా కాలం నుండే చెబుతూ వస్తున్నారు. మే మధ్యనాటికి ఈ పరిస్థితులు తీవ్రం కావచ్చని ఏప్రిల్‌లోనే కీవ్ మిలటరీ ఇంటెలిజెన్స్ హెడ్ చెప్పారు.

నక్బా 76వ వార్షికోత్సవాన్ని జరుపుకున్న పాలస్తీనీయన్లు

గాజా : తమ మాతృ భూమిని కోల్పోయిన రోజును (విపత్తు దినం) గా ప్రతి యేటా జరుపుకున్నట్టే ఈ సారి కూడా పాలస్తీనీయన్లు జరుపుకున్నారు. 1948లో పాలస్తీనా గడ్డపై హైఫా సమీపంలో ఇజ్రాయిల్‌ను సృష్టించే సమయంలో జరిగిన యుద్ధం (దీనినే మొదటి అరబ్- ఇజ్రాయిల్ యుద్ధం అని అంటారు) లో ఏడు లక్షల మందికిపైగా పాలస్తీనీయులు తమ సొంత గడ్డ నుంచి బలవంతంగా తరిమివేయబడ్డారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం మే15న నక్బా దినాన్ని పాటిస్తారు. ఎప్పటిలానే ఈ సారి కూడా వెస్ట్ బ్యాంక్ నగరమైన రమల్లాలో భారీ కవాతు నిర్వహించారు. నక్బా 76 వ వార్షికోత్సవానికి సూచికగా 76 సెకన్లపాటు సైరన్లు మోగించారు. పాలస్తీనా శరణార్థులు, వారి వారసులు మొత్తం 60 లక్షల మంది దాకా ఉంటారని ఐరాస అంచనా. ప్రపంచంలో దాదాపు కోటి నలభై లక్షల మంది పాలస్తీనీయులు ఉన్నారు. వారిలో సగం మంది వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలెం, గాజా స్ట్రిప్, ఇజ్రాయిల్‌లో నివసిస్తున్నారు. ఇజ్రాయిల్‌లోని దాదాపు కోటి మంది జనాభాలో 20 శాతం మంది అరబ్బులు. నక్బా వార్షికోత్సవం సందర్భంగా పాలస్తీనియన్ శరనార్థులను తిరిగి రావాలని, గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని వెంటనే ఆపాలని పిలుపునిచ్చారు.

జార్ఖండ్ మంత్రి అలంగిర్ అరెస్టు

రాయ్‌పూర్ : ఒక మనీలాండరింగ్ కేసులో జార్ఖండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు అలంగిర్ అలంను ఇడి బుధవారం అరెస్టు చేసింది. ఈ కేసులో 70 ఏళ్ల మంత్రి అలంను వరసగా రెండో రోజు బుధవారం ఆరు గంటల పాటు ప్రశ్నించిన అనంతరం అరెస్టు చేసినట్లు సమాచారం. మంగళవారం కూడా మంత్రిని ఇడి తొమ్మిది గంటల పాటు ప్రశ్నించింది. గతవారంలో మంత్రి పనిమనిషి జహంగీర్ ఆలం ఇంటి నుంచి రూ 32 కోట్ల నగదును ఇడి స్వాధీనం చేసుకున్న ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసులో ఇప్పటికే జహంగీర్‌ను, మంత్రి వ్యక్తిగత కార్యదర్శి సంజీవ్ కుమార్ లాల్‌ను ఇడి అరెస్టు చేసింది. కస్టడీ కోరుతూ పిఎంఎల్‌ఎ కోర్టులో హాజరు పరిచింది. బుధవారం అరెస్టయిన అలం 2000లో తొలిసారిగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. స్పీకర్‌గా కూడా పనిచేశారు.

గుజరాత్‌లో విషాదం

- ఒకే కుటుంబంలో ఏడుగురు మృతి

గాంధీనగర్ : గుజరాత్‌లో ఘోర విషాదం చోటుచేసుకుంది. నర్మదా నదిలో ఈతకు నదికి వెళ్లిన ఓ కుటుంబంలో ఏడుగురు మతి చెందారు. మతుల్లో చిన్నారులు కూడా ఉన్నారు. నర్మదా జిల్లాలోని పోయిచా వద్ద ఈ దారుణం జరిగింది. వేసవిలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే వారు రెస్క్యూ టీమ్‌తో అక్కడికి చేరుకున్నారు. అయితే ఈ ఘటన మంగళవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ప్రమాదం చోటుచేసుకుని 24 గంటలు గడిచినా వారి ఆచూకీ లభించలేదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వీరందరూ వేసవి నేపథ్యంలో సరదాగా ఈత కొట్టేందుకు ఇక్కడికి వచ్చారు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు ఈ దుర్ఘటన జరిగింది. మతుల్లో చిన్నారులు న్నారు. నీట మునిగిన వారి కోసం నేషనల్ డిజాస్టర్ రెస్క్యూ ఫోర్స్ (ఎన్ డీఆర్ ఎఫ్), వడోదర అగ్నిమాపక బందం గాలింపు చర్యలు చేపట్టింది. రోజు గడిచినా ఇంకా వారి ఆచూకీ దొరకడం లేదు. ఈ ఘటన గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మనీష్ సిసోడియా కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా జ్యుడిషియల్ కస్టడీని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరోసారి పొడిగించింది. ఈ నెల 30 వరకు కస్టడీ పొడగిస్తున్నట్లు ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ఈ ఆదేశాలు ఇచ్చారు. ఇడి గతేడాది మార్చి 9న మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసింది. సిసోడియా తరుపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ సిసోడియాకు బెయిల్ మంజారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో ఇడి, సిబిఐలు వరసగా వ్యక్తులను అరెస్టు మాత్రమే చేస్తున్నాయని, విచారణను త్వరగా ముగించే ప్రశ్నే లేదని తన వాదన వినిపించారు. ఇడి తరుపు న్యాయవాదులు సిసోడియాకు బెయిల్ మంజారు చేయవద్దని కోర్టుకు విన్నవించారు.

సచిన్ సెక్యూరిటీ గార్డు ఆత్మహత్య

ముంబయి: భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కు నిత్యం రక్షణగా నిలుస్తున్న ఒక గార్డు తుపాకీతో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్టేట్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్ అయిన ప్రకాశ్ కాప్డే.. సచిన్ వీవీఐపీ సెక్యూరిటీలో విధులు నిర్వర్తిస్తున్నాడు. మహారాష్ట్రలోని జామ్నెర్ పట్టణంలోని అతడి స్వస్థలంలో ఈ ఘటన జరిగింది. మీడియా కథనం ప్రకారం.. కాప్డే (39) కొన్ని రోజులు సెలవు తీసుకొని తన స్వగ్రామానికి వెళ్లినట్లు ఆ అధికారి తెలిపారు. అక్కడే తన సర్వీస్ తుపాకీతో మెడపై కాల్చుకున్నాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత తన ఇంట్లోనే అతడు ప్రాణాలు తీసుకున్నట్లు జామ్నర్ పోలీసులు వెల్లడించారు. "ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు జరుగుతోంది. వ్యక్తిగత కారణాల వల్ల అతడు ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చు. విచారణ పూర్తయిన తర్వాత వివరాలు వెల్లడవుతాయి" అని చెప్పారు. అతడికి తల్లిదండ్రులు, భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాప్డే వీవీఐపీ సెక్యూరిటీలోని గార్డు కావడంతో.. ఈ ఘటనపై ఎస్ఆర్‌పీఎఫ్ స్వతంత్ర దర్యాప్తు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

బిజెపికి బాయ్‌కాట్ భయం

- పంజాబ్, హర్యానా గ్రామాల్లో రైతు నిరసనల ఎఫెక్ట్
- ఎక్కడికక్కడ నల్లజెండాలు, నినాదాలతో నాయకులను అడ్డుకుంటున్న వైనం
- కాషాయపార్టీకి గ్రామీణ ఓటర్ల నుంచి ఎదురుదెబ్బ తగిలే అవకాశం : రాజకీయ విశ్లేషకులు

చండీగఢ్ : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పంజాబ్, హర్యానాల్లో రైతుల నుంచి బిజెపికి మరో ఎదురుదెబ్బ తగిలేలా కనిపిస్తున్నది. ఈ సారి ఎన్నికల్లో గ్రామీణ ప్రాంత ఓటు ఆ పార్టీకి మరోసారి వచ్చే అవకాశాలు కనిపించటం లేదనీ, ఇది కాషాయదళానికి రాజకీయంగా తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కనీసం మద్దతు ధర(ఎంఎస్‌పి) కోసం చట్టపరమైన హామీని కోరుతూ ఈ రెండు రాష్ట్రాల రైతులు ఇప్పటికే పోరాటాలు చేశారు. కానీ, మోడీ సర్కారు నుంచి ఇప్పటికీ ఎలాంటి సానుకూల నిర్ణయమూ రాకపోవటం రైతుల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది.

లోక్‌సభ ఎన్నికలు జరగనున్న ఈ రెండు రాష్ట్రాల్లో దాని పర్యవసానాలను బిజెపి నాయకులు ఇప్పటికే అనుభవిస్తున్నారు. జూన్ 1న ఎన్నికలు జరగనున్న పంజాబ్‌లోని గ్రామాల్లోకి పార్టీ అభ్యర్థులను రాకుండా ఆగ్రహించిన రైతులు అడ్డుకుంటున్నారు. పొరుగున ఉన్న హర్యానాలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా పంజాబ్‌లోని మాల్వా, మఝూ బెల్ట్‌లలో గ్రామాల్లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన తమ పార్టీ నాయకులకు నల్లజెండాలు చూపారని రాష్ట్ర బిజెపి చీఫ్ సునీల్ జాఖర్ మే 6న ప్రధాన ఎన్నికల అధికారి సి. సిబిన్‌కు ఫిర్యాదు చేశారు. భగవంత్ మాన్ నేతృత్వంలోని ఆప్ ప్రభుత్వం ప్రచారం చేసే హక్కును కల్పించటంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. హర్యానాలో గత వారం, కోపోద్రిక్తులైన రైతులు బిజెపి సోనిపట్ అభ్యర్థి మోహన్ లాల్ బడోలీ ర్యాలీని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. అశోక్ తన్వర్ (సిర్సా), రంజిత్ చౌతాలా (హిసార్), అరవింద్ శర్మ (రోహ్‌తక్), మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ (కర్నాల్) వంటి ఇతర బిజెపి అభ్యర్థులు రైతుల నుంచి నల్ల జెండాలు, నినాదాలను ఎదుర్కొన్నారు.

బిజెపికి రైతు నిరసనల ఎఫెక్ట్‌తో ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు ధరంపాల్ గోంధేర్ (నీలోఖేరి), రణధీర్ గోలన్ (పుండ్రి), సోంబీర్ సాంగ్వాన్ (దాద్రీ) కాంగ్రెస్‌లోకి వెళ్లారు. వారి మార్పు రాష్ట్రంలో నయాబ్ సింగ్ సైనీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వానికి సంక్షోభాన్ని రేకెత్తించింది. బీజేపీని బహిష్కరించాలని పిలుపునిచ్చే పోస్టర్లు మార్చి చివరిలో మాల్వా గ్రామాల్లో కనిపించడం ప్రారంభించాయి. అయితే, ప్రస్తుత ఆందోళనకు 2020 వ్యవసాయ ఆందోళనకు నాయకత్వం వహించిన సంయుక్త కిసాన్ మోర్చా చీలిక బృందం నాయకత్వం వహిస్తుండటంతో అది ఇంతటి తీవ్రతకు దారి తీస్తుందని ఎవరూ ఊహించలేదు.

అమృత్‌సర్ బీజేపీ అభ్యర్థి, మాజీ దౌత్యవేత్త తరంజిత్ సింగ్ సంధుకు ఏప్రిల్ 6న అజ్నాలా గ్రామీణ ప్రాంతంలో రైతులు నల్ల జెండాలు చూపారు. లూధియానా నుంచి ఇప్పుడు అదే స్థానం నుంచి బీజేపీ టిక్కెట్‌పై పోటీ చేస్తున్న కాంగ్రెస్ సిట్టింగ్ ఎంపీ రవ్‌నీత్ సింగ్ బిట్టు కూడా రైతుల ఆగ్రహానికి గురయ్యారు.

ఒకప్పటి మిత్రపక్షమైన శిరోమణి అకాలీదళ్(ఎస్ఏడీ)కి గ్రామీణ ప్రాంతాల్లో బలం ఉన్నది. అయితే, వివాదాస్పద వ్యవసాయ చట్టాల కారణంగా బిజెపితో ఎస్ఎడికి మధ్య పొత్తు బీటలువారింది. దీంతో బీజేపీకి పంజాబ్‌తో పాటు హర్యానాలోని గ్రామీణ ప్రాంతాల్లోని ఓటు కీలకంగా మారిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం పంజాబ్ రాష్ట్ర జనాభాలో 67.4 శాతం మంది గ్రామాల్లో నివసిస్తున్నారు. 37.5 శాతం మంది మాత్రమే నగరాల్లో కేంద్రీకృతమై ఉన్నారు. గత దశాబ్దంలో పట్టణ జనాభా గణనీయంగా పెరిగినప్పటికీ.. ఓటర్లు గ్రామీణ ప్రాంతాల్లోనే గణనీయంగా ఉన్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రైతు నిరసనల నేపథ్యంలో బీజేపీకి గ్రామీణ ప్రాంత ఓటరు నుంచి ఎదురుదెబ్బ తగిలే అవకాశమున్నదని వారు ంచనా వేస్తున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి అకాలీల పొత్తులో భాగంగా 13 సీట్లలో రెండింటినీ, 9.7 శాతం ఓట్ షేర్‌ను సాధించింది. వ్యవసాయ ఆందోళన, దాని విభజన తర్వాత 2022 అసెంబ్లీ ఎన్నికలలో, అది 117 సీట్లలో రెండింటిని గెలుచుకున్నది. దాని ఓట్ల శాతం 6.7 శాతానికి పడిపోయింది.

హిందువులు, ముస్లింలంటూ రాజకీయాలు చేయను

- ఒకవేళ అలా చేస్తే ప్రజాజీవితంలో కొనసాగే అర్హత కోల్పోతా
- గోద్రా అల్లర్ల పేరుచెప్పి నా ప్రతిష్టను ప్రత్యర్థులు దెబ్బతీశారు : ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను చేసిన ('అధిక సంతానం ఉన్నవారు') వ్యాఖ్యలపై ప్రధాని మోడీ వివరణ ఇచ్చారు. తాను ముస్లింలను ఉద్దేశించి అనలేదనీ, అధిక సంతానంతో ఇబ్బంది పడుతున్న ప్రతి పేద కుటుంబం గురించి ఆ మాటలు అన్నానని స్పష్టం చేశారు. ఒకవేళ హిందూవులు, ముస్లింలంటూ తాను వేరు చేసి మాట్లాడితే ఆ రోజు నుంచి ప్రజాజీవితంలో కొనసాగే అర్హత కోల్పోతానని వ్యాఖ్యానించారు. ఒక ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశంపై ప్రధాని సుదీర్ఘంగా మాట్లాడారు. "నేను ముస్లింల పట్ల ప్రత్యేక ప్రేమ కనబరచను. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నేను పనిచేయను. అందరితో కలసి అందరి అభివృద్ధి అనే నినాదాన్నే నమ్ముతాను. కానీ నేను ఆ మాటలు అన్నట్టు ప్రచారం కావడం నన్ను షాక్ కు గురిచేసింది. అధిక సంతానం ఉన్నవారి గురించి నేను మాట్లాడితే అది ముస్లింలను ఉద్దేశించే అని ఎవరు చెప్పారు? పేద కుటుంబాలన్నింటిలోనూ ఈ పరిస్థితి నెలకొన్నది. పేదరికం ఉన్న చోట మతంతో సంబంధం లేకుండా అధిక సంతాన సమస్య ఉంటుంది. నేను హిందువు, ముస్లిం పేరు ఎత్తలేదు. ఎందరు పిల్లల బాగోగులు చూసుకోగలరో అంతమందినే కనాలి. ప్రభుత్వమే మీ పిల్లల బాగోగులు చూసుకోవాలనే పరిస్థితి కల్పించకూడదు" అని మోడీ వ్యాఖ్యానించారు. తాను గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు 2002లో గోద్రా రైలు దహనం ఘటన అనంతరం అల్లర్ల పేరుచెప్పి ముస్లింలలో తనకున్న ఇమేజ్ ను తన రాజకీయ ప్రత్యర్థులు చెడగొట్టారని మోడీ చెప్పారు.

నాలుగు దశలు ముగిసేసరికి 'ఇండియా' బలపడింది : ఖర్గే

లక్నో : లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు దశలు ముగిసేసరికి ఇండియా వేదిక బలపడిందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే అభిప్రాయపడ్డారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్‌తో కలిసి లక్నోలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ ఇండియా వేదిక అధికారంలోకి వస్తే ప్రతీ పేదవాడికి 10 కిలోల రేషన్ ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. "నాలుగు దశల ఎన్నికలు పూర్తయ్యాయి. ఇండియా బ్లాక్ బలపడింది. జూన్ 4వ తేదీన ప్రజలు మోడీని సాగనంపేందుకు సిద్ధమయ్యారు. మా వేదికే ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయనుంది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడటానికి ఈ ఎన్నికలు ఎంతో ముఖ్యమైనవి. మీ భావజాలానికి తగిన నాయకుడిని ఎన్నుకొనే అవకాశం ఎక్కడుంది. ఎవరైనా బిజెపి అగ్రనాయకుడు నాయకుడు పోటీ చేస్తుంటే.. ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్ వేయకుండా అడ్డుకొంటున్నారు. హైదరాబాద్‌లో ఓ మహిళా అభ్యర్థి బుర్ఖాలు తీయించి ఓటర్లను పరీక్షిస్తోంది. దీనిని ఎన్నికలు స్వేచ్ఛగా జరగడం అంటామా..?" అని ఖర్గే ఆవేదన వ్యక్తంచేశారు. అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో ఇండియా వేదిక ఉత్తరప్రదేశ్‌లో అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. "మీడియాకు జూన్ 4 నుంచి స్వర్ణయుగం ప్రారంభం కానుంది. బిజెపి తన ప్రతికూల ప్రచారంలో తానే ఇరుక్కొంది. ఇండియా బ్లాక్ ఉత్తరప్రదేశ్‌లో 79 స్థానాల్లో విజయం సాధించనుంది" అని అన్నారు.

స్లొవేకియా ప్రధానిపై కాల్పులు

బ్రటిస్లా : గని తవ్వకాలు ఎక్కువగా జరిగే హండ్‌లోవా నగరంలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగా బుధవారం స్లొవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో (స్మెర్)పై కాల్పులు జరిగాయని డెన్నిక్ ఎన్ డైలీ న్యూస్ వెల్లడించింది. సమావేశాలు జరుగుతున్న కల్చరల్ హౌస్ వెలుపల ప్రధానిపై ఒక వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ భవనం వెలుపల ప్రధాని తన మద్దతుదారులతో మాట్లాడుతుంటే ఈ సంఘటన జరిగింది. పలుసార్లు తుపాకీ మోతలు వినిపించాయని పేర్కొంది. వెంటనే ఫికో నేలపై పడిపోయారని, దాంతో అధికారులు సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్ళారని తెలిపింది.

కాల్పులు జరిపిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఈ కాల్పుల కారణంగా బ్రటిస్లావాలో పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ లూబోస్ బాల్వా పార్లమెంట్ సమావేశాన్ని రద్దు చేశారు. ఈ కాల్పులకు ప్రతిపక్షమే కారణమని బాల్వా విమర్శించారు. "ఇది మీ తప్పే' అని ఆయన ప్రతిపక్షంతో అన్నారు. పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ బిల్లుపై బుధవారం ఎంపీలు చర్చిస్తున్నారు. అధ్యక్షుడు జుజనా కపుటొవియా ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. నాలుగుసార్లు ప్రధానిగా చేసిన ఫికోపై దారుణంగా దాడి జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనతో తాను తీవ్రంగా దిగ్భ్రాంతి చెందానని వ్యాఖ్యానించారు.

ఇమ్రాన్ ఖాన్‌పై అవినీతి కేసు విచారణ వాయిదా

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై గల అవినీతి కేసు విచారణను 17వ తేదీ వరకు పాక్‌లోని అకౌంటబిలిటీ కోర్టు వాయిదా వేసింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఖైదీగా వున్న అడియాలా జైల్లో భద్రతా పరమైన ఆందోళనలను ఇందుకు కారణంగా పేర్కొంది. గతేడాది ఆగస్టు నుండి రావల్పండిలోని అడియాలా జైల్లో ఇమ్రాన్ వున్నారు. భద్రత సరిగా లేనందున విచారణను వాయిదా వేయాల్సిందిగా జైలు సూపరింటెండెంట్ చేసిన అభ్యర్ధనను కోర్టు ఆమోదించిందని ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ పేర్కొంది. పంజాబ్‌లోని జైళ్ళపై దాడి చేస్తామంటూ కొన్ని నిషేధ సంస్థలు హెచ్చరికలు చేశాయని, పంజాబ్ రాష్ట్ర హోం శాఖకు ఈ మేరకు బెదిరింపులు వచ్చాయని జైలు అధికారులు తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలోనే అడియాలా జైలు అత్యంత సున్నితమైనది. ఇందులో 7వేల మందికి పైగా ఖైదీలు వున్నారు. తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారితోపాటూ రాజకీయ ప్రముఖులు కూడా ఇక్కడ వున్నారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో జైలు చుట్టుపక్కల భద్రతను, బందోబస్తును పెంచామని చెప్పారు.

ఆకస్‌ను ఆపండి !

- అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలను కోరిన చైనా

బీజింగ్ : ఆకస్ అణు జలాంతర్గామి ఒప్పందాన్ని నిలిపివేయాలని అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలను చైనా కోరింది. అంతర్జాతీయ సమాజం దీనిపై ఒక స్పష్టమైన నిర్ధారణకు వచ్చేవరకు ఈ ఒప్పందాన్ని ముందుకు తీసుకెళ్లకుండా ఆపాలని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ కోరారు. ఇందుకోసం అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఎఇఎ), అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం(ఎన్‌పిటి) వంటి వేదికలను చైనా ఉపయోగించుకుంటుందని, ఈ ఒప్పందానికి సంబంధించిన రాజకీయ, చట్టపరమైన, సాంకేతిక అంశాలను కూలంకషంగా చర్చిస్తుందని చెప్పారు. ఇటీవల వియన్నాలో చైనా రాయబార కార్యాలయం నిర్వహించిన ఆకస్‌పై అధ్యయనానికి సంబంధించిన వర్క్‌షాప్ గురించి వ్యాఖ్యానించమని కోరగా వెన్‌బిన్ పై విధంగా స్పందించారు. ఈ నెల 10న దీనిపై సెమినార్ జరిగింది. దాదాపు 50దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఐఎఇఎ కార్యదర్శివర్గం, చైనా, ఇతర దేశాలకు చెందిన మేధావులు, నిపుణులు హాజరయ్యారు. వందమందికి పైగా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో ఆకస్ భద్రతపై, పర్యవేక్షణ గురించి చర్చల్లో పాల్గొన్నారని, ఇది చూస్తేనే ఈ అంశంపై అంతర్జాతీయ సమాజానికి గల ఆందోళన, దృష్టి తెలుస్తోందని వెన్‌బిన్ పేర్కొన్నారు. ఆకస్ అణు జలాంతర్గామి ఒప్పందం ప్రాంతీయ శాంతి, భద్రతలను కొనసాగించాలనే ప్రయత్నాలను దెబ్బతీస్తుందని వెన్‌బిన్ చెప్పారు. అణు జలాంతర్గాములపై సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియాలు త్రైపాక్షిక భద్రతా భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. దీనివల్ల ఆయుధ పోటీ పెరుగుతుందని, అంతర్జాతీయ అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందాన్ని దెబ్బతీస్తుందని చైనా పేర్కొంటోంది. చైనా ఈ ప్రాంతంలోని ఇతర దేశాలు దీనిపై పదే పదే అనుమానాలు,ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయని, తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని చైనా ప్రతినిధి పేర్కొన్నారు.

ప్రబీర్ అరెస్టు చెల్లదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రబీర్ ఏడు నెలలుగా అకారణంగా జైలులో మగ్గారు. ఆయన కస్టడీని పదే పదే పొడిగింపును కోరిన ఢిల్లీ పోలీసులు చివరకు క్రూరమైన ఉగ్రవాద వ్యతిరేక చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద అభియోగాలు మోపుతూ 8,000 పేజీల చార్జిషీట్‌ను దాఖలు చేశారు. న్యూస్ క్లిక్ ఈ ఛార్జిషీట్‌ను నిరాధారమైనది, కుట్రపూరితమైనదని తోసిపుచ్చింది.

ప్రబీర్ అరెస్టును భారత దేశంలోను, ప్రపంచ వ్యాపితంగా ఉన్న ప్రగతి శీల శక్తులు ఖండించాయి. బిజెపి నేతృత్వంలోని మితవాద ప్రభుత్వం మీడియా స్వేచ్ఛపై దాడిగా పేర్కొంటూ ప్రబీర్‌ను వెంటనే విడుదలజేయాలని డిమాండ్ చేశాయి.

ప్రగతిశీల, స్వతంత్ర వెబ్ పోర్టల్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థలతో దాడులు జరిపిస్తూ వేధిస్తున్న తరుణంలో న్యూయార్క్ టైమ్స్ పత్రిక ఎటువంటి ఆధారాలు లేకుండా న్యూస్‌క్లిక్‌పై ఓ కట్టు కథను ప్రచురించింది. చైనా కమ్యూనిస్టు పార్టీ ద్వారా నిధులు అందుకుంటున్న చైనా అనుకూల ప్రచార యంత్రాంగంలో న్యూస్‌క్లిక్ భాగస్వామిగా ఉందని ఆరోపించింది. ఈ ఆరోపణలను న్యూస్‌క్లిక్, ఇతర సంస్థలు, వ్యక్తులు వెంటనే ఖండించాయి. తమ ప్రతిష్టను దెబ్బతీయాలన్న దుర్బుద్ధితోను, రాజ్యం హింసించేందుకు అవసరమైన ప్రాతిపదికను సమకూర్చే ఉద్దేశంతోనే ఈ కట్టుకథను అల్లారని వారు పేర్కొన్నారు. భారత్‌లో న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని ఉటంకిస్తూ న్యూస్‌క్లిక్‌పైన, ప్రబీర్ పైన, ఇతర సభ్యులపైన కార్పొరేట్ మీడియా, బిజెపి ప్రభుత్వంలో పెద్దలు ఉన్మాదపూరితంగా దాడి చేశారు. ఆ కథనం ప్రచురించబడిన రెండు నెలలకు ఢిల్లీ పోలీసులు ఉపా చట్టం కింద కేసు బనాయించి, అరెస్టు చేశారు.



స్వతంత్ర మీడియాకు ఇదొక మంచి రోజు అని కోర్టు తీర్పును స్వాగతిస్తూ ప్రగతిశీల సంఘాలు అభివర్ణించాయి. ప్రబీర్ విడుదల దేశంలోని స్వేచ్ఛా స్వతంత్ర మీడియాకు ప్రోత్సాహం అని నొక్కి చెప్పాయి.

కేరళ మాజీ ఆర్థిక మంత్రి థామస ఐజాక్ ఎక్స్‌లో పోస్ట్ పెడుతూ, ఈ తీర్పు ఢిల్లీ పోలీసుల ఏకపో వైఖరిని, ప్రధాని నరేంద్ర మోడీ హయాంలో చట్టన్ని ఎలా తుంగలో తొక్కిందీ బట్ట బయలు చేసిందని పేర్కొన్నారు.

ప్రబీర్ విడుదల పట్ల హర్షం

ప్రబీర్ పుర్కాయస్త అరెస్టు చెల్లదని, ఆయనను తక్షణమే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించడం, అనంతరం ఆయన విడుదల అవ్వడం పట్ల జర్నలిస్ట్ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు బుధవారం ఎన్ఎజె జాతీయ అధ్యక్షకార్యదర్శులు ఎస్‌కె పాండే, ఎన్ కొండయ్య, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఎస్ వెంకట్రావ్, జి ఆంజనేయులు, ఎపిబిజెఎ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి శ్రీనివాసరావు, కె మునిరాజులు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు.

కార్చిచ్చు నియంత్రించడంలో ఉత్తరాఖండ్ నిర్లక్ష్యంపై సుప్రీం అసహనం

- 17న హాజరుకావాలని సిఎస్‌కు ఆదేశం

న్యూఢిల్లీ : భారీ స్థాయిలో చెలరేగుతున్న అటవీ మంటలను అరికట్టడానికి ఉత్తరాఖండ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. అవసరమైన నిధులు సమకూర్చకపోవడంతోపాటు అటవీ అగ్నిమాపక సిబ్బందినీ ఎన్నికల విధుల్లో ఎందుకు నియమించారంటూ ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీనికి రాష్ట్ర అధికారులు బదులిస్తూ ఏప్రిల్ 19న ఎన్నికల విధులు ముగిశాయని, తరువాత వారికి తదుపరి పోలింగ్ బాధ్యతలు అప్పగించొద్దని ముఖ్య కార్యదర్శి s ఆదేశించారని వివరణ ఇచ్చారు. ఇది చాలా విచారకరమని.. సాకులు మాత్రమే చెబుతున్నారంటూ అధికారుల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది.

భారీ స్థాయిలో కార్చిచ్చు ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ.. అవసరమైన అగ్నిమాపక సిబ్బందిని నియమించుకోవడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ప్రశ్నించింది. నియామక ప్రక్రియ కొనసాగుతోందని, కార్చిచ్చులను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు అందలేదని రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది విన్నవించారు. వాదనలు విన్న ధర్మాసనం.. మే 17న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ధర్మాసనం ముందు హాజరుకావాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం తీరునూ సుప్రీంకోర్టు తప్పుపట్టింది.

ఉత్తరాఖండ్ అడవుల్లో భారీ సంఖ్యలో కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నాయని.. దాదాపు 40శాతం అటవీ మంటల్లో చిక్కుకుందని పేర్కొంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పిటిషన్‌దారులు విమర్శించారు. వీటిపై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీ, జస్టిస్ సందీప్‌మెహతాలతో కూడిన ధర్మాసనం బుధవారం విచారించింది.

కృష్ణా జలాల పంపిణీలో తెలుగు రాష్ట్రాల ఎస్ఒసి దాఖలు

- కౌంటర్లు వేసేందుకు నాలుగు వారాల గడువు
- జులై 15,16 తేదీల్లో మళ్లీ భేటీ
- కెడబ్ల్యుడిటి-2 ఆదేశాలు

ప్రజాశక్తి-హైదరాబాద్ బ్యూరో

కృష్ణాజలాల పున:పంపిణీ విషయంలో స్టేట్ ఆఫ్ కేస్(ఎస్ఒసి) దాఖలు చేసిన నేపథ్యంలో కౌంటర్లు వేయాలని కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్-2 తెలుగు రాష్ట్రాలను ఆదేశించింది. ఈ మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు వారాల గడువునిచ్చింది. మళ్లీ జులై 15, 16 తేదీల్లో ట్రిబ్యునల్ సమావేశమవుతుందని స్పష్టం చేసింది. ట్రిబ్యునల్ సమావేశం కాగానే తొలుత ఇరు రాష్ట్రాలు వాదనలు వినిపించాయి. చైర్మన్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు రామ్మోహన్‌రెడ్డి, తలపత్ర బుధవారం న్యూఢిల్లీలో సమావేశమై ఇరు రాష్ట్రాల వాదనలు విన్నారు. ఈ సందర్భంగా ఎస్ఒసి విషయంలో కౌంటర్లు దాఖలు చేయడానికి తమకు నాలుగు వారాల గడువు కావాలని ఎపి, తమకు రెండు వారాలు గడువు కావాలని తెలంగాణ కోరాయి. అలాగే కౌంటర్‌కు రిజాయిండర్ వేయడానికి సైతం ఎపి నాలుగు వారాలు, తెలంగాణ రెండు వారాల సమయం అడిగాయి. దీనికి ట్రిబ్యునల్ రెండు వారాల గడువును ఇస్తూ ఆదేశాలు జారీచేసింది. అన్ని అంశాలపై డ్రాఫ్టను జులై ఎనిమిదిలోపు సమర్పించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. అలాగే కొత్త సాక్ష్యాలను ప్రవేశపెట్టాలనుకుంటే ముందే తెలియజేయాలని రెండు రాష్ట్రాలకు ట్రిబ్యునల్ సూచించింది. ఒకసారి ట్రిబ్యునల్ డ్రాఫ్ట్ అంశాలను ఖరారు చేశాక, ఆ మేరకే వాదనలు చేయాలని ఆదేశించింది. ఈ సమావేశంలో తెలంగాణ, ఎపి అధికారులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

84 ఏళ్ల తర్వాత స్విట్జర్లాండ్‌లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవం

జ్యూరిచ్ : 84 ఏళ్ల తర్వాత స్విట్జర్లాండ్‌లో మళ్లీ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది. రివల్యూషనరీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ స్విట్జర్లాండ్ (ఆర్‌కెపి) పేరుతో బెర్న్‌లోని బర్గ్‌డోర్ఫ్‌లో జరిగిన 342 మంది ప్రతినిధుల సమావేశంలో స్థాపించ బడింది. డెర్సు హేరి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సామ్రాజ్యవాద యుద్ధం, ద్రవ్యోల్బణం, వాతావరణ సంక్షోభం, పాలస్తీనా సమస్య ఈ సదస్సులో ప్రధాన అంశాలుగా ఉన్నాయి. స్విస్ యూనివర్సిటీల్లో జరుగుతున్న పాలస్తీనా అనుకూల నిరసనలకు పూర్తి మద్దతు ఇవ్వాలని, నిరసనలను మరింత ఉధృతం చేయాలని ఆర్‌కెపి నిర్ణయించింది. పాలస్తీనాకు అనుకూలంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఉద్యమాలకు మద్దతుగా నిలిచే లక్ష్యంతో పార్టీ తదుపరి సదస్సు జూన్ 10 నుంచి 15 వరకు జరగనుంది. కాగా, 1921లో స్విట్జర్లాండ్‌లో తొలిసారిగా కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. ఆ సమయంలో పార్టీలో దాదాపు 6 వేల మంది సభ్యులు ఉన్నారు. 1940లో స్విస్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. ఈ నిషేధానికి వ్యతిరేకంగా పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, కోర్టు నిషేధాన్ని సమర్థించింది. భావజాలం కంటే హింసకు, విధ్వంసానికి ప్రాధాన్యమిచ్చే కార్యకలాపాలను పార్టీ చేస్తోందని కోర్టు తీర్పు పేర్కొంది.

అదే ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

పొందుతున్నారు. అఖిలప్రియ సమాచారంతో పోలీసులు ఘటన స్థలికి చేరుకొని అక్కడి సిసి పుటేజ్‌ను పరిశీలించి ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

మాచర్లలో అప్రకటిత కర్ఫ్యూ

పల్నాడు జిల్లా మాచర్లలో అప్రకటి కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్‌పి గరికపాటి బిందు మాధవ్‌మాచర్లలో నే మకాం వేశారు. జిల్లా వ్యాప్తంగా 144వ సెక్షన్ విధించారు. అన్ని ప్రాంతాల్లోనూ పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. మొత్తం 19 కంపెనీల పారా మిలటరీ బలగాలను రప్పించారు. రెండు వేల మంది పోలీసులు మాచర్ల, గురజాల, నర్సరావుపేట ప్రాంతాల్లో పహారా కాస్తున్నారు. గ్రామాల్లోకి వచ్చే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. మాచర్ల, గురజాల, నర్సరావుపేట ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాసు మహేష్ రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, టిడిపి అభ్యర్థులు చదలవాడ అరవిందబాబు (నరసరావుపేట), జూలకంటి బ్రహ్మారెడ్డి (మాచర్ల)లతో పాటు పలువురు టిడిపి, వైసిపి నాయకులను పోలీసులు గృహనిర్బంధం చేశారు. మాచర్ల, పిడుగురాళ్ల, సత్తెనపల్లి తదితర పట్టణాల్లో వరుసగా మూడో రోజు కూడా దుకాణాలను మూతపడ్డాయి.అయినా మంగళవారం రాత్రి మాచవరంలో వైసిపి నాయకులు చౌదరి సింగరయ్య, దారం లచ్చిరెడ్డిలపై టిడిపి నాయకులు దాడి చేశారు. దాచేపల్లి మండలం మాదినపాడు గ్రామంలో వైసిపి నాయకులు ఆదిరెడ్డిని టిడిపి వారు దాడి చేసి గాయపర్చారు.

తాడిపత్రిలో చెక్‌పోస్టులు ఏర్పాటు

ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో తాడిపత్రిలోకి కొత్తవారు ఎవరూ ప్రవేశించకుండా నలువైపులా చెక్ పోస్టులు ఏర్పాటుచేశారు. వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జెసి.ప్రభాకర్‌రెడ్డి కార్యాలయాలు/ఇళ్ల వద్ద పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. తాడిపర్తి నియోజకవర్గంలోని ముఖ్య నేతలను అరెస్టు చేసి సత్యసాయి, కర్నూలు జిల్లాల్లోని పోలీస్ స్టేషన్లకు తరలించారు.. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి తమ కార్యాలయాల డోర్లు బద్దలు కొట్టి లోనికి ప్రవేశించి కంప్యూటర్లు హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారని ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి పెద్దారెడ్డి ఓ ప్రకటనలో ఆరోపించారు. మంగళవారం నాడు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించిన ఘటనలో అస్వస్థతకు గురైన మాజీ ఎంఎల్‌సి జెసి ప్రభాకర్‌రెడ్డిని ఆయన కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

జమ్మలమడుగులో పారా మిలిటరీ బలగాలు

వైఎస్ఆర్ జిల్లా జమ్మలమడుగు పోలీసుల వలయంలో ఉంది.దాడులు జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పారా మిలిటరీ బలగాలను జమ్మలమడుగుకు తరలించారు. సమస్యాత్మక గ్రామాల్లో, రాజకీయ పార్టీ కార్యాలయాల వద్ద, టీ అంగళ్లు, బస్ షెల్టర్లు, ప్రజలు గుమికూడే ప్రదేశాల్లో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు. జమ్మలమడుగులో 500 మంది అదనపు పోలీస్ బలగాలను దింపారు. ముద్దనూరు నుంచి వైసిపి జమ్మలమడుగు ఎమ్మెల్యే, అభ్యర్థి సుధీర్‌రెడ్డిని నిడిజువ్వి, టిడిపి కడప ఎంపి అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి, బిజెపి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి దేవగుడి గ్రామాలను విడిచి బయటకు వెళ్లరాదని పోలీసులు ఆంక్షలు విధించారు.

వేసవి విడిది

JEEVANA జీవన the family

జీవన సౌరభం

కాలాన్ని ఎలా గడపాలో కాదు.. ఎలా ఉపయోగించుకోవాలో తెలిసినవారు అన్ని పనుల్లో ప్రావీణ్యత సాధిస్తారు.

బొమ్మరిల్లు

- త్రివేణి,
9వ తరగతి,
ఎపి మోడల్ స్కూలు,
ఎం తిమ్మాపురం,
మహానంది, నంద్యాల.



- పల్ల తనూజ,
4వ తరగతి,
ఎంపిపిఎస్, గొంపవానిపాలెం,
కె కోటపాడు మండలం,
అనకాపల్లి జిల్లా.

అమృత ఫలం

సపోటా సపోటా
సుఫలమే సపోటా
మధురమే సపోటా
సుధలూరే సపోటా

అమృతమే సపోటా
ప్రకృతి వరమే సపోటా
కమ్మదనమే సపోటా
అమ్మ ప్రేమే
సపోటా

తీపి తేనె సపోటా
ఊపిరూదె సపోటా
పుట్ట తేనె సపోటా
గట్టి తరువే సపోటా

ఆరోగ్య సిరి సపోటా
ఆలోచన ఝరి సపోటా
రక్త వృద్ధికి సపోటా
శక్తి దాయని సపోటా

- గుండాల నరేంద్రబాబు,
94932 35992.

శ్రమయే శక్తి

వారణాసిలో ఉంటున్న కృష్ణమోహన్‌కి మహిమలపై ఆసక్తి ఉంది. ఒకసారి అతనికి పురాతన కాలం నాటి ఒక పుస్తకం దొరికింది. ఆ పుస్తకాన్ని అటూ ఇటూ తిరగేసి, ఒక పేజీ దగ్గర ఆగి చదివాడు. గంగానది ఒడ్డున ఓ ప్రాంతంలో మహిమలున్న రాళ్లు ఉంటాయనీ, స్పర్శకు వెచ్చగా ఉండే ఆ రాళ్లతో ఏ వస్తువుని తాకినా అది బంగారంగా మారిపోతుందనీ అక్కడ రాసుంది. వెంటనే పుస్తకంలో రాసున్న ప్రదేశానికి వెళ్లి రాళ్ల కోసం వెతకడం ప్రారంభించాడు కృష్ణమోహన్.

ఒక్క రాయి దొరికినా తన జీవితం మారిపోతుందని ఆశ పడ్డాడు. నది ఒడ్డున వారం రోజులు వెతికినా ఆ విలువైన రాయిని గుర్తించలేకపోయాడు. అయినా వెతుకుతూనే ఉన్నాడు. రెండు వారాలు గడిచాయి. రాయి జాడ కనిపెట్టలేకపోయాడు. రాయిని వెతికే పనిలో పడి చాలా సమయం వృధా చేశాడు. కొన్ని రోజుల తరువాత కృష్ణమోహన్‌కి తన తప్పు తెలిసి వచ్చింది. మహిమలు, మాయలు అంటూ రాళ్లు, రప్పల వెనక పడడం మాని, కష్టపడి పని చేయాలని మనసులో బలంగా అనుకుని వెనుదిరిగాడు. కష్టించి పనిచేయడం మొదలుపెట్టి సంతోషంగా జీవించాడు.

- ఆర్.భువన, 10వ తరగతి,
అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా.

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా 'చిన్నారి', 'వేసవి విడిది'గా ముస్తాబవుతుంది. విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తోంది. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లు మెయిల్‌కి లేదా వాట్సాప్ నెం : 8332925496కి పంపండి.
మెయిల్ ఐడీ : chinnaarips@gmail.com
– ఎడిటర్

భళా బామ్మలు..

తెల్ల జుట్టు, చీరకట్టులో, ఎనిమిది పదులు దాటిన ఈ బామ్మలు, బరువులు ఎత్తడం, వేగంగా నడవడం, పరుగెత్తడం, ఈత కొట్టడం, వేగంగా బంతిని విసిరికొట్టడం వంటివన్నీ అవలీలగా చేసేస్తున్నారు. అంతేకాదు, అందంగా తయారై, తమ అభిమాన హీరోలు, హీరోయిన్ల పాటలకు లయబద్ధంగా డ్యాన్స్ చేసే యువతతో పోటీ పడుతున్నారు కూడా. ఈ పనులన్నీ యువతకే సాధ్యమని చాలామంది ఢంకా బజాయించి మరీ చెబుతారు. కానీ ఈ బామ్మలు ఆ అసాధ్యాలను సుసాధ్యం చేస్తున్నారు. ఒక్కొక్కరు ఒక్కో ప్రాంతం వారైనా ఏదైనా సాధించాలి అన్న తపనే, వారిని ఈ రోజు ఇంత ప్రత్యేకంగా నిలబెట్టింది.

బరువులు ఎత్తడంలో మేటి

తమిళనాడుకు చెందిన 82 ఏళ్ల కిట్టమ్మాల్ 50 కేజీల బరువును అవలీలగా ఎత్తేయగలదు. సాంప్రదాయ చీరకట్టులో ఆమె బరువులు ఎత్తుతుంటే చూసేవాళ్లు నోరెళ్లబెట్టాల్సిందే. అయితే ఇదంతా ఆమె ఒక్క రోజులో సాధించింది కాదు. దీనివెనుక ఎంతో కఠోర శ్రమ దాగుంది. 'నేను ప్రతి రోజూ 25 కేజీల బియ్యం బస్తాలను ఎత్తడం ప్రాక్టీస్ చేశాను. 25 కుండల నీటిని ఒక్కసారే మోయడంలో కూడా శిక్షణ తీసుకున్నాను. ఇంట్లో ఉంటూనే బరువులు ఎత్తడం నేర్చుకున్నాను. నేను ముసలిదాన్నని, నా వల్ల కాదని ఎప్పుడూ అనుకోలేదు' అంటున్న ఈ బామ్మ బరువులు ఎత్తడమే కాదు, వివిధ పోటీల్లో పాల్గొని బహుమతులు కూడా గెలుచుకున్నారు.

చెన్నయ్‌కి చెందిన 83 ఏళ్ల కిరణ్ బాయ్ కూడా బరువులు ఎత్తడంలో సిద్ధహస్తురాలు. బాల్యం నుంచి ఆటలపై శ్రద్ధ ఉన్న ఈ బామ్మ పెళ్లయిన తరువాత వాటన్నింటికీ దూరంగా జీవించాల్సివచ్చింది. పిల్లలు పెద్దయి, ఇక జీవితంలో విశ్రాంతి దొరికిన తరువాత అనుకోని ప్రమాదం వల్ల కదలకుండా ఒక్కచోటే కూర్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ స్థితి ఆమెకి చాలా ఇబ్బందికరంగా మారింది. దీంతో జిమ్ ట్రైనర్ అయిన ఆమె మనవడు తన బామ్మ కోసం ఇంట్లోనే చిన్న చిన్న వర్కౌట్స్‌లో తర్ఫీదు ఇచ్చాడు. బామ్మ గారు నిదానంగా కోలుకున్నారు. తనమీద తనకు అపారమైన నమ్మకం వచ్చింది. ఎంతలా అంటే, తన బరువుకు మించి బరువులు ఎత్తడం ప్రాక్టీస్ చేసేంత. 'నా రోజువారీ పనులు స్వయంగా చేసుకోవాలని మొదట ప్రాక్టీస్ మొదలుపెట్టాను. నిదానంగా అధిక బరువులు మోయడం నేర్చుకున్నాను. నా బరువుకి మించి, బరువులు ఎత్తుతుంటే నా చుట్టూ వున్న వారు చాలా ఆశ్చర్యపోయేవారు' అంటున్న ఈ బామ్మ స్టోరీని తన మనవడు సోషల్ మీడియాలో పంచుకున్నప్పుడు లక్షలాది మంది బామ్మగారిని అభినందనలతో ముంచెత్తారు.

పరుగుల రాణి

గతేడాది జనవరిలో 80 ఏళ్ల భారతి ముంబయిలో జరిగిన మారథాన్ పాల్గొని వార్తల్లో నిలిచారు. సాంప్రదాయ చీరకట్టులో వచ్చిన భారతి 4.2 కిలోమీటర్ల దూరాన్ని 51 నిమిషాల వ్యవధిలో అవలీలగా చేరుకోగలిగారు. భారతి విజయాన్ని తన మనవరాలు డింపుల్ సోషల్ మీడియా వేదికలో పంచుకున్నప్పుడు అది బాగా వైరల్ అయ్యింది. బామ్మగారి అభిమానగణం పెరిగింది.

అలివిగాని పనులు చేస్తూ, బామ్మలు ఇలా భళా అనిపించుకోవడం ఎప్పటినుండో ఉన్నదే. 2013లోనే లతా భగవాన్ అనే 61 ఏళ్ల బామ్మ బారామతి మారథాన్‌లో పాల్గొని వార్తల్లో నిలిచారు. వ్యవసాయ పనులు చేసే లతా బామ్మ ఆ పోటీలో 9,500 మందితో పోటీ పడ్డారు. 3 కిలోమీటర్ల పందెంలో పాల్గొని నగదు బహుమతి కూడా గెలుచుకున్నారు.

ఇంకా ఎందరో ...

వారియర్ ఆజీ : కరోనా సమయంలో వారియర్ ఆజీ చాలా బాగా ప్రాచుర్యంలోకి వచ్చారు. ఒంటిచేత్తో కర్రసాము చేసిన ఆజీని అభినందించని వారు లేరు. మనవళ్లు, మనవరాళ్లని సాకేందుకు జీవనోపాధి కోసం బామ్మ ఈ కళను ప్రదర్శిస్తున్నారని తెలిసి సోనూసూద్ లాంటి ప్రముఖులు ఆమెకు ఆర్థిక సాయం చేశారు కూడా.

మిసెస్ వర్మ : ఇన్‌స్టాలో యాక్టివ్‌గా ఉండే వారికి మిసెస్ వర్మ స్టోరీ తెలియకుండా ఉండదు. 70 ఏళ్ల ఈ బామ్మ తన భర్తతో కలిసి రీల్స్ చేస్తూ బాగా ప్రాచుర్యంలోకి వచ్చారు. అందంగా ముస్తాబు అవ్వడం, రకరకాల డ్రెస్సుల్లో మిసెస్ వర్మ చేసే రీల్స్‌ని లక్షలమంది అనుసరిస్తున్నారు.

గుజ్జిబెన్ : మహారాష్ట్రకి చెందిన గుజ్జిబెన్ ఊర్మిలా జమ్నాదాస్ ఏషర్, 70 ఏళ్ల వయసులో వ్యాపారవేత్తగా మారి మంచి లాభాలు గడిస్తున్నారు. 'మామ్ మేడ్' పేరుతో గుజ్జిబెన్ తయారుచేసిన చిరుతిళ్లు మహారాష్ట్ర వ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందాయి.

ఉషా సోమన్ : ప్రముఖ అథ్లెట్ మిలింద్ సోమన్ తల్లి అయిన ఉషా సోమన్ 80 ఏళ్ల వయసులో కూడా ట్రెక్కింగ్, వర్కౌట్లు చేస్తారు. పరుగు పందెంలో చాలా అవలీలగా పాల్గొంటారు. గతేడాదే సందక్ఫు ట్రెక్‌లో పాల్గొన్న పెద్ద వయసు వ్యక్తిగా ఉషా సోమన్ వార్తల్లో నిలిచారు.

ఈ బామ్మలు లాంటి వాళ్లు మనచుట్టూ చాలామందే ఉంటారు. చిన్న వయసు వారు కూడా తమ వల్ల కాదని చేతులెత్తేసిన పనులను అవలీలగా చేసేస్తారు. వారందరికీ జేజేలు చెబుదాం.

కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కియారా సందడి



77వ కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో హీరోయిన్ కియారా అద్వానీ తొలిసారి సందడి చేయనున్నారు. రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్యానెల్‌లో ఆమె మన దేశం నుంచి ప్రాతినిధ్యం వహించబోతున్నారు. ఈనెల 14న ప్రారంభమైన ఈ ఉత్సవాలు 25 వరకూ కొనసాగుతాయి. కాన్స్‌కి మనదేశం తరపున పలుమార్లు ఐశ్వర్యా రాయ్ ప్రాతినిధ్యం వహించారు. తర్వాత సోనమ్ కపూర్ కూడా మెప్పించారు. ఈ ఏడాది ఆ అవకాశం కియరా అద్వానీని వరించింది. కాన్స్‌లో వేనిటీ ఫెయిర్ హోస్ట్ చేస్తున్న 'రెడ్ సీ ఫిల్మ్ ఫౌండేషన్ ఉమెన్ ఇన్ సినిమా' కార్యక్రమంలోనూ పాల్గొంటారు. ప్రపంచ సినిమాకు ప్రోత్సాహకాలు, చిత్రీకరణ, సినిమా నిర్మాణంలో వస్తున్న సాంకేతిక అంశాలపై నాలుగు ప్యానెళ్లలో చర్చలు జరగనున్నాయి. 18న లా ప్లేజ్ డెస్ పామ్స్‌లో జరగబోయే చర్చల్లోనూ కియారా పాల్గొంటారు.

'దక్షిణ' ట్రైలర్ విడుదల

కబాలి ఫేమ్ సాయి ధన్షిక ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'దక్షిణ'. ఓషో తులసి రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. కల్ట్ కాన్సెప్ట్స్ మూవీ బ్యానర్‌పై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. రిషవ్ బసు కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్‌ను డైరెక్టర్ బుచ్చిబాబు సనా విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబు మాట్లాడుతూ 'ఈ మధ్య కాలంలో నన్ను బయపెట్టిన ట్రైలర్ ఇదే. తులసి రామ్ టాలీవుడ్‌కి మరో ట్రెండ్ సెట్టర్. దక్షిణ సినిమాతో సైకో థ్రిల్లర్‌ను ఇవ్వబోతున్నారు' అంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో దర్శక నిర్మాతలతో పాటు చిత్రబృంద సభ్యులు కూడా పాల్గొన్నారు.

'రాజు యాదవ్' రియలిస్టిక్ మూవీ

"**భా**గ్యలక్ష్మి బంపర్ డ్రా'లో అలీకి రూ.కోటి లాటరీ తగులుతుంది. ఆ ఆనందంలో ఆయన నవ్వుతూనే చనిపోతారు. సినిమా అంతా నవ్వు ముఖంతోనే ఉంటారు. అలాగే క్రికెటర్ లక్ష్మీపతి బాలాజీకి జరిగిన సర్జరీ వల్ల ఆయన ముఖం ఎప్పుడూ నవ్వుతున్నట్లే కనిపిస్తుంది. ఇలాంటి లోపం ఉన్న వారి గురించి కథ రాస్తే బాగుంటుందని 'రాజు యాదవ్' స్క్రిప్ట్ రాశాను" అని డైరెక్టర్ కష్ణమాచారి చెప్పారు. గెటప్ శ్రీను హీరోగా నటించారు. కె.ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కళ్లేపల్లి ఈ సినిమాను నిర్మించారు. ఈ నెల 17న సినిమా విడుదల కానున్న సందర్భంగా కృష్ణమాచారి మీడియాతో మాట్లాడారు. '15 ఏళ్ల క్రితం ఇండస్ట్రీకి వచ్చాను. 'నీదీ నాదీ ఒకే కథ, విరాటపర్వం' చిత్రాలకు దర్శకుడు వేణు ఊడుగుల వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా చేశాను. దర్శకుడిగా 'రాజు యాదవ్' నా తొలి చిత్రం. నాకు సహజత్వంతో కూడకున్న సినిమాలంటే ఇష్టం. 'రాజు యాదవ్' రియలిస్టిక్‌గా ఉంటుంది. గెటప్ శ్రీను కెరీర్‌లో ఇది గుర్తుండిపోయే సినిమా అవుతుంది. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం, సురేష్ బొబ్బిలి నేపథ్య సంగీతం సినిమాని మరో స్థాయికి తీసుకెళ్లాయి. చంద్రబోస్ మా సినిమా కోసం ఓ పాట రాసి, పాడటం సంతోషంగా ఉంది. సినిమా అద్భుతంగా వచ్చింది' అని వివరించారు.

ప్రేక్షకులు రాక తెలంగాణాలో థియేటర్లు మూత



తెలంగాణా రాష్ట్రంలో రెండు వారాల పాటు సినిమా ప్రదర్శనలను నిలిపేస్తున్నామని థియేటర్ల యాజమాన్యాలు ప్రకటించాయి. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో షోలు ఆపేస్తామని ప్రకటించాయి. ఆక్యుపెన్సీ తక్కువగా ఉండటంతో నష్టం వస్తోందని, అందుకే ప్రదర్శనలు నిలిపేయాలని నిర్ణయించామని వివరించాయి. ఆర్థిక ఇబ్బందుల వల్ల స్వచ్ఛందంగా నిలిపేస్తున్నామనీ, నిర్మాతలు ప్రోత్సహించి థియేటర్ అద్దెలు పెంచాలని డిమాండ్‌చేశాయి. పరిస్థితులు అనుకూలించిన తర్వాత ప్రదర్శనలు కొనసాగిస్తామని స్పష్టంచేశాయి.

ఓటీటీలో 'విద్యవాసుల అహం' చూసేయండి

ఎవరూ థియేటర్లకు వెళ్ళాల్సిన అవసరం లేదనీ, ఈ సినిమాను ఎంచక్కా ఇంట్లోనే తమ కుటుంబంతో కలిసి చూసి ఆనందించాలని 'విద్యవాసుల అహం' చిత్ర యూనిట్ కోరింది. ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం బుధవారం జరిగింది. రాహుల్ విజయ్, శివాని జంటగా నటించిన చిత్రం 'విద్య వాసుల అహం'. ఏటర్నిటీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై మహేష్ దత్తా, లక్ష్మి నవ్య ఈ చిత్రాన్ని నిర్మించారు. మనికాంత్ గెల్లి దర్శకత్వం వహించారు. ఈనెల 17న నేరుగా ఆహా ఓటీటీ రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ మనికాంత్ గెల్లి పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సినిమా పూర్తిగా కుటుంబ కథా చిత్రమని వివరించారు. అందరి కన్నా ఎక్కువగా కళ్యాణీ మాలిక్ సపోర్ట్ ఇచ్చారని, ఆయనే హీరోయిన్, విష్ణు మూర్తి రోల్‌కి అవసరాల శ్రీనివాస్ నటిస్తే బాగుంటుందని సూచించారన్నారు. హీరో రాహుల్ మాట్లాడుతూ.. ఇదొక చిన్న క్యూట్ ఈగోస్ ఉండే ఫన్ ఫిలిం అని. సరదాగా హాయిగా సమ్మర్‌లో ఇంట్లో హ్యాపీగా ఫ్యామిలీతో చూసే సినిమా అని అన్నారు.

ప్లే-ఆఫ్‌కు చేరాలంటే గెలవాల్సిందే..

- నేడు గుజరాత్‌తో సన్‌రైజర్స్ కీలకపోరు

హైదరాబాద్: ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్-17 లీగ్ మ్యాచ్‌లు చివరి దశకు చేరుకున్నాయి. ఒక్కో మ్యాచ్‌కు ఒక్కో జట్టు ప్లే-ఆఫ్స్ రేసునుంచి నిష్క్రమిస్తోంది. ముంబయి, పంజాబ్ ఇప్పటికే ప్లే-ఆఫ్ రేసునుంచి ఇప్పటికే ఎలిమినేట్ కాగా.. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ చేతిలో ఓడి లక్నో.. గెలిచి ఢిల్లీ జట్టు ప్లే-ఆఫ్‌కు చేరడం కష్టం చేసుకున్నాయి. ఎందుకంటే ఢిల్లీ జట్టు ఇప్పటికే లీగ్ మ్యాచ్‌లన్నీ ఆడేసి 14పాయింట్లతో రన్‌రేట్‌లో వెనుకబడి 5వ స్థానంతో సంతృప్తి పడింది. మరోవైపు 13మ్యాచ్‌లు పూర్తయ్యేసరికి లక్నో 12పాయింట్లతో 7వ స్థానంలో ఉన్నా... చివరి మ్యాచ్(17న ముంబయి)లో గెలిచినా 14పాయింట్లతో నాకౌట్‌కు చేరడం కష్టమే. ఎందుకంటే ఆ జట్టుకూడా రన్‌రేట్(-9,787)లో బాగా వెనుకబడి ఉంది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే-ఆఫ్ బెర్త్‌ను ఖాయం చేసుకోవాలంటే నేడు గుజరాత్‌తో జరిగే మ్యాచ్‌లో గెలిస్తే మిగతా సమీకరణాలతో పనిలేకుండా నేరుగా ప్లే-ఆఫ్ బెర్త్‌ను ఖాయం చేసుకుంటుంది.

మరోవైపు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న కోల్‌కతా(19పాయింట్లు) ప్లే-ఆఫ్ బెర్త్‌ను ఇప్పటికే ఖాయం చేసుకోగా.. రాజస్తాన్(16పాయింట్లు) రెండోస్థానంలో నిలిచి ఆ బెర్త్‌ను దాదాపు ఖాయం చేసుకుంది. మరోవైపు చెన్నై 13మ్యాచుల్లో 14పాయింట్లు, సన్‌రైజర్స్ 12 మ్యాచుల్లో 14పాయింట్లతో 3, 4 స్థానాల్లో ఉన్నాయి. ఇక బెంగళూరు 13మ్యాచుల్లో 12పాయింట్లతో 6వ స్థానంలో ఉండగా.. ఆ జట్టు చివరి మ్యాచ్‌లో చెన్నైను ఓడిస్తే ప్లే-ఆఫ్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. దీంతో మిగిలిన రెండు స్థానాల కోసం ఐదు జట్లు పోటీపడుతున్నాయి. వీటిలో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ప్లేఆఫ్స్‌కు దగ్గరగా ఉండగా.. ఢిల్లీ, లక్నో ఆశల పల్లకిలో ఊగిసలాడుతున్నాయి.

బెంగళూరుకూ ఛాన్స్

మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) కూడా ఎక్కడో చిగురాశలతో ప్లే-ఆఫ్ బెర్త్‌కు పోటీపడుతోంది. ఆ జట్టు చివరి మ్యాచ్‌లో 18న(శనివారం) చెన్నైతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో బెంగళూరు 18.1ఓవర్లలో చెన్నై నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించినా.. 18పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచినా ప్లే-ఆఫ్స్‌కు చేరడం ఖాయం.

మ్యాచ్‌కు వర్షం ముప్పు...

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బెంగళూరు-చెన్నై మ్యాచ్‌కు మే 18న(శనివారం) జరిగే మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. ఈ మ్యాచ్ ఇరుజట్లకు చాలా కీలకం. ముఖ్యంగా బెంగళూరుకి ఇది చావోరేవో లాంటిది. ఇందులో ఆ జట్టు ఓడినా, వర్షంతో రద్దయినా ప్లే-ఆఫ్స్‌కు దూరం కానుంది. ఇంతటి కీలకమైన మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. శనివారం బెంగళూరులో వర్షం కురిసే అవకాశాలు అధికంగా ఉన్నాయని అక్కడి వాతావరణ శాఖ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఆ రోజంతా 73శాతం, సాయంత్రం 6గంటల తర్వాత 80 శాతం వర్షం కురిసే అవకాశముందని పేర్కొంది. అదే జరిగితే మ్యాచ్ నిర్వహించడం సాధ్యం కాదు. ఒకవేళ మ్యాచ్ రద్దయితే బెంగళూరు 13 పాయింట్లతో లీగ్ దశను ముగిస్తుంది. చెన్నై 15 పాయింట్లతో ప్లే-ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది.

పాయింట్ల పట్టిక

జట్టు	మ్యా	గె	ఓ	ర	పా	నె.ర.
కోల్‌కతా	13	9	3	1	19	1.42
రాజస్తాన్	13	8	5	0	16	0.27
చెన్నై	13	7	6	0	14	0.52
సన్‌రైజర్స్	12	7	5	0	14	0.40
ఢిల్లీ క్యాపిటల్స్	14	7	7	0	14	-0.37
బెంగళూరు	13	6	7	0	12	0.38
లక్నో	13	6	7	0	12	-0.78
గుజరాత్	13	5	7	1	11	-1.32
పంజాబ్‌కింగ్స్	13	5	8	0	10	-0.34
ముంబయి	13	4	9	0	8	-0.27

మ్యా:మ్యాచ్‌లు; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; ర: రద్దునె.ర.:నెట్‌రన్‌రేట్

74వ వర్ధంతి



అమరజీవి కా॥ చల్లపల్లి నారాయణరావు
స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రగతిశీల ప్రజానాయకుడు,
సంఘసంస్కర్త, బడుగువర్గాల ఆశాజ్యోతి అయిన అమరజీవికి మా నివాళులు...
అమరజీవి చల్లపల్లి నారాయణరావు
మెమోరియల్ సొసైటీ, హైదరాబాద్. సెల్: 9848813994

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68